*Issued on 27—8—1956*

6 SEP 1956
ANDHRA LEGISLATURE

सत्यमेव जयते

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

## DEBATES

# OFFICIAL REPORT

*MONDAY, 1st AUGUST, 1955.*

VOLUME VI — No. 3.

## CONTENTS

| | | Pages. |
|---|---|---|
| I. | Questions and Answers ... | 313 — 347 |
| II. | Budget for the year 1955—56 : | |
| | Voting of Demands for Grants—(contd.) | |
| | Demand No. II — State Excise Duties | 348 — 420 |
| | Demand No. XX — Co-operation ... | 421 — [illegible] |

PRINTED BY DALTON & COMPANY, KURNOOL,
FOR THE SUPERINTENDENT, GOVERNMENT PRESS,
ANDHRA STATE, KURNOOL.

1956

Price 6 annas.

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Monday, 1st August 1955.

The House met in the Assembly Hall, Kurnool, at eleven of the clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

## QUESTIONS AND ANSWERS.

### Starred Questions.

*Electric Motors on Hire Purchase System to Agriculturists.*

287—

* 442 Q.—Sri R. B. RAMAKRISHNA RAJU : Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether it is a fact that under the rules relating to hire purchase of electric motors for 'agriculture pumping, the ryots are not able to take full advantage of the system ; and

(b) whether the Government propose to liberalise the rules by giving up the demand for sureties counting on the solvency of the applicant ?

The Hon. Sri B. GOPALA REDDI :

(a) It is not a fact that under the rules relating to hire purchase of electric motors for agriculture pumping, the ryots are not able to take full advantage of the system. On the other hand, the ryots are taking full advantage of the scheme and all the amounts allotted in the previous years have been fully utilised under the scheme.

(b) The Government do not consider it necessary to liberalise the rules in this regard.

Sri P. GOPALU REDDI :—అధ్యక్షా, రైతులు అప్పుతెచ్చుకున్న దానిని వాయిదాల ప్రకారం కట్టలేకుండా వుంటే పరిస్థితి ప్రభుత్వమునకు తెలుసా ? ఆ పరిస్థితులలో 5 సంవత్సరముల వాయిదాను 10 సంవత్సరములకు మార్చడానికి ప్రభుత్వమునకు అభ్యంతర మున్నదా ?

THE HON. SRI B. GOPALA REDDI :—అది గవర్నమెంటు ఆఫ్ ఇండియా దగ్గర అప్పుతెచ్చిన సొమ్ము మరల వాళ్ళకు కట్టవలసియున్నది. వాళ్ళషరతుల ప్రకారం మనము తీసుకోవలసి ఉంటుంది.

SRI R. NATHAMUNI REDDI :—సెక్యూరిటీ ఇచ్చేదానికి 15రూ॥ stampతో రిజిస్టరు చేయడమే కాకుండా ఇద్దరు మనుష్యులనుకూడా సెక్యూరిటీ యివ్వవలసి యుంటుంది. ఈ 700, 800, ఖరీదుచేసే electric motor కు దానిని తగ్గించడానికి వీలుంటుందా ?

THE HON. SRI B. GOPALA REDDI :—కొంతవరకు గమనించాము. Registration విషయం ఆలోచించవచ్చు గాని security వుండటము అవుసరమని అనుకున్నాము. Stamp విషయం ఆలోచిస్తాము.

SRI V. VISWESWARA RAO :—Government of India ఇచ్చిన డబ్బును utiliseచేశామని మంత్రిగారు చెప్పారు. మన రాష్ట్రంలో ఎన్ని పంపుసెట్లు కొన్నారు, ఎన్నిపంపుసెట్లకు loan యిచ్చారు?

THE HON. SRI B. GOPALA REDDI :—Number of electric motors distributed before the formation of Andhra State-69 ; number of electric motors distributed after the formation of Andhra State upto 30—6—1954—95 ; number of electric motors distributed from 1—7—1954 to 31—3—1955—87.

SRI N. C. SESHADRI:—ప్రస్తుతమున్న electric motorsను లెక్క చూచినట్లయిన తాలూకాకు 1, 2 కంటే లేకుండా ఉన్నవి. అందువల్ల ఎక్కడైతే విద్యుచ్ఛక్తి జాస్తీగా ఉన్నదో ఆ ప్రాంతములో జాస్తిగా motors ఇవ్వడానికి ఎక్కువగా డబ్బు కేటాయిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—ఆలోచిస్తాము.

*Housing accommodation to constables.*

288—

* 254 Q.—SRI S. VEMAYYA : Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

Whether there is a proposal to provide Housing accommodation to the constables in the State ; and if so, when ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—The answer is in the affirmative. The period within which the accommodation will be provided cannot be assessed.

SRI S. VEMAYYA :—మామూలు constable కు reserve constable కు ఇండ్లు కట్టే పథకము ప్రభుత్వముదగ్గర ఉన్నదా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఇప్పటికి 47% కే accommodation ఉన్నది. మిగిలినవారికి లేదు. మిగిలినవారికి ఇండ్లు కట్టడానికి ప్రభుత్వము చర్యలు తీసుకొంటున్నది. 1954 లో స్కీము sanction అయినది. Construction మొదలు పెట్టాము. అయితే ఎప్పుడు పూర్తిఅవుతుందో చెప్పలేను.

SRI S. RANGANATHA MUDALIAR : Are the Government aware that there are five hundred men belonging to the Special Armed Police Force, who are huddled in one building and who have no accommodation to bring their women folk. May I know whether any accommodation will be given to them ; if so, when ?

THE HON. SRI N. SANJEEVA REDDI : That is exactly what I was telling just now. We have a revised programme. I know the difficulties experienced by them by being away from their places and families. Therefore we have taken steps to spend money on their accommodation and we have a revised programme in this regard.

SRI P. RAMACHARLU :—ఇప్పుడు constables కు కట్టిన ఇండ్లు కిటికీలు లేకుండా ఒక చిన్న ventilator తో ఉన్నవి. అట్లు కాకుండా కొంచెము ventilation ఉండే పద్ధతిగా కట్టడానికి ప్రయత్నము చేస్తారా? మంత్రిగారు స్వయంగా ventilation లేని houses చూడాలనుకుంటే ద్రోణాచలంపోతే కనబడుతవి.

THE HON. SRI N. SANJEEVA REDDI :— అది విచారించి దానిని యింకేమైనా improve చేయడానికి వీలుఅయితే ఆలోచించి ఎక్కువ ఖర్చు కాకుండాఉంటే తప్పకుండా చేస్తాము.

SRI P. RAJAGOPAL NAIDU :—చిత్తూరులో వినాయకపురం ఉన్నది. దానిని పోలీసువాండ్లు ఇండ్లు కట్టడానికి reserve చేసుకున్నారు. అక్కడ 300, 400 ఇండ్లు కట్టుకొని పేదప్రజలు జీవనము చేస్తున్నారు. దానిని మినహాయించి వేరేచోట ఇండ్లు కట్టడానికి ప్రయత్నము చేస్తారా ?

[1st August 1955

THE HON. Sri N. SANJEEVA REDDI :—చిత్తూరులో వినాయకపురం గురించి వేరే ప్రశ్న వేస్తే సమాధానము చెబుతాను.

Sri S. VEMAYYA :—కట్టబోయే పోలీసు గృహాలు ఏ style లో ఉంటాయో తెలుసుకోవచ్చునా ?

THE HON. Sri N. SANJEEVA REDDI :—Standard type అని ఉంటుంది. లేకపోతే మీరుకూడా రామాచార్యులు గారిలాగా కలసి చెబితే ఆలోచిస్తాము.

SRI M. NAGESWARA RAO :—అడ్డఇండ్లలో ఉన్న పోలీసులకు house allowance ఎంత యిస్తున్నారు ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—వేరే ప్రశ్న వేయండి.

*Starting of Statitical Bureau of Economic and Statistical Investigation.*

289—

* 98 Q.—SRI S. VEMAYYA : Will the Hon: the Minister for Revenue be pleased to state whether there are proposals with the Government to start Statistical Bureau of Economic and Statistical Investigation on permanent basis ?

THE HON. SRI K. CHANDRAMOULI :

Proposals for re-organisation of the present Statistical Branch attached to the Andhra Board of Revenue are under the consideration of the Government.

SRI S. VEMAYYA :—అయితే యిది ఎప్పటిలోపల పూర్తిఅవుతవి?

THE HON. SRI K. CHANDRAMOULI:—Re-organisation కు Finance Department ఆలోచిస్తున్నది. అది అయినవెంటనే సాధ్యమైనంత త్వరలోనే పూర్తిఅవుతుంది.

SRI P. SUNDARAYYA :—ఇప్పుడు ఉన్న Statistical Bureau 1955లో ఉన్నప్పటికిన్ని 1951 Census వచ్చినప్పటికిని 1941 Census లెక్కలు ప్రకటించారు. వీటిని ప్రభుత్వము సవరించే ఏర్పాటు వున్నదా?

THE HON. Sri K. CHANDRAMOULI :—వేరే ప్రశ్న వేయండి.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—ఇప్పటికి Statistical Bureau పనిచేస్తోందని చెప్పారు. మళ్ళా ఎప్పటిలెక్కలో ఇప్పుడు వేస్తున్నారు. దానివల్ల చాలా నష్టపడుతున్నాము. దానిని reorganise చేయడానికి ప్రయత్నము చేస్తారా ?

THE HON. Sri K. CHANDRAMOULI :—ఇప్పుడు నేను మనవి చేశానుగా, ఇది సరిగాలేదని.అందువల్ల reorganisation చేసి వేరే department పెడతాము.

SRI P. SUNDARAYYA :—పనిచేస్తున్నదని మంత్రిగారు చెప్పారు. 1951 లెక్కలు ఉన్నప్పటికీ 1941 లెక్కలు వేయకుండాఉంటే కొంత improve అయినట్టు లెక్క.

THE HON. Sri K. CHANDRAMOULI :—మన State వచ్చినతరువాత reorganise చేయుటకు కమిటీ వేశారు. కనుక వారు ఏర్పాటు చేస్తారు.

*Amount spent on Khadi Industry.*

290—

* 111 Q.—SRI S. VEMAYYA: Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) the amount of money spent on Khadi Industry for the year ending 1954 ;

(b) the amount derived from it ; and

(c) the amount of income or loss in it ?

THE HON. SRI K. Venkata Rao :

(a) The amount spent on the Khadi scheme during 1954 was Rs. 5.54 lakhs.

(b) The amount derived was Rs. 2·84 lakhs.

(c) Net loss was Rs. 2·70 lakhs

Sri S. VEMAYYA :—ఈ నష్టం ఏ ఏ కారణాలవల్ల వస్తున్నదో ప్రభుత్వానికి తెలుసునా ? తెలిస్తే అరికట్టడానికి ఏ చర్యలు తీసుకుంటారు ?

THE HON. SRI K. VENKATA RAO :—ఇప్పుడు అరికట్టడం పూర్తి చేశాము. ఈ Department యింకొకరికి యిచ్చేయడంవల్ల వివరాలుగురించి ప్రస్తుతం బాధపడ నక్కరలేదు.

[1st August 1955

*Government tractors and bull-dozers in Nellore district.*

291—

* 697 Q.—Sri P. GOPALAKRISHNA REDDI : Will the Hon. the Chief Minister be pleased to state—

(a) the number of departmental tractors and bull-dozers stationed in Nellore district ;

(b) the area reclaimed by the use of these machines in the district ; and

(c) the number of ryots who have made use of these machines in the district for the year 1954–55 ?

The Hon. Sri B. GOPALA REDDI :—

(a) The number of departmental tractors and bull-dozers stationed in Nellore District during the year 1954–55 was 4 and 8 respectively.

(b) The area reclaimed by the use of these machines in the district during 1944–55 was 678 acres by ploughing, 26 acres by harrowing and 72 acres by levelling.

(c) 98 ryots hired the units during the year 1954–55.

Sri P. GOPALAKRISHNA REDDI :—అధ్యక్షా, ఈ tractors, bull-dozers నెల్లూరు జిల్లాలోనివి చాలా B. C. నాటివి. వీటిని replace చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri B. GOPALA REDDI :—ఆలోచిస్తుంది.

Sri S. VEMAYYA :—4, 8 క్రమంగా వున్నాయి అన్నారు. ఎన్ని sick గా వున్నాయి ? ఎన్ని బాగుగా వున్నాయి ?

The Hon. Sri B. GOPALA REDDI :—Sick గా వున్నవి permanent గా sick గా వుండవు. ఆరోగ్యంగా వున్నవి permanent గా ఆరోగ్యంగా వుండవు. దినదినానికి మారుతూ వుంటాయి.

Sri P. VENKATASWAMI REDDI :—అధ్యక్షా, ఈ tractor లు, bull-dozer లు జిల్లా head quarters లో మాత్రమే వుండడంవల్ల దూరంగా వుండే తాలూకాలలోని రైతులు లాభం పొందడానికి అవకాశంలేకుండా వున్నది.

1st August 1955]

ఈ సంగతికి నెల్లూరు Planning Committee లో కూడా 2,3 స్థానాలలో యివి ఏర్పాటు చేయవలసినదిగా కోరాము. ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది ?

THE HON. SRI B. GOPALA REDDI :—గౌరవసభ్యులు చెప్పిన యీ యోచన తప్పకుండా ఆలోచించడానికి ప్రయత్నం చేస్తాం.

SRI K. SUBBA RAO:—రైతులు bull dozer ను తీసుకుని గంటకు 12¾ రూపాయలు కడుతున్నారు. తగ్గించడానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—ఇది no loss no profit అనే basis మీద చేస్తున్నాం. అయినా నష్టమే వస్తున్నది. ఇంకను తగ్గిస్తే యింకా నష్టంవస్తుంది అని భయపడుతున్నాను.

SRI N. VENKAIAH :—Bull dozers కొరకు 1952 లో పెట్టిన applications గుంటూరు జిల్లాలో వున్నాయి. వీటి అత్యవసరం గమనించి bull dozers ను త్వరలో సరఫరా చేస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—ఇది పెద్ద విషయం. రేపు Planning discussion లో చర్చింపబడుతుంది.

SRI P. RAMACHARLU :—Bull-dozer లో part చెడిపోతే చాలా నెలలు repair కాకుండా వున్నది. 4 districts కు అయినా ఒక workshop పెట్టిస్తే త్వరగా పని అవుతుంది అని సలహా యిస్తున్నాను. అట్లా చేస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI:—తప్పకుండా. అనంతపురం జిల్లాలోనే Agricultural Engineering Workshop పెట్టాలని యోచిస్తున్నాము.

SRI A. SATYANARAYANA MURTHY :—అధ్యక్షా! ఇప్పుడుండే tractors black cotton soil కే గాని wet lands కు పనికిరావు. Small tractors All India basis మీద Russia నుండి తెప్పిస్తారని paper లో వున్నది. మన State లో కూడా తెప్పిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—లాభదాయకంగా వుంటే తెప్పిస్తాం.

Sri M. NAGI REDDI :—అధ్యక్షా, Tractors ను bull-dozers ను no profit no loss basis లో నడిపినా నష్టం రావడానికి కారణం పదినెలలు రిపేరుచేయకుండా ఆట్టే పెట్టడం, పనిచేసే రోజులకంటె జబ్బుగా వుండే రోజులే ఎక్కువ కనుక దీనిని సరిదిద్దడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

THE HON. SRI B. GOPALA REDDI :—ఆలోచించి workshop పెడుతున్నాం అని చెప్పాను. జబ్బుపడకుండా చేయాలనే ప్రయత్నం చేస్తాం.

SRI T. GOPALAKRISHNAYYA GUPTA :—అధ్యక్షా, Tractors వల్ల నష్టం వస్తున్నదని ప్రభుత్వంవారు అంటున్నారు. కాని వాస్తవంలో జరుగుతున్న దేమిటంటే tractors తీసుకొనిపోయే drivers agreement ప్రకారము రైతుయొక్క భూమిని సాగుచేసినతరవాత యిందులో మిగిలించిన నూనెతో యితర రైతుల భూమిని దొంగతనంగా సాగుచేస్తున్నారు. ఆ ప్రకారం నూనె సంపాదించుకుంటున్నారు. నా విషయంలో యిది జరిగింది. అందుచేత యిది ప్రభుత్వం విచారించి అందువల్ల మిగిలినటువంటి నూనె కారణంగా rate ఏమయినా తగ్గిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—Rate తగ్గించడానికి వీలు లేదు. కొదవ సమాచార మంతటికీకూడా ధన్యవాదాలు.

SRI P. SREERAMULU :—Bull-dozers tractors చాలమందికి అందుబాటులో లేవు. వీటిసంఖ్య పెంచేదానికి ఆలోచిస్తారా ?

THE HON. Sri B. GOPALA REDDI :—పెంచేదానికి ద్రవ్యం కావాలి. ఎంతకావాలో ఎన్ని జిల్లాలలో కావాలో తీరికగా ఆలోచిస్తారు.

SRI PILLALAMARRI VENKATESWARLU:—Bull-dozers, tractors ఎన్ని సంవత్సరాలక్రిందట కొన్నారు ?

THE HON. Sri B. GOPALA REDDI :—I like to have notice, Sir.

SRI L. LAKSHAMANA DAS :—అధ్యక్షా, ఈ tractors కనీసం ప్రతితాలూకాకు ఒకటి ఉండేట్లు వెంటనే చర్య తీసుకుంటారా ?

THE HON. SRI B. GOPALA REDDI:—ఆలోచిస్తాం అని చెప్పాను.

*District Judge's Court at Srikakulam.*

292—

* 1076 Q.—SRI P. SURYANARAYANA : Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether there are proposals with the Government to locate a separate District Judge's Court at Srikakulam ; and

(b) if so, when ?

1st August 1955]

THE HON. SRI N. SANJEEVA REDDI :

(a) and (b) Yes. The proposal is under consideration of the Government.

Sri P. SURYANARAYANA :—శ్రీకాకుళంలో private buildings చాలవరకు తయారైనవి. Buildings లేవనుకుంటే private buildingలోకి మునసబు కోర్టు తీర్పునకువచ్చి District Judge's Court కు ప్రభుత్వ building యిచ్చే అవకాశం వున్నది. అలా చేయించగలరా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—Building లేక పోవడంవల్ల ఆగిందని కాదు. High Court కు వ్రాశాము. ఈవిషయంలో సంప్రదింపులు జరుపుతున్నాము. ప్రత్యుత్తరం వచ్చినవెంటనే ప్రారంభించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

SRI P. GUNNAYYA:—అధ్యక్షా, పార్వతీపురం Sub-Court గురించి అనేక దఫాలు అక్కడున్నటువంటి Bar Association వాళ్లు శాసనసభ్యులు ప్రభుత్వానికి memorandum లు యిచ్చారు. Sub-Court ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా అని మనవిచేస్తున్నాను.

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఉన్నదని ఆయనే చెప్పారు. మరి యింకా ఏర్పాటు చేసేది ఏమిటి ? ఈ ప్రశ్న జిల్లాకోర్టుకు సంబంధించినది.

*Maximum and minimum cost of liviny Index.*

293—

*764 Q.—SRI P. GOPALAKRISHNA REDDI :—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) the present index of cost of living both maximum and minimum in the State and which district is the maximum and which district minimum ;

(b) the causes which have contributed to the rise in the cost of living ; and

(c) whether the Government propose to take any steps to bring down the cost of living and if so, what they are ?

The HON. Sri K. CHANDRAMOULI :—

(a) The cost of living index numbers are at present compiled only for two representative centres i.e., Visahapatnam and Eluru, representing respectively Visakhapatnam and

Srikakulam districts and East Godavari, West Godavari, Krishna, Guntur and Nellore districts. The latest available cost of living indices for Visakhapatnam and Eluru centres for May, 1955 are 321 and 393 respectively, on the basis of 100 adopted for the base period 1935—36. No separate figures are comailed for each district.

(b) The main causes which have contributed to the rise in the cost of living index numbers in the post-war period are the increases in prices of foodgrains and other necessary consumer goods like clothing.

(c) The prices, chiefly of foodgrains which constitute the largest commodity group figuring in the cost of living index, have been decreasing and it does not seem that any special measures for bringing down the cost of living index are necessray.

Sri P. GOPALAKRISHNA REDDI :—అధ్యక్షా, Cost of living index యేమీ తగ్గలేదని అర్థం అవుతుంది. కనుక N. G. Os. dearness allowance and salaries club చేసి యిచ్చేదానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

Mr. SPEAKER:—That was a question which was already considered.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—ఈ లెక్కలు తీసుకునే centres ఎక్కువ చేస్తారా ? ఇంకో రెండు centres ఎక్కువచేస్తారా ?

THE HON. Sri K. CHANDRAMOULI :—మూడవ centre బళ్ళారిలో పెట్టడానికి decide చేశారు. బళ్ళారి Mysore లోకి వెళ్ళడంవల్ల centresను ncrease చేసే విషయం మరల ఆలోచనలో వున్నది.

## *Village Oil Industries.*

294—

*554 Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state the number of Village Oil industries for which Central Government gave financial assistance in the State for 1954—55 and 1955—56 ?

1st August 1955]

THE HON. SRI K. VENKATA RAO :—

The All India Khadi and Village Industries Board sanctioned a sum of Rs. 750 to the 'Gowrinath Oil Mongers Co-operative Society—Gudur' Kurnool District in 1954—55, for the installation of six improved Ghanies.

*Formation of two Andhra States.*

295—

*1022 Q.—SRI A. KALESWARA RAO :—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Government are aware of the news item in Andhra Patrika stating that the Chief Minister expressed satisfaction at the idea that in case two Telugu States are formed there may be one Governor and one High Court for both the States ; and

(b) if so, whether he expressed it as his personal opinion or as the opinion of Chief Minister of Andhra Government ?

THE HON. SRI B. GOPALA REDDI :—

(a) The press statement is not correct.

(b) Does not arise.

*Common Governor and High Court for the proposed Andhra States.*

296—

*1021 Q.—SRI A. KALESWARA RAO :—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Union Government or the States Reorganization Committee have asked the State Government as to how much amount will be saved if there is only one Governor and one High Court for both the Andhra Provinces, if it is so decided ;

(b) the reply given by this Government to them; and

(c) whether the Government will be pleased to place on the Table of the House the correspondence that passed between the State Government and the Union Government or the States Re-organization Committee ?

THE HON. SRI B. GOPALA REDDI :—

(a) No, Sir.

(b) Does not arise.

(c) Does not arise.

*Government waste and poramboke lands in Divi taluk*

297—

*768 Q.—SRI S. R. Y. SIVARAMAPRASAD BAHADUR : Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) whether the Government are aware that the Communist Party have been distributing Government waste lands and porambokes among their followers in Kodur Firka of Divi taluk of Krishna district ;

(b) whether the Communist Party surveyed those lands with a copra rope by employing a bogus Surveyor ;

(c) whether the matter was brought to the notice of the Government by the District Congress Committee, East Krishna, through its resolution in 1954 ;

(d) whether any action was taken in the matter ; and

(e) if so, the nature of the action taken ?

THE HON. SRI K. CHANDRAMOULI :—

(a) and (b) In June, 1954, an attempt was made by the Communists to distribute Banjar lands in Gollapalem village of Divi Taluk, Krishna district and a private Surveyor was engaged by them for the purpose. No cognisance of these activities was however taken, as there was no effective occupation or cultivation of the lands.

(c) The answer is in the negative.

(d) and (e) Does not arise.

1st August 1955]

Sri S. R. Y. SIVARAMAPRASAD BAHADUR :—కమ్యూనిస్టులకు ఎట్టి అధికారము లేనప్పటికినీ చట్టవిరుద్ధముగా గవర్నమెంటు తాలూకు బంజరుభూములను పొరంబోకుభూములను పంచడానికి యత్నించారు అని సెలవిచ్చారు. వారిమీద ఎందుకు చర్యతీసుకోలేదో సెలవిస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—కొంతమంది ప్రయత్నముచేశారు. వెంటనే అది అదుపులోనికి తీసుకునిరాబడ్డది. కొబట్టి వేరే చర్య తీసుకోవలసిన అవసరము లేదు.

SRI V. VISWESWARA RAO:—కమ్యూనిస్టులు ప్రయత్నముచేసినారని మంత్రిగారు సమాధానము చెప్పుతున్నారు. అసలు కమ్యూనిస్టులు చేశారని మంత్రిగారికి అధికారరీత్యా reports వచ్చాయా? లేకపోతే ఇక్కడ చెప్పినట్లుగా కాంగ్రెస్ కమిటీ తీర్మానముద్వారా పంపినవా? కాంగ్రెస్ కమిటీ తీర్మానాలు సరియైనవని మంత్రిగారు అభిప్రాయపడ్డారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—అధికారరీత్యా అక్కడి Collector, D. S. P. దగ్గర నుంచి వచ్చిన reports ను బట్టి నేను చెప్పుతున్నాను.

Sri A. KALESWARA RAO :—గవర్నమెంటుకు కూడా వాండ్లక్రింద వున్న బంజరుభూములకు వాటికేమైనా హక్కులున్నాయా? ఆ హక్కులను రక్షించుకుంటారా ? లేకపోతే కమ్యూనిస్టులు వాటిని ఆక్రమించుకుంటూవుంటే ఊరకుంటారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—సక్రమమైన పద్ధతులలోనే భూములు విభజించబడుతాయని ఇదివరకే చెప్పినాను.

SRI PILLALAMARRI VENKATESWARULU :—బంజరు భూములను అసలు సర్వసాధారణంగా వ్యవసాయకూలీలు గ్రామకరణాలతో చెప్పి occupy చేసుకుంటారనే విషయము ప్రభుత్వానికి తెలుసునా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—తప్పకుండా occupy చేసుకుంటారనే విషయముకూడా ప్రభుత్వానికి తెలుసు.

SRI PRAGADA KOTAIAH:—అధ్యక్షా, Collector నుండి వచ్చిన టువంటి వివరాలేమిటో యికముందు కమ్యూనిస్టులు ఇప్పటి నుంచి అక్రమ చర్యలు తీసుకోకుండ నివారించడానికి ప్రభుత్వం యేమిచర్యలు తీసుకుంటున్నది ?

[1st August 1955

THE HON. SRI K. CHANDRAMOULI :—Collector నుంచి వచ్చిన reports లో కొంతమంది కమ్యూనిస్టులు ఒక సంఘముగా ఏర్పడి, బంజరు భూమి కమిటీగా ఏర్పడి, భూములను పంచిపెట్టడానికి ప్రత్యేకంగా ఒక Surveyor ను యేర్పాటుచేసుకోడానికి ప్రయత్నము చేశారు. తర్వాత ఆ ప్రయత్నము ఆపబడ్డది. ఈ భూములనన్నిటినికూడా సక్రమముగనే ప్రభుత్వము స్వాధీనము చేసుకున్నది.

SRI PILLALAMARRI VENKATESWARULU :—భూమి కావాలనే తృష్ణవల్ల వ్యవసాయకూలీలు అనేకచోట్ల ఈ బంజరుభూములను ఎవరంతటవారే సాగుచేసుకుంటున్నారని ప్రభుత్వానికి reports వచ్చినపుడు అక్కడ Collector వారిని కమ్యూనిస్టులు ప్రోత్సహించి ఈవిధంగా చేస్తున్నారనిచెప్పి నమ్ముతున్నట్లుగా తెలుస్తుంది. అలాకాక అది general-గా అన్నిచోట్ల జరిగినట్లైతే అక్కడకూడా జరిగిందనే విషయము ప్రభుత్వానికి తెలుసునా?

THE HON. SRI K. CHANDRAMOULI :—కొంతమంది కలసి బంజరుభూమిని పంచిపెట్టే కమిటీ అని ఏర్పాటై భూములు పంచిపెట్టడానికి ప్రయత్నముచేశారని report వుంది.

SRI P. SUNDARAYYA :—వాండ్లు కమ్యూనిస్టులనిచెప్పి కలెక్టర్ గారికి ఏరకంగా తెలుస్తుంది ? వివరాలేమైన పంపించారా ? పేర్లేమైన యిచ్చారా ?

THE HON. Sri K. CHANDRAMOULI:—పేర్లుకూడా యిచ్చారండి.

Sri P. SUNDARAYYA :—చెప్పండి, చదువండి.

THE HON. SRI K. CHANDRAMOULI: —కె. రాజగోపాల్ రావు, చల్లపల్లి శ్రీనివాసరావు, కొత్రగడ్డ భాస్కరరావు వగైరా ?

Sri P. SUNDARAYYA :—Tribunal చల్లపల్లి జమీందారుగారికి హక్కులేదని చెప్పినటువంటి లంక భూములుకూడా యీ బంజరుభూములలో వున్నాయో లేవో ? కనుగొన్నారా ప్రభుత్వము ?

THE HON. Sri K. CHANDRAMOULI :—వేరేప్రశ్న వేయాలి.

SRI L. LAKSHMANA DAS :—అధ్యక్షా, చట్టానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఇటువంటిచర్య తీసుకోవడమువల్ల అరాచకం బ్రహ్మాండముగా పెరిగి ప్రమాదకరము ఔతుందని గుర్తించి వారిపైన ఎటువంటిచర్య తీసుకోడానికి ప్రయత్నము చేస్తుందని అడుగుతున్నాను ?

1st August 1955]

THE HON. SRI K. CHANDRAMOULI :—అటువంటి చర్యలు జరుగకుండా వుండడానికి తగిన ప్రయత్నాలన్నీ ప్రభుత్వము చేస్తూ నేవుంది.

Sri PILLALAMARRI VENKATESWARLU :—ఈలాంటివి జరుగకుండా చూడడానికి బంజర్లను అన్నీ వ్యవసాయకూలీలు సాగుచేయడానికి ఉచితంగా యిచ్చినపుడే సాధ్యపడుతుందనే విషయము ప్రభుత్వము గుర్తించినదా ?

THE HON SRI K. CHANDRAMOULI :—సక్రమమైన పద్ధతులలో వాటిని బీదలకు యివ్వడానికి ప్రభుత్వము ఏర్పాటుచేసినది. గౌరవనీయులైన సభ్యులు ఆ సక్రమమైన పద్ధతులకు తోడ్పడాలని కోరుతున్నాను.

SRI M. BAPAIAH CHOWDARY :—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు చెప్పుతూ ప్రయత్నాలు జరిగినాయన్నారు. కమిటి ఏర్పాటుప్రయత్నమేనా ? లేక భూమిమీదికి తీసుకువెళ్లి పంపిణీచేసి ఫలానావారి స్థలమిది అని చూపించడముకూడా చేశారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—Private గా ఒక surveyor ను కూడా వేశారని చెప్పానండి.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా, ఇదే తాలూకాలో బంజరు భూములకు కొంతమంది బినామిపట్టాలు పుట్టించుకుని వేలకొలది ఎకరాలు కాజేసిన సంగతి తెలుసునా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—అది ప్రభుత్వము నోటీసులోనికి రాలేదండి.

SRI S. K. V. KRISHNAVATARAM :—బంజరుభూముల విషయములో "రోజులుమారాయనే" picture లో కొన్ని మంచివిషయాలు చేసే తమాషాలన్నికూడ తెలుస్తాయి. దానిని మంత్రిగారు యితరమంత్రులుకూడా ఒక్కసారి చూస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—నేను చూడలేదుకాని వారు చూచివచ్చిన అనుభవము తెలియపరిస్తే సంతోషిస్తామండి.

Sri M. NAGI REDDI :—అసలు ఒక గ్రామములో బంజరుభూము లున్నప్పుడు వాటిని సాగుచేసుకోదలచుకున్నటువంటి అక్కడి వ్యవసాయకూలీలు పేదలు ఒక కమిటీగా ఏర్పడి అక్కడ ఒక్కరే అంతా ఆక్రమించుకోకుండా తలకు కొంచెము తీసుకుందామనే ఉద్దేశముతో కమిటీలుగా form అయి వాటిని పంచు

కుంటున్నపుడు వాటినిగురించి ఏదో కమ్యూనిస్టులు ప్రోత్సాహము చేస్తున్నారనో లేకపోతే ఇంకొకరకముగానో అనుకోవలసిన పనేముంది? బంజర్లు వున్నపుడు వాటిని ఆక్రమించుకొన్నటువంటివి B. Forms తో వున్నటువంటివి లక్షల ఎకరాలున్నాయి కదా. అవన్నీకూడా కమ్యూనిస్టులు ఆక్రమించమంటే ఆక్రమించారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఒక కమిటీ ఏర్పాటై సక్రమమైనపద్ధతులలో భూములు తీసుకోవచ్చునుగాని వారికి హక్కులేని చోట్ల ఆక్రమించుకుంటామని తగాదాలు చేస్తామంటే ఆ ఆక్రమణ మంచిదికాదని నేను చెప్పుతున్నాను.

*Control of Malaria in Markapur taluk.*

298—

*610 Q.— SRI N. VENKATAIAH :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state what steps are being taken to control Malaria in Markapur taluk?

THE HON. SRI K. VENKATA RAO :—

Markapur taluk is included in the area of the Kurnool Fast Anti-Malaria Scheme. The measures adopted are the indoor residual D.D.T. spraying of houses and free distribution of quinine sulphate and total quinine.

SRI N. VENKATAIAH :— ఈ measures ఏవైనా అమలులో పెట్టారా ? లేక అమలులో పెట్టబోతారా ?

THE HON. SRI K. VENKATA RAO :—అమలులో పెట్టారండి.

*Wells under Rural Water-Supply Scheme.*

299—

*455 Q.—SRI P. VENKATASUBBAYYA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state whether there is a proposal with the Government to relax the condition of paying contribution in the matter of digging wells in the Harijan quarters under the Rural Water-Supply Scheme ?

THE HON. SRI G. LATCHANNA :—

There is no such proposal, Sir.

1st August 1955]

SRI P. VENKATASUBBAYYA:—ఇప్పుడు హరిజనులు శ్రమదానము చేయలేరు. వాండ్లు కూలిచేసుకునేవాండ్లు అయినందువల్ల ఒక దినము పనిలేనట్లయితే కూలిలేక బాధపడుతారు. డబ్బుకట్టడానికి వాండ్లకు వీలులేదుకనుక దీనిని పునరాలోచించి వాండ్లకేదైన contribution లేకుండ సౌకర్యము చేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—ఈ National water supply scheme లో ఇప్పుడు నాలుగు centres లో proposals వున్నాయి—విశాఖపట్టణం, గుంటూరు, అనంతపురం, కర్నూలుజిల్లాలో. ఈ scheme ప్రకారముగా వాండ్లకు water supply చేయాలనే ఆలోచనవున్నది.

SRI V. VISWESWARA RAO:—Rural water supply scheme ను గురించి అడిగినప్పుడు మంత్రిగారు National water supply schemes యీవిధంగా వున్నాయని చెప్పుతున్నారు. పూర్వము water supply scheme అనేది వుండేది. దానిని బహుశ Health Department కో మరి దేనికో మార్చారని అనుకుంటూను. చాలా గ్రామాలలో భావులు త్రవ్వాలంటే కొన్నివేల రూపాయలు ఔతూవుంటాయి. వ్యవసాయకూలీలు శ్రమదానముచేసినప్పటికీకూడ బావి త్రవ్వడముమాత్రమే చేయగల్గుతారు కాని బావి కట్టడములో 4, 5 వేలు అయ్యేప్రాంతాలుకూడ వున్నాయి. అట్టిప్రాంతాలకు ప్రభుత్వమే కనీసము మంచినీళ్ళయిన supply చేయ ప్రయత్నము చేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—ఇప్పుడు Rural Water Supply విధానమంతకూడా National Water Supply scheme క్రిందనే అమలులోనికి తీసుకురాబడుతుంది. ఆ పద్ధతిక్రిందనే యీ విధానమంతా జరుగుతూవుంది. దీనికి సంబంధించిన కార్యక్రమానికి 50% Central Government వారు యిస్తారు. 25% State Government వారు భరిస్తారు. యీమిగతా 25%లో వారు శ్రమచేస్తే చాలు. క్రొత్త material కావలసిన అవసరము వుండదనే ప్రభుత్వము ఆశిస్తున్నది.

11-30 a. m.

SRI B. RAMA REDDI :—ఈ Rural Water Supply Scheme abolish చేసినప్పటినుంచీ కూడా హరిజనులకు త్రవ్విన కొన్నిభావులకు ప్రహారీగోడలు లేక చాలా బాధపడుతున్నారు. ముఖ్యంగా Badvel తాలూకాలో

ఏ హరిజనవాడలో చూచినాకూడా నీరు సప్లయిగాక చాలా బాధపడుచున్నారు. Rural Water Supply Scheme ద్వారాగాని, మరి ఏ scheme ద్వారాగాని వారికి water supply చేయుటకు చూస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—Abolish చేయడం కాదండి. పద్ధతిమారడమేగాని ఆపుచేయడంగాని, రద్దుచేయడంగాని జరగలేదు. ఇప్పుడు మూడు విధాలుగా ఈ గ్రామీణ ప్రజలకు నీళ్ళ supply విధానం అమలులో యున్నది. ఒకటి National Water Supply And Sanitation Scheme. రెండవది Community Project, Community Development, National Extension Schemes ద్వారా జరిపించే కార్యక్రమం. మూడవది Local Development Works క్రిందకూడా ఈ కార్యక్రమం జరుగుతున్నది. కార్యక్రమం ఆగిపోవడంగాని రద్దుకావడం కాని జరగలేదు.

SRI S. RANGANATHA MUDALIAR :— Will the Hon. Minister be pleased to state what action has been taken on the representation of the District Collector, Chittoor to relax the condition of half-contribution in the case of the Adi Dravidas ?

THE HON. SRI G. LATCHANNA :—ఏ జిల్లాకు ప్రత్యేక విధానం లేదండి. రాష్ట్రానికంతటికీ ఒకటే విధానం.

SRI P. SUNDARAYYA :—కనీసం ఈ మంచినీటి భావులైనా Local Development scheme క్రింద ప్రభుత్వం పూర్తిగా త్రవ్వించేదానికి పూనుకొని, ఆ National Extension Scheme యొక్క దయ దీనిమీద లేకుండా చేసేదానికి ఆలోచిస్తుందా? ఇప్పుడు National Extension Scheme క్రింద నీటిభావులు త్రవ్వకొనేదానికి ఆదయ ఈ హరిజనులమీద లేకపోతే పోయింది గాని ప్రభుత్వం Local Development Scheme క్రింద పూర్తిగా మంచినీటి భావులైనా త్రవ్వించేదానికోసం పూనుకుంటుందా ?

THE HON. SRI G. LATCHANNA :—Local Development Scheme కూడా కొంత contribution అనే పద్ధతిమీద ఆధారపడి ఉన్నసంగతి గౌరవ సభ్యులకు తెలుసును. ప్రత్యేకంగా ఒకరిమీద దయలేక పోవడం కాదు. వీలైనంతవరకు గ్రామీణప్రజలకు నీటి సరఫరాచేయడం ఎట్లా అనేదే సమస్యగాని ఒకరిమీద దయలేకపోవడం అనే అభిప్రాయానికి తావులేదని మనవిచేస్తున్నాను.

SRI P. KODANDARAMAYYA :—Agency గ్రామాదులలో 10,12 మైళ్ళు దూరంవెళ్ళి అక్కడ గ్రామీణులు నీళ్లు తెచ్చుకోవలసి వస్తోంది. చుట్టుప్రక్కల నీళ్లులేవు. దానికేమైనా తగిన ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తుందా ?

THE HON SRI G. LATCHANNA :—ఈ ప్రశ్న హరిజనులకు సంబంధించినంతవఱకూ ఉన్న విధానం ఏమిటని. General గా గ్రామీణ ప్రజలకు సంబంధించిన ప్రశ్న. Planning Minister గారు deal చేయవలసింది.

SRI G. YELLAMANDA REDDI:—అధ్యక్షా, అనేక ప్రాంతాలలో ఈ scheme ల క్రింద భావులు సగంవఱకూ మాత్రమే త్రవ్వి ఆపివేయబడినవి. ఇవి వెంటనే త్రవ్వి పూర్తిచేయుటకు ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

THE HON. SRI G. LATCHANNA :—ఇది general ప్రశ్న. ఇది Planning మంత్రిగారు deal చెయ్యాలని ఇప్పుడే మనవిచేశాను.

SRI T. JEEYYAR DAS :—అధ్యక్షా ! నీరు దైవదత్తం కనుక ఈ భావులకైనా హరిజనభావులని పేరు పెట్టకుండా common గా ఉండే భావిగా త్రవ్వించుటకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

THE HON. Sri G. LATCHANNA :—భావికి హరిజనభావి అని ఎక్కడా పేరు పెట్టలేదు. పెట్టరుకూడా.

SRI PRAGADA KOTAIAH :—అధ్యక్షా, : ఇంతకుముందు Harjan Welfare Department వారు భావులు త్రవ్విస్తూ ఉండేవారే, ఇప్పుడవి పూర్తిగా నిలిపివేయబడ్డవా ?

THE HON Sri G. LATCHANNA :—నిలిపివేయబడడం అనేదికాదు. Harijan Welfare Department క్రింద జరుగుచున్న కార్యక్రమంకూడా Planning శాఖవారే ఇప్పుడు చూస్తున్నారు.

SRI K. SUBBA RAO :—యధారీతిన కలెక్టర్లకు ఇంతవఱకూ ఉన్న అధికారం ప్రకారమే కొంత డబ్బు కేటాయించి అవసరమైనచోట్ల గ్రామాలలో భావులు త్రవ్వించడానికి ప్రజలనుండి contribution లేకుండా ఉండే పద్ధతి ఒకటి ఏర్పాటు చేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA:—ఇది హరిజనులకు సంబంధించిన ప్రశ్న కాదండి. General ప్రశ్న.

SRI S. NARAYANAPPA :—ఈ భావులు త్రవ్వడం క్రింద లక్షల కొలదీ డబ్బు ప్రభుత్వం ఖర్చుపెడుతోంది. ఐతే భావులలో మంచినీళ్లు పడతాయో లేకపోతే ఉప్పునీళ్లు పడతాయో అనే టటువంటిదానిలో సమగ్రంగా పరిశీలించుటకు ఒక water diviner ను కొన్ని ప్రాంతాలకు నియమించి ఈ డబ్బు వృథాకాకుండా సక్రమంగా నీళ్లుపడేటటువంటి భావులు త్రవ్వే ఏర్పాటు ప్రభుత్వం ఆలోచిస్తుందా?

THE HON SRI G. LATCHANNA :—Health Department వారికి స్వాధీనం చెయ్యడంలోని ఉద్దేశాలలో అదొకటండి.

SRI M. NAGI REDDI :—ఈ భావులు కొన్ని కొన్ని చిన్న గ్రామాలలో త్రవ్వించేటప్పుడు ఒక్కొక్కటే త్రవ్విస్తున్నారు. ఆ త్రవ్వించేటప్పుడు అది మళ్ళీ Caste Hindus ఉండే ప్రదేశాలలో త్రవ్విస్తే, హరిజనులు నీళ్లు తెచ్చుకోవాలంటే చిక్కుగా ఉంటుంది. రెండోభావి త్రవ్వించమంటే అది common well నంటున్నారు. Government కు కులతత్వాలు లేవంటున్నారు. కాని ఆచరణలో చూస్తే హరిజనులు నీళ్లు తెచ్చుకోడానికి వీలులేకపోతోంది. ఒకే భావి త్రవ్వించేచోట అది హరిజనులపేరట త్రవ్విస్తే, అవసరమైతే అక్కడకు సవర్ణులేపోయి తెచ్చుకుంటారు.

THE HON SRI G. LATCHANNA :—ఇప్పుడు Harijan Welfare Department చేసే పనులన్నీకూడా హరిజనులకే ప్రత్యేకంగా సదుపాయం కల్గాలనే దృష్టితో జరుగుతున్నాయి.

SRI V. VISWESWARA RAO :—మంత్రిగారు నే నడిగిన ప్రశ్నకు సరియైన సమాధానం చెప్పలేదని నే ననుకుంటున్నాను. వారు Rural Water Supply Scheme అని ఇతర department కు మార్చిన విషయం ఐతే నిజమే గాని నే నడిగిన ప్రశ్న ఏమిటంటే Health Department తరఫున చేసినప్పటికీకూడా 4 వేలు, 5 వేల రూపాయలుకూడా అయ్యే టటువంటి భావులున్నాయి. అటువంటి వాటి విషయంలో వ్యవసాయ కూలీలు, హరిజనులు ఖర్చు భరించలేరు కాబట్టి ప్రభుత్వం ప్రత్యేకించి construct చేస్తారా? శ్రమదానం చేసినప్పటికీ వాళ్లు ఖర్చు భరించలేని స్థితిలో యున్నారు.

THE HON. SRI G. LATCHANNA :—శ్రమదానంకూడా ఒక contribution క్రింద treat చేసే పద్ధతి ప్రభుత్వం అమలులో పెట్టుతున్నది. కాబట్టి వారి సందేహానికి తావుండదు.

SRI G. NAGESWARA RAO :—అధ్యక్షా, హరిజనులకు ప్రత్యేక వసతులు ప్రత్యేకబావులు త్రవ్వించడం ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ఉంటుందా? లేక

పోతే ప్రతీ గ్రామంలోకూడా ఉమ్మడిగా త్రవ్వించినభావులనేకం ఉండగా ఆ భావులలోనే వాళ్లు తెచ్చుకొనేటట్లుగా ఎందుకు ప్రోత్సహించకూడదు? సాంఘికంగాకూడా వారిని పైకితీసుకురావడానికి కృషిచేయడానికి ఏమైనా ప్రయత్నం ఉన్నదా?

THE HON. SRI G. LATCHANNA :—ప్రత్యేక భావులంటే సవర్ణులతో కలియకుండా ఉండాలనే దృష్టితో చేసినదికాదు. జనాభానుబట్టి ఎక్కువమంది ఒకచోట ఉన్నప్పుడు వారి కందుబాటులో ఒకభావి ఉండాలనే ప్రభుత్వం యొక్క ఆలోచన.

SRI P. SREERAMULU :—ఒక్కభావైనా లేని హరిజనవాడలు ఇంకా చాలా ఉన్నాయి. అటువంటివాటిని ప్రభుత్వదృష్టికి తీసుకువస్తే వెంటనే దానికి తగినటువంటి చర్యతీసుకుని, భావిత్రవ్వించడానికి ప్రయత్నం చేస్తారేమో మంత్రిగారు సెలవిస్తారా?

THE HON. SRI G. LATCHANNA :—ద్వితీయపంచవర్ష ప్రణాళికలో ప్రతిచోటూకూడా మంచినీటి సదుపాయం కల్గాలనే ప్రాతిపదికమీదే planలు తయారుచేయబడ్డాయి.

SRI P. GUNNAYYA:—అధ్యక్షా! ఇదివఱలో Welfare Department లో హరిజనులు ఉన్నచోట్ల చాలానూతులు సగంవరకూ పనిజరిగి అట్లే ఉన్నాయి. త్రవ్వినటువంటి నూతులు కొన్ని పోతూఉన్నాయి. అలాంటివాటికి ప్రభుత్వంవారు డబ్బు ఇవ్వడానికి ఆపని పూర్తిచెయ్యడానికి ఏమైనా ఏర్పాటు చేస్తుందా?

THE HON. SRI G. LATCHANNA :—సగంలో పని ఆగిపోయిన వ్యవహారం ఏదైనాయుంటే తప్పకుండా వారు Public Health Department వారి దృష్టికి తీసుకువస్తే ఆ కార్యక్రమాలు పూర్తిచెయ్యమనేవారు సలహా ఇచ్చారుకాని ఆపమనలేదు. అట్లా జరిగినవి ఏవైనా కేసులుంటే ప్రభుత్వదృష్టికి తీసుకురావచ్చు.

SRI C. P. THIMMA REDDI :—అధ్యక్షా! గ్రామాదులలో హరిజనులనీ Christian లనీ మాకొభావి, మాకొభావి అనీ తగాదాపడుతున్నారు. ఎవరికని నిర్ణయం చేస్తారా? ఉభయులకూ కలిపి నిర్ణయం చేస్తారా? ఈ తగాదాలు గ్రామాల్లలో చాలా విపరీతంగా ఉన్నాయి దాన్నిగురించి ఏమి ఏర్పాటు చేస్తున్నారు?

[1st August 1955

THE HON. SRI G. LATCHANNA :—ఇప్పుడు తగాదా ఏముంది. వీలైనంతవరకూ అందరికీ అందుబాటులో ఉంచాలనే పద్ధతిమీాదే ఈ కార్య క్రమం జరుగుతోంది

*Field Labour Co-operative Societies.*

300—

*825 Q.—SRI V. VISWESWARA RAO : Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state—

(a) the total number of Field Labour Co-operative Societies in the State;

(b) the number of Field Labour Co-operative Societies that have been provided with lands;

(c) whether all the individual members of these Societies have been allotted the lands;

(d) whether the Government have received any representations from the Societies that the Presidents of the Societies are not granting lands to some of the members of the societies and are refusing to enlist new members under the cover of discretionary powers; and

(e) what steps the Government propose to take to remedy such evils?

THE HON. SRI D. SANJIVAYYA :—

(a) 992.

(b) 597.

(c) Generally lands are allotted to all the members equitably by dividing them into plots. In a few societies, the lands are being cultivated jointly by the members and the yield derived therefrom distributed among themselves. However, in a few societies, where the lands allotted are not adequate, all the members are not allotted lands for their individual cultivation.

(d) No representations have been received by Government in this regard. Representations were, however received by

the Deputy Registrars, Machilipatnam, Vijayavada, Bapatla and Kakinada. In one case, the President was replaced. In some cases, the Presidents agreed and admitted new applicants and allotted the lands equitably. In other cases, enquiries under Section 38 of the Madras Co-operative Societies Act, 1932, were ordered.

(e) The Madras Co-operative Societies Act, 1932, and the Rules framed thereunder do not provide for any direction being given by the Registrar requiring the Society to admit a particular person as its member. The question of providing for appeal, through a suitable amendment to the Act, against non-admission of applicants is being examined by the Registrar. Regarding the allotment of land to all the members equitably, whenever instances of new allotment of land are reported, departmental enquiries and efforts are made to set right matters and, if necessary, enquiries under section 38 of the Act are instituted and the Boards of Management are reconstituted.

SRI V. VISWESWARA RAO :—ఇందులో 992 సొసైటీలు ఉన్నాయి అన్నారు. అందులో భూమి ఇచ్చినవి 597 సొసైటీలు మాత్రమే ఉన్నాయి. ఇదివరకుకూడ అనేక representations వచ్చాయి. Deputy registrar కు, ఒక కేసువిషయం చర్యతీసుకొన్నారని చెప్పారు. కాని చాలా Representations వచ్చాయి. అవి ఇంతవరకు పరిష్కారం కావడంలేదు. ఈ 38 వ సెక్షను అనేపేరుతో పరిష్కారం కాకపోవడంవల్ల Act చాలా defective గా ఉన్నదని అంటున్నారు. కాబట్టి దానివిషయమై ఆలోచిస్తారా?

MR. SPEAKER :—You are supplying information, you are not putting a supplementary question.

THE HON. SRI D. SANJVAYYA :—Representations రాలేదంటే private sectors నుంచి రాలేదన్నమాట. ఇప్పుడు officials ద్వారానే representations వచ్చాయి. ఒక కేసులో President ను replace చేశాము. మిగతా కేసులు తీసుకోలేదని కాదు, తీసుకొన్నాము.

SRI P. VENKATASUBBAYYA :—ఈ Field Labour Co-operative Societies కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, విశాఖపట్నం, శ్రీకాకుళం, ఈఆరుజిల్లాల్లోను పెట్టలేదు. అక్కడకూడ పెట్టడానికి ప్రయత్నిస్తారా?

[1st August 1955

THE HON. SRI D. SANJIVAYYA :—తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

Sri PRAGADA KOTAIAH :—అధ్యక్షా, అసలు ఈ Field Labour Co-operative Societies పెట్టేటప్పుడు ఫలానా భూమి ఇస్తాము అని రెవిన్యూ డిపార్టుమెంటు assurance ఇచ్చినప్పుడు Co-operative Society ని register చేస్తారు. 992 సొసైటీలు ఉంటే, 597 సొసైటీలుమాత్రమే భూములు ఇచ్చామని చెప్పారు. ఈ తప్పిదం ఏవిధంగా జరిగిందో సెలవిస్తారా ?

THE HON SRI D. SANJIVAYYA :—తప్పిద మేమిలేదు. సొసైటీ రిజిస్టర్ చేసేటప్పుడు ఫలానా భూమి ఇస్తాము అని రెవిన్యూ డిపార్టుమెంటువారు చెప్పితేనే చేస్తారు. కొన్ని సొసైటీలు నా దృష్టికి తీసుకురాబడినవి. కొంతమంది శాసనసభ్యులుకూడ చెప్పినారు. కొన్నిచోట్ల భూములు ఉన్నాయి, తీసుకోండి అని offer చేస్తేకూడ భూములు తీసుకోడానికి తయారుగా లేనటువంటి సొసైటీలు కూడ ఉన్నవి. అవన్నీ అదేచోట ఆ సొసైటీ తీసుకోడానికి సిద్ధంగా లేదుకదా, మేము ఇంకొక సొసైటీ ఏర్పాటుచేస్తాము అంటే, రెండవ సొసైటీని పెట్టడానికి ఏ co-operative సిద్ధాంతం అనుమతింపదు. కాబట్టి ఆ రెండవ సొసైటీని register చేయకుండా ఉండే పరిస్థితులు ఉన్నాయి.

SRI B. SANKARIAH :—ఈ సొసైటీలకు భూములు ఇచ్చే విషయంలో ఒక సొసైటీకి ఒక శాఖవాళ్లు భూములు ఇస్తే తరువాత ఒక మంత్రి కలుగజేసుకొని వాటిని ఇవ్వకుండా చేసేటప్పుడు అందరు మంత్రులు సమిష్టిగా, అందులో ముఖ్యంగా సహకార శాఖామంత్రి, Law శాఖామంత్రి, సంప్రతించుకొని చేస్తే న్యాయం జరుగుతుంది. కనుక ఆ విధంగా చేస్తారా ?

THE HON SRI D. SANJIVAYYA :—ఎప్పుడూ ఆవిధంగానే జరుగుతూ ఉంటుంది. ఒక subject కు ఇద్దరు, ముగ్గురు మంత్రులులేక డిపార్టుమెంటులు సంబంధించి ఉన్నప్పుడు, దానికి సంబంధించిన వారంతా ఆలోచించే చేస్తారు.

SRI K. APPA RAO :—ఈ సొసైటి తాలూకు భూములను శాశిల్దార్లు సభ్యులున్నటువంటి వారికి ఏదో కారణములతో బంజర్లు, ఎకరాలు మంజూర్చే ఇవ్వడం జరుగుతుంది. అటువంటివి జరుగకుండా ఉత్తరువులు ఇస్తారా ?

THE HON SRI D. SANJIVAYYA :— ఉత్తరువులు ఇదివరకే ఉన్నాయి. వాటిని అమలుపరచేదే ఆలోచించవలసి యున్నది.

1st August 1955]

SRI S. VEMAYYA :—సొసైటీలు register చేసేటప్పుడు దీనికి సంబంధించిన రెండు డిపార్టుమెంట్లుకు సమన్వయం కుదరడం వీల్లుచెప్పడం, ముందు భూము లిస్తారో లేదో తెలుసుకోడానికి తరువాత register చేస్తాం అని వాళ్లు చెప్పడం జరుగుచున్నది. కనుక ఈ రెండు డిపార్టుమెంట్లుకు co-ordination కలుగచేసి సొసైటీలు త్వరగా రిజిష్టరు అయ్యేటట్లు చర్య తీసుకొంటారా ?

THE HON SRI D. SANJIVAYYA :—అ విధంగా ఏమీ లేదు. ప్రభుత్వ ఉత్తరువులు చాలా clear గా ఉన్నాయి. Deputy Collector న్నూ, Deputy Registrar న్నూ, ఇద్దరుచేరి సంప్రతింపులు జరుపుతున్న తరువాత సొసైటీని register చేయాలని ఉత్తరువులో ఉన్నది.

SRI G. NAGESWARA RAO :—అధ్యక్షా, ఈ Field Labour Co-operative Societies వాళ్లు ఈ దేవాదాయ ధర్మాదాయ మాన్యాలకు applications పెట్టుకుంటె, వాళ్ళకే priority ఇస్తామని చెప్పారు. ఈ జిల్లాలో ఎన్ని సొసైటీలకు ఇచ్చారో తెలియజేస్తారా.

THE HON SRI D. SANJIVAYYA :—ప్రత్యేక ప్రశ్న వేయండి.

SRI P. SREERAMULU :—ఈ Field Co-operative Society లలో సభ్యులుగా చేరడానికి, కులము, గోత్రము, మతము వీటికి సంబంధమున్నదా? ఏ కులాలవారైనాగాని, పెద్ద కులాలకు చెందినటువంటివారిని సభ్యులుగా చేరడానికి అవకాశం ఇస్తారా ?

THE HON SRI P. SANJIVAYYA :—సహకారోద్యమములో కుల, మత, గోత్రాలకు సంబంధం లేదు.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా, ఇంకొకచోట సొసైటీకి register అయిఉండి, లేక స్థానమునకు భూములు ఉంచేకూడ ఈ దేవస్థానం trustee లు ఇబ్బందులు పెట్టడం, క్రమంగా భూములు వాళ్ళకే దక్కడము జరుగుతున్నది. కాబట్టి ప్రభుత్వం కఠినమైన చర్య తీసుకొని ఈ భూములు సొసైటీలకు వచ్చేటట్లు చేస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—ఈ దేవాలయశాఖకు కమీషనరు ఉంటారు. వారు ఉత్తరువులు ఇస్తారు. వాటిప్రకారం వీల్లు చేసుకొంటూ ఉంటారు, కనుక trustees ఏమి చేయలేరని నేను అనుకొంటున్నాను.

SRI T. JIYYAR DAS :—అధ్యక్షా, ఈ Field Labour Co-operative Society కి ఇచ్చినటువంటి భూములు ముఖ్యంగా లంక భూములు అన్ని

హరిజనులకు ఇచ్చినప్పటికి అవి అక్కడ ప్రక్కనే ఉన్న influential రైతుల చేతిలో ఉన్నాయి అని ప్రభుత్వానికి తెలుసునా ?

THE HON SRI D. SANJIVAYYA:—ఆ దౌర్భాగ్యానికి మన మేమి చేస్తాము, ఆ విధంగా వాళ్ళచేతిల్లో లేకుండా, వాళ్ళకాళ్ళమీద నిలబడి వాళ్ళే చేసుకోవాలి.

SRI P. RAJAGOPAL NAIDU :—భూములు ఇచ్చినప్పటికినీ వాటిని కొన్ని సొసైటీలు తీసుకోవడం లేదని మంత్రిగారు అంటున్నారు. అల్లాంటి సొసైటీలను రద్దుచేసి మిగతా వారు సొసైటీలు పెట్టుకున్నట్లైతే, వాటిని register చేయడానికి అభ్యంతరం ఏమిటి ?

THE HON SRI D. SANJIVAYYA :—ఏమి అభ్యంతరం లేదు. పని చేయకుండ ఉన్నటువంటి సొసైటీ ఉంటె దాన్ని రద్దుపరచి ఇంకొక సొసైటీని తప్పకుండా register చేస్తాము.

SRI P. VENKATASUBBAYYA:—ఇప్పుడు ఉన్న Field Labour Co-operative Societies యొక్క స్వాధీనంలో ఎంత భూమి ఉన్నది ? ఎంత సాగుకు వచ్చింది ?

MR. SPEAKER :—A separate question may be put.

SRI S. VEMAYYA :—992 సొసైటీలలో నెల్లూరుజిల్లాలో ఎన్ని సొసైటీలు ఉన్నాయో తెలుసుకోవచ్చునా ?

THE HON. SRI D. SANJVAYYA :—A separate question may be put.

SRI PRAGADA KOTAIAH :—ప్రస్తుతం, బంజర్లకుకూడ పట్టాలు ఇవ్వాలనే విధానం అమలులోకి వచ్చింది కదా. ఆ సందర్భంలో ఈ సొసైటీలకు ఉమ్మడిగా భూమి ఇచ్చినట్లయిన ఆ తరువాత Co-operative Societyలో ఉన్న వారిని బయటికి పంపడం లేనివారిని కొత్తగా చేర్చుకోవడం, అందువల్ల ప్రస్తుతం భూములు సాగుచేసినా, సాగుచేసేవారికి భూములు దక్కకుండా ఉంటే ప్రమాదం ఉన్నది. కాబట్టి విడివిడిగా సభ్యులకే పట్టా ఇచ్చేదానికి ప్రభుత్వము పూనుకొంటుందా ?

THE HON. Sri D. SANJIVAYYA :—ఈ సొసైటీలకు పట్టాల ధకారయుక్తంలేదు. Lease మీదనే యిస్తున్నారు.

Sri B. SANKARIAH :—ఇద్దరు, ముగ్గురు మంత్రులకు సంబంధించిన ఒక విషయంలో జోక్యం కలుగజేసుకోవాలంటే మంత్రులందరు సంప్రదించుకొని చేస్తారని చెప్పారు. నూజెగుంటపాడు Field Co-operative Society కి ప్రభుత్వం Stay Order యిచ్చేటప్పుడు సహకార మంత్రిగారికి తెలుసునా? ఎందువల్ల యిచ్చారు?

THE HON. Sri D. SANJIVAYYA :—ప్రతిచిన్న administrative విషయానికి ఇద్దరు, ముగ్గురు మంత్రులు కూర్చొని చేయడం అనేది అసాధ్యం. ఏదో ఒక మంత్రి ఆ విషయంలో చర్య తీసుకొంటే, దానిని యితర మంత్రులకు తెలియపరుస్తారు.

SRI V. KURMAYYA :—Societies కు యిచ్చిన lease భూములను President గాని, పంచాయతిదార్లుగాని వారి మెంబర్లకు సక్రమంగా పంచిపెట్టడం లేదని complaints ఉన్నాయి. అటువంటి Specific complaints మంత్రిగారికి వస్తే చర్యతీసుకొంటారా?

THE HON. SRI D. SANJIVAYYA :—Specific complaints వస్తే తప్పకుండా చర్య తీసుకొంటాము.

*Location of Engineering College at Vijayawada.*

301—

*1149 Q—SRI A. KALESWARA RAO :—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether any representations were received from the public of Vijayavada that the new Engineering College should be located at Vijayavada, the centre of the Andhra State; and

(b) whether the Government propose to open a permanent Engineering College at Vijayavada?

THE HON. SRI B. GOPALA REDDI: —

(a) The answer is in the affirmative.

(b) No, Sir. There is no such proposal.

SRI A. KALESWARA RAO:—ఈ మధ్యన రెండవ ఇంజనీరింగు కాలేజి పెట్టేటప్పుడు, అది విశాఖపట్నంలో కాకుండా, యితర ఉన్నటువంటి

గుంటూరు, క్రిష్ణా జిల్లాలో, విజయవాడలో గాని, సీతానగరంలో గాని పెట్టవలసిందని రాయబారము వచ్చిందా?

THE HON. SRI B. GOPALA REDDI :—The answer is in the affirmative అని చెప్పాను.

MR. SPEAKER :—వచ్చింది. అయితే పెట్టడానికి నిశ్చయించలేదని చెప్పారు.

SRI A. KALESWARA RAO:—అది ఇప్పుడు కాకినాడకు ప్రక్కగా విశాఖపట్నం జిల్లాలో పెట్టారు. మధ్యగా ఉన్నటువంటి, చాలా పారిశ్రామికాభివృద్ధి చెందినటువంటి విజయవాడ - గుంటూరు ప్రాంతములో ఇంకొక Engineering College ను పెట్టడానికి ఆలోచిస్తుందా, లేకపోతే, విశాఖపట్నంలోనిది, వచ్చేసంవత్సరం అక్కడికి మార్చడానికి ఆలోచిస్తారా ?

THE HON. Sri B. GOPALA REDDI:—ఆ యూనివర్శిటీలో యిప్పుడే Technological Department వగైరా అంతా ఉన్నాయి గనుక అక్కడే ఈ సంవత్సరం Engineering Colllege పెట్టడానికి వీలుగా ఉంటుందని అంటున్నారు. ఇంకెప్పుడైన యింకొక Engineering కళాశాల పెట్టేటప్పుడు విజయవాడ విషయం కూడ ఆలోచిస్తాము.

SRI K.V.S. PADMANABHA RAJU:—ప్రస్తుతం విశాఖపట్నంలో స్థాపించినటువంటి Engineering College, అక్కడ ఆంధ్ర యూనివర్శిటీ ఉన్నది కాబట్టి, అక్కడే దీనిని స్థాపించడం చాలా మంచిది. కనుక దానిని shift చేయాలనే ఆలోచన లేకుండా అక్కడనే permanent గా ఉంచుతారా?

(No answer)

SRI T. JALAYYA :—అధ్యక్షా. Engineering College ని గుంటూరులో పెడితే, buildings వగైరా supply చేయడానికి సిద్ధంగా ఉన్నాము. అక్కడ పెట్టడానికి ప్రభుత్వంవారికి ఏమైనా ఉద్దేశం ఉన్నదా ?

THE HON. SRI B. GOPALA REDDI :—Law College పెడుతాము.

SRI R. NATHAMUNI REDDI :—అధ్యక్షా, తిరుపతిలో ఒక యూనివర్శిటీ ఉన్నది. Waltair basis పైననే, తిరుపతిలో కూడ Engineering college పెట్టడానికి యోచన ఉన్నదా?

THE HON. SRI B. GOPALA REDDI :—యూనివర్శిటీవారు అటువంటి proposals తో గవర్నమెంటు దగ్గరకువస్తే ఆలోచిస్తాము.

*Representation on the Central Flood Control Board.*

302 —

*861 Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether there is any representation from this State on the Central Flood Control Board ; and

(b) If answer to (a) is in the affirmative, who the representative is ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The answer is in the affiirmative.

(b) The Chairman of the State Flood Control Board or any Member of the State Flood Control Board that may be nominated by him.

Sri S. Vemayya :—Central Flood Control Board లో ఎవరెవ రున్నారు ?

THE HON. SRI. N. SANJEEVA REDDI.

(1) Union Minister for Planning.
(2) Union Minister for Finance.
(3) Union Minister for Railways and Transport.
(4) Deputy Chairman, Planning Commission.
(5) Minister in the Ministry of Natural Resources and Scientific Research.
(6) Chairman, Advisory Committee on Irrigation and Power Projects set up by the Planning Commission.
(7) One representative of each State Flood Control Board.
(8) Secretary, Ministry of Irrigation and Power.
(9) Chairman, Central water and Power Commission.

*Weavers' Co-operative Societies in Nellore district.*

303—

*636 Q.—SRI P. GOPALAKRISHNA REDDI :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state the number of Weavers' Co-operative Societies in Nellore district ?

THE HON. SRI K. VENKATA RAO :—

SRI P. GOPALAKRISHNA REDDI :—అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో weavers ఎక్కువగా వున్నారు కాబట్టి, యిప్పుడువున్న 72 సొసైటీలు చాలవు. అందువల్ల కొత్తగా సొసైటీలు నిర్మించటానికి ప్రభుత్వము పూనుకుంటుందా ?

THE HON SRI K. VENKATA RAO :—ఇప్పుడు వున్నటువంటి సొసైటీలే సరిగా పనిచేయడంలేదు. సరిగా పనిచేయటానికి ఎవరైనావస్తే, ప్రభుత్వము తప్పకుండా నిర్మిస్తారు.

SRI PRAGADA KOTAIAH :—అధ్యక్షా, West Africa లో ఒక దుకాణము పెట్టించవలసిందిగా weavers చాలాకాలంగా కోరుతున్నారు. దాన్ని గురించి ప్రభుత్వము ఏమైనా నిర్ణయముచేసిందా ?

THE HON. Sri K. VENKATA RAO :—ఈ ప్రశ్నకు దానికి ఏలాంటి సంబంధములేదు.

*Rebate to Co-operative Societies in Chittoor district*

304—

*786 Q.—SRI S. RANGANATHA MUDALIAR : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) the number of Co-operative Societies in Chittoor district that have claimed rebate, from the inception of Cess Fund Scheme and whether the claims of the societies were fully paid or are still pending payment ; and

(b) If any claims are pending, whether the Government will take immediate action to pay up the claims to encourage the sale of hand loom cloth ?

THE HON. SRI. K. VENKATA RAO :—

(a) The number of Co-operative Societies in Chittoor District that claimed rebate is 228. The claims of some of them are pending scrutiny.

1st August 1955]

(b) The Government have issued necessary instructions to complete the scrutiny quickly so that the claims may be settled soon.

* SRI S. RANGANATHA MUDALIAR: Can the Hon. Minister say the causes for the delay?

THE HON. SRI K. VENKATA RAO: The difficulty of the claims has to be settled.

SRI S. NARAYANAPPA:—ఈ సెస్సుఫండుక్రింద కేంద్రప్రభుత్వమువారు ప్రత్యేకంగా ఒక Joint Registrar post ను create చేశారు. దీన్ని రాష్ట్రప్రభుత్వముకూడా ఆమోదించింది. కనుక దాన్ని వెంటనే fill up చేసి, ఇకమీదటనైనా యీ పని చురుకుగా జరగటానికి ప్రభుత్వము ఏర్పాటు చేస్తుందా?

THE HON. SRI K. VENKATA RAO:—ప్రస్తుతము యిది అర్ధనారీశ్వరీ వుద్యోగము. సగము నాక్రింద, తక్కినసగము సంజీవయ్యగారిక్రింద వున్నది. కాబట్టి మేము యిద్దరముకూడా ఒకరినొకరు సంప్రదించుకొని పని జరగటానికి చూస్తాము.

Sri PRAGADA KOTAIAH:—అధ్యక్షా, ఈ rebate scheme యొక్క అవకాశాన్ని, పెట్టుబడి లేనందువల్ల చాలా సహకార సంఘాలు ఉపయోగించుకోలేకుండా వున్నవి. ఈ సహకార సంఘాలన్నీ కలసి పనిచేయటానికి కావలసిన పెట్టుబడిని సమీకరించి, rebate scheme వల్ల అన్నిసంఘాలకు ప్రయోజనము కలిగేటట్లుగా ప్రభుత్వము చూస్తుందా?

THE HON. SRI K. VENKATA RAO:—ఈ విషయమై ఢిల్లీలో బహుశా యీవేళకు చర్చిస్తూ ఉండిఉంటారు. కేంద్రప్రభుత్వమువారి జవాబు వచ్చిన తరువాత, మొత్తము అంతా కలిపి మనము ఉపయోగించుకుందాము.

*Transfer of certain area from Hyderabad State to Andhra State.*

305—

* 1155 Q.—SRI A. KALESWARA RAO: Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether Andhra Government propose to recommend to the Central Government to transfer the area belonging to

Hyderabad State between Jaggayyapeta and Munagala division to Jaggayapeta division ; and

(b) whether the Government propose to give in exchange some area either from Munagala division or from Nandigama taluk ?

THE HON. SRI B. GOPALA REDDI :—

(a) The answer is in the negative.

(b) Does not arise.

SRI A. KALESWARA RAO :—అధ్యక్షా, జగ్గయ్యపేటకు, మునగాలకు మధ్యనవున్న గ్రామాలు హైదరాబాదు ప్రభుత్వానికి చెందినవి కొన్ని వున్నవి. ఆ కారణముచేత, అక్కడ electricity ని అభివృద్ధి పరచటానికి, మునగాల అభివృద్ధిచేయుటానికి ఆ ప్రదేశములో శాంతిభద్రతలు లేకుండా అన్నిటికి యిబ్బందిగా వున్నదన్నసంగతి ప్రభుత్వానికి తెలియునా ?

THE HON. SRI B. GOPALA REDDI :—చాలాబాగా తెలియును.

Sri A. KALESWARA RAO :—తెలిస్తే, ఆ మధ్యప్రాంతాన్ని మన ఆంధ్రప్రభుత్వంవారు తీసుకొని, మునగాలకు పడమటనున్న భాగములో కొంతగాని లేక నందిగామ తాలూకాలో ఉత్తర భాగములోనున్న కొంత భాగముగాని, హైదరాబాదు ప్రభుత్వాని కిచ్చివేసే ఆలోచన ప్రభుత్వము యెందుకు చేయ రాదు ?

THE HON. SRI B. GOPALA REDDI :—ఈ విషయమై 1949 వ సంవత్సరములో ఒక conference జరిగింది. అప్పట్లో అనుకున్న విషయాన్నిబట్టి అసలు మునగాల పరగణాన్ని హైదరాబాదు ప్రభుత్వానికే యివ్వాలని అనుకున్నారు. మధ్యలోఉన్న territory ని మద్రాసు ఆంధ్రకు తీసుకొని పోవాలని కాదు. కాని ఆ విషయము అప్పట్లో ఏ నిర్ణయమునకు రాకుండా వాయిదా పడ్డది.

SRI A. KALESWARA RAO :—ఆ విధంగా కాకపోతే, మునగాల పరగణాన్ని యావత్తూకూడా హైదరాబాదువారికే ఎందుకు యిచ్చివేయకూడదు ?

THE HON SRI B. GOPALA REDDI :—పరిస్థితులు అనుకూలంగా లేవు కాబట్టి.

1st August 1955]

*Weavers' Societies in Chittoor district under Relief Scheme.*

306—

* 791 *Q.*—Sri S. RANGANATHA MUDALIAR : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state the number of Weavers' Societies in Chittoor district which worked under Relief Scheme and the loss incurred by them and which has been made good by the Government ?

The Hon. Sri K. VENKATA RAO :—Eleven Societies have worked the relief scheme of which eight only sustained business losses. The question of reimbursement of the losses incurred by them is under consideration of the Government.

Sri S. NARAYANAPPA :—రాష్ట్రము మొత్తముమీద చేనేత సహకారసంఘాలు Relieif Scheme క్రింద పనిచేసి చాలాభాగము బాకీలుపడి నష్టముపొందారు. ఆ నష్టమును మాఫీచేస్తూ వారికి వెంటనే యీ భారము తగ్గించటానికి ప్రభుత్వము చూస్తుందా ?

The :Hon. Sri K. VENKATA RAO :—ఈ వ్యవహారములో అనేక దొంగతనాలు misappropriations జరిగాయి. అందరికినీ ఒకే రకంగా మాఫీచేయడానికి వీలుండదు.

Sri B. SANKARAIAH :—ఈ relief scheme క్రింద కొన్నిటిని చేర్చుకోవడము, కొన్నిటిని చేర్చుకోకపోవడమనేది వుంటుందా? ఉంటే, యిక మీదట అన్ని సొసైటీలకు యీ స్కీముక్రింద relief యిస్తారా?

The Hon Sri K. VENKATA RAO :—అసలు relief scheme లేదు, ఏమీలేదు. ఎప్పటిమాటో, అది.

Sri S. NARAYANAPPA:—ఏవిధంగాను తంటాలు, తగాదాలులేని సొసైటీలకు వచ్చిన నష్టాన్నిఅయినా ప్రభుత్వము సక్రమంగా యోచించి, వారికి ఈ అప్పుబాధ లేకుండా చేస్తారా ?

The Hon. Sri K. VENKATA RAO :—అసలు ఈ స్కీము ప్రభుత్వము పెట్టడమంటే సొసైటీలకు యిచ్చిన డబ్బుఅంతా వారిని ఖర్చు పెట్టమని కాదు. ప్రభుత్వము యిచ్చిన అప్పుఅంతా ప్రభుత్వము తరువాత write off చేయటానికినీ కాదు. అసలు దీని వ్యవహారము యేమిటంటే, సొసైటీలకు బ్యాంకువారు

యిచ్చిన అప్పువిషయములో బ్యాంకువారికి తిరిగి అవి వసూలుకాకపోయి, నష్టమువస్తే అప్పుడు ప్రభుత్వము Bank వారికి ఆ నష్టాన్ని పూడ్చుతుందని అన్నాము. అంతే కాని, సొసైటీలు ఏదోవిధంగా లాభంచేసుకోటానికి ప్రభుత్వము వుద్దేశించి పెట్టింది కాదు, యీ స్కీము.

Sri PRAGADA KOTAIAH :—1950 సంవత్సరములో చేనేతబట్టల వ్యాపారంలో మాద్యంవచ్చినప్పుడు, వ్యాపారాన్ని నిర్వహించడములో నష్టమువస్తే, ఆ నష్టాన్ని ప్రభుత్వము భరిస్తుందనే పద్ధతిమీద యీ relief scheme అమలు జరిగింది. అటువంటి సొసైటీలకు relief యివ్వటానికి ప్రభుత్వానికి వచ్చిన చిక్కు ఏమిటి ? Misappropriation, defalcation వుంటే, అటువంటివారి విషయములో తగిన చర్య తీసుకోవచ్చును. అంతేకాని సరియైన పరిస్థితులలోవచ్చిన నష్టాన్ని యింతవరకు అంటే 1950 నుంచి యింత వరకు యివ్వకుండా వుండడానికి కారణము ఏమిటి ?

THE HON. Sri K. VENKATA RAO:—నష్టములంటానికి, అంటే, కొన్ని బట్టలు పోయినవి అనుకోండి. అటువంటి నష్టానికి ఏమి జవాబు చెబుతారో నాకు అర్థం కావడంలేదు.

Sri V. VISWESWARA RAO :—దొంగతనాలవల్ల misappropriations వల్ల నష్టంవచ్చిందని మంత్రిగారు అంటున్నారు. అది పెద్దమనుష్యులే చేశారని నేను అంటున్నాను అనుకోండి. అటువంటప్పుడు దొంగతనాలు, misappropriation చేసినవారిమీద ఏదైనా చర్యతీసుకుంటారా. అవన్నీ విచారించి చర్యతీసుకొన్న తరువాత, వారందరికీ వెంటనే relief కలుగజేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO:—ఏదో మాట అన్నాము గనుక relief యివ్వడము ఎలాగో తప్పదు. కాని అది న్యాయముగా వచ్చిన నష్టమా లేక మరి యింకొక విధంగా జరిగిన నష్టమా అనేది విచారించి చేస్తాము.

SRI S. NARAYANAPPA:—Relief scheme అమలుపరచిన సొసైటీలకు వచ్చినష్టాన్ని ప్రభుత్వము భరిస్తుందని హామీ యిచ్చారు. ఆ హామీ ప్రకారము ప్రభుత్వము పునరాలోచించి, ప్రభుత్వము relief యివ్వటానికి తగిన చర్య తీసుకుంటుందా ?

THE HON SRI K. VENKATA RAO :—Relief యిస్తామని చెప్పిన మాట నిజం. వారికి నష్టమువచ్చినట్లైతే, సహాయము చేయడానికి ప్రభుత్వము సిద్ధంగా వున్నది. కాని మామూలు వ్యవహారములో ఏ లోపాలు లేకుండా వుండి

నష్టమువస్తే తప్ప, యితర కారణములు ఏవైనా వుంటే అవిమాత్రము విచారించి యివ్వటానికి వీలు అవుతుంది. అలా విచారించటములోనే ఆలస్యము జరుగుచున్నది. అంతకంటే తేడా యేమీ లేదు.

MR. SPEAKER : Question hour is over. We have got two Demands for to-day ; and so, each Demand will get only two hours, because we have to close the debate at five.

SRI P. SUNDARYYA : No, at 5–30 p.m.

MR. SPEAKER : No, the rule is that the guillotine should be applied at five of the clock.

THE HON. SRI B. GOPALA REDDI : We will meet at 2–40 p.m. after lunch instead of as usual at 3 p.m.

MR. SPEAKER : Yes. So we shall have two Demands to-day. Now, the Hon. Minister for Prohibition will move his Demand.

[*Note :—An asterisk *at the commencement of a speech indicates revision by the Member.*]

12.00 noon.

## II BUDGET FOR 1955-56.

## VOTING OF DEMANDS FOR GRANTS—(contd.)

## DEMAND II—STATE EXCISE DUTIES.

THE Hon. Sri A. B. NAGESWARA RAO :—Mr. Speaker, Sir, I beg to move :

"That Government be granted a sum not exceeding Rs. 37,35,000 under Demand No. II—State Excise Duties."

In doing so I wish to place the following facts for the information of Hon. Members. First, under Superintendence a sum of Rs. 1,46,400 is required. This relates to the expenditure towards the pay and allowances of the Excise and Prohibition for Superintendence, viz., Members of the Board of Revenue, Deputy Commissioner, Assistant Commissioners and their establishments. Under District Executive Establishment is required a sum of Rs. 35,24,900. This relates to the expenditure towards the pay and allowances of the Executive

Staff both in the districts and the Scheduled areas. Then comes distilleries, for which a sum of Rs. 34,000 is required. This relates to the expenditure towards the staff for supervising the distilleries in Tummapala (Visakhapatnam district) Samalkot (East Godavari district) and Vuyyur (Krishna District). Then, under cost of opium supplied to State Excise Department, a sum of Rs. 19,500 is provided. This represents the cost of opium supplied to the State Excise Department. Opium is supplied to holders of licences for the manufacture of recognised medicinal preparations and to addicts on medical grounds. The Government have also authorised the Tahsildars of Agency Taluks to permit enhancement of opium quota and to renew opium permits each year to the Agency addicts on production of medical certificates from Government medical officers working in the Agency areas. The supply of opium to the public is made from the taluk offices and the supply to the taluk offices is made from Ghazipur. Then under 'Compensations' a sum of Rs. 10,000 is provided. This is required, for the reciprocal system of levy of duty enabled free imports of culinary essences. Under this system, duty is collected by the exporting State authorities and credited to the revenues of the importing State. Then comes the head, Charges in England. A sum of Rs. 200 is provided. This represents the contribution to International Bureau against Alcoholism.

In our Andhra State the problem regarding Prohibition has come to the forefront. Divergent views, both for and against, have very often been heard. Specially, people who are against Prohibition are always openly declaring that this Act practically ceased to exist, due to the fact that the provisions of the said Act have been more often defied and practically the respect for the law in this regard which ought to be shown, is not to be found anywhere, People of the other frame of mind declare that due to the introduction of this social ameliorative measure, the general status in the society, where

there were formerly a good number of addicts, has been much improved, and therefore, to be more successful, the Government should take stringent measures to enforce the same. But, whatever may be, all agree to the fact that Prohibition is a good measure of vital necessity for the uplift of the humanity in the society. Prohibition is certainly a means to attain improved nutrition, improved standards of living and improved health. There cannot be any opposition to this fact from any side of the House. Therefore, it is incorporated in the directive principles of our Constitution itself as the ultimate goal of India to have Prohibition throughout the country early. It is not only in our State, there is total Prohibition but also in force totally in the Madras State and parts of Mysore who are our neighbours.

Having complete faith in this ameliorative measure, the Congress Party of the composite State, with the blessings of Mahatma Gandhi in 1937, after it came into power with the support of the people, introduced this beneficial measure as an experiment first in Salem district. Encouraged by its success, it was introduced on the 1st October 1938 in Cuddapah and Chittoor districts. About the end of 1940, the Congress Ministries then in power resigned from the State Governments throught India due to the differences of opinion between the rulers and the ruled.

Subsequently the Advisers' regime came into existence. Though this Act was amended in 1942 making provision for its stricter enforcement through the enhancement of imprisonment, and fine, yet it has become a dead Act as there was not the required enthusiasm amongst the rulers and also not much co-operation from the public. In such a situation, Prohibition was given a final go-bye by the then Government from the 1st January 1944. In 1946, after the Congress was again in its seat of power, Prohibition was again reintroduced and gradually extended throughout the State with the exception of the agency areas, where the Madras Abkari Act is still in

force. In the agency areas, fermented liquor may be drunk by addicts but no liquor or drug shops are allowed to be run.

With the introduction of Prohibition, the Madras Abkari Act of 1886 ceased to be in force. In the Prohibition areas the possession of and transactions in liquor and intoxicating drugs have been prohibited by the Madras Prohibition Act. 1937, Licences and Authorities are however issued for the possession and use of liquor and intoxicating drugs for *bona-fide* medicinal, scientific, industrial and religious purposes.

In order to consider the problem comprehensively, the Government appointed in January 1954, a committee under the chairmanship of Sri S. V. Ramamurthi, I.C.S. to review the working of the scheme of Prohibition and to examine the question of advisability or otherwise of the continuance of Prohibition, and to make its recommendations in regard thereto. The committee had submitted its report in the third week of February 1954 after enquiry. The Committee held the view that in the place of Prohibition a new excise policy should be followed in which the sole objective is minimum consumption, revenue being incidental. They have also held that it was not unconstitutional for Andhra to recede along the line of approach to the ultimate goal of Prohibition which had been tried and found wanting and adopt instead an alternative line of approach. The Committee accordingly made some recommendations.

The Andhra Legislative Assembly in its Waltair session in May 1954 recommended that these recommendations of the Ramamurthi Committee should be implemented forthwith. The Government did not pass any orders on those recommendations, though the previous Cabinet met on several occasions to consider the question. For failure to implement the Ramamurthi Committee's recommendations as directed by the Assembly, the Assembly in its November session voted the previous Ministry out of office. The previous Ministry just

on the eve of its going out of office considered the question at the Cabinet meeting held on 13th November 1954 and decided as follows :—

(1) to cancel the requirement of production of medical certificates for foreign liquor permits ;

(2) to permit Panchayat Boards wherever they are ready to organise the tapping of sweet toddy and its conversion into jaggery or sugar ;

(3) to finance and extend the scheme propounded by Sri Venkataiah, M.L.A. ;

(4) to allow village co-operative societies to take over the tapping of palms and date palms for conversion of sweet toddy into jaggery or sugar ; and

(5) to abolish the Prohibition staff and hand over the enforcement to the normal Police.

The decisions were examined in consultation with the Heads of Departments during the Governor's rule, but the Governor left these questions for decision by the present Ministry. The present Ministry examined the whole question and on the advice of a Cabinet Sub-Committee, issued orders in G.O. Ms. No. 1466, Revenue, dated 30th June 1955 and G.O. Ms. No. 1557, Revenue, dated 11th July 1955 on the revised Prohibition policy of the Government. I shall describe them shortly. So from the foregoing part of my speech it is evident that the Government have considered the recommendations of the Ramamurthy Committee, before arriving at the revised Prohibition policy.

It may be mentioned in this connection that the Planning Commission of the Government of India have constituted a Prohibition Enquiry Committee with a view to achieve a better enforcement of Prohibition on a countrywide basis. The Committee issued a questionnaire to all State Governments and this Government also answered the questionnaire. The

SRI A. B. Nageswara Rao] [1st August 1955

Committee will shortly submit its report to the Government of India which is expected to evolve a common Prohibition policy on a countrywide basis.

As part of the revised Prohibition policy of this Government it has been ordered by the Government recently that the existing procedure for the grant of foreign liquor permits may be continued subject to the following modifications :

(a) No Indian National below thirty years of age shall be granted a permit for foreign liquor.

(b) Applicants for foreign liquor permits may produce medical certificates from Civil Assistant Surgeons instead of from District Medical Officers ;

(c) In the case of applications for renewals of permits every year, no medical certificate will be required for the first two renewals, that is, where a person has, on the basis of a medical certificate, obtained a foreign liquor permit, he will be required to produce, the next medical certificate only at the end of every two alternative years, in case he seeks to renew the permit.

(d) The Board of Revenue (Excise) has been empowered to grant renewals of permits in the case of Indian Nationals. Initial licensing will continue to be done by the Government.

(e) Collectors have been empowered to grant temporary permits to *bona fide* tourists, foreign as well as Indian, for a period not exceeding thirty days at a time.

(f) The existing rates of permit fees have been increased by fifty per cent.

*Opium*:—On the recommendation of the Madras Prohibition Enquiry Committee 1948, a progressive reduction of quota by 20 per cent every year to opium addicts has been effected from 1—10—1949. Numerous representations were received by Government for reconsidering the policy of completely

stopping the issue of opium to addicts after 5 years, i.e., on 1—10—1952. The Government thereupon ordered in G.O. Ms. No. 33, Revenue, dated 13—1—1954, the opium quotas as on 1—10—1952 should be allowed to old addicts on the strength of medical certificates from Civil Assistant Surgeons. As the insistance of medical certificates in the case of old addicts to opium, for renewing their permits, was found to be difficult and expensive, the Government ordered in G.O. Ms. No. 1592, Revenue, dated 23—8—1954, that the system of requiring opium addicts to produce medical certificates for renewal of their opium permits be dispensed with. But application from fresh addicts or for enhancement, of quotas to old addicts, should however be continued to be supported by certificates from District Medical Officers. On a further representation received by the Government, it has recently been decided that, in future addicts may produce medical certificates from Civil Assistant Surgeons instead of from District Medical Officers in support of their applications for fresh permits or enhancement of opium quota. As regards the supply of opium to addicts in Agency areas of Visakhapatnam, Srikakulam, East Godavari and West Godavari districts, the Government have authorised the Tahsildars of Agency Taluks to permit enhancement of opium quota and to renew opium permits each year to the Agency addicts, on production of medical certificates from Government Medical Officers working in the Agency areas.

*Neera* :—With a view to rehabilitate the ex-tappers thrown out of employment as a result of Prohibition, Co-operative Societies were formed in the following centres for tapping neera, for sale as beverage or manufacture of palm jaggery :—

1. Sompeta taluk of Srikakulam District.
2. Visakhapatnam taluk of Visakhapatnam District.
3. Kakinada taluk of East Godavari District.
4. Narasapur Taluk of West Godavari District.

5. Vijayawada taluk of Krishna District.
6. Nuzvid taluk of Krishna District.
7. Jaggayyapeta constituency in Krishna District.
8. Sundupalli village of Cuddapah District.

But as working of these societies was found to be unsatisfactory, it was ordered that no new societies should be formed. Several representations have been received from Ex-tappers' Associations urging the Government to provide adequate employment to them and the Government have recently ordered the undertaking of a random sample survey to assess the extent of unemployment among the ex-tappers. As it may take some time before the results of the survey are available and suitable action taken thereon, the Government have ordered that even while the survey is in progress, ameliorative measures should be undertaken for the benefit of ex-tappers. They have accordingly passed the following orders :

a) The ban previously imposed on the formation of new Co-operative Societies for tapping neera for sale as beverage or manufacture of palm jaggery (because of certain abuses on the part of the societies) be lifted, but that any societies which may be found to have abused the concession of neera tapping be superseded.

(b) New neera and palm gur manufacturing societies not exceeding 50 in number will be allowed to be formed during the financial year 1955—56.

(c) One neera society will be managed by Government at their own cost, as an experimental measure, in order to study the economics of its working.

(d) Societies which were cancelled in connection with the ex-tappers' satyagraha undertaken in 1954 will be revived.

The Registrar of Co-operative Societies has been asked to take action in respect of the above items except item (c)

and to report to Government the action taken by him. As regards item (c), he has been asked to submit necessary proposals for implementation of the scheme. They are awaited.

*Administrative Machinery.* The former Excise Department, reconstituted into a Prohibition Department is in charge of the enforcement of Prohibition in eight districts, viz., Visakhapatnam, Srikakulam, East Godavari, West Godavari, Krishna, Anantapur, Kurnool and Cuddapah. The Commissioner of Prohibition who is a member of the Board of Revenue is the administrative head in these districts. He is assisted by a Deputy Commissioner. A District Prohibition Officer is in charge of each of these districts. The District Prohibition Officers are assisted by Deputy Prohibition Officers, Assistant Prohibition Officers, Sub-Inspectors of Prohibition, Petty Officers and Guards.

The Police Department is in charge of the enforcement of Prohibition in the districts of Chittoor, Guntur and Nellore. The District Superintendents of Police of these districts are in charge of the enforcement work. To assist them, there are Deputy Superintendents of Police, Inspectors of Police, Sub-Inspectors of Police, Head Constables and Constables. The Inspector-General of Police is the administrative head. The Government have recently ordered that the work of enforcement of Prohibition in the eight districts which are now in charge of the Excise and Prohibition Department, be transferred to the Police Department and that the change-over be completed by the end of December, 1955. The Inspector-General of Police and the Commissioner of Excise have been asked to work out together details for implementation of these orders and submit detailed proposals for the approval of Government. The Inspector-General of Police has asked for special staff to work out these details. The staff is being sanctioned by Home Department. Detailed proposals, regarding the absorption of Prohibition staff in the Police Department will be examined on receipt, so that the change-over may be completed by the end of December, 1955, as ordered.

Persuasive method of enforcement should also be adopted along with the penal one. We should not depend entirely in the present generation on the strengh of the stick. Co-operation of the non-officials has also to be sought. After the Government introduced Prohibition statutorily, private temperance organisations have become inactive. It may be necessary to stir up propaganda and educate the addicts. Separate district advisory councils for Prohibition are not attractive. The Madras Prohibition Act lays down that all officers of the Government, Municipalities, Local Bodies, etc., are to assist in the enforcement of Prohibition. Instead of multifarious committees in the district, this organisation may function better. Difficulties may be expressed by the different departmental officers and co-ordinated efforts organised by the District Collector. When the officers of other departments visit a village and do not take any interest in the offences committed, the offenders get emboldened and gain an idea that they will be tackled only by one class of officers, the rest of the Governmental machinery being reticent. This attitude of being indifferent even among officials is detrimental to developing civil conscience.

Our Welfare State has been subsidizing several social service organisations. A Central Social Service Board attached to the Planning Commission has also been constituted for the country. My appeal is that all these organisations may be requested to evince interest in Prohibition also and make enquiries during their tours even if they cannot do more and communicate their observations to the Collector of the District and the officers concerned.

Prohibition is a great cause. A few other countries might have failed to enforce. But their example should not deter us. In our country public opinion is in favour of enforcement of Prohibition. And it has been strengthened by the direction of Mahatmaji, a rare acquisition to our country. It is the aim of Government to enforce it with a determination. It has been the ambition of Government to make

Prohibition a success. In the end, Sir, I request hon. Members of the House, brushing aside all their former prejudices, to express their dispassionate views on this burning topic which should be helpful in its enforcement and consequent success. In the end, I request hon. Members of this House to withdraw all their cut motions and grant the Demand unanimously. Thank you, Sir.

SRI P. RAMACHARLU :—అధ్యక్షా ! మంత్రులకు చాలా పెద్ద ఉపన్యాసాలు చేయడము అలవాటుగా ఉన్నది. వారు గబాగబా చదువుటవల్ల మాకు follow కావడానికి వీలులేకుండా ఉన్నది. మేము ఏకసంతగ్రాహులము కాము. ఇదివరకు కొంత type చేసి question time లో యిచ్చేవారు. దానిని చదువుకోడానికికూడా time లేకుండా ఉండేది. అందువల్ల మంత్రులుఏర్పాటుచేసిన policy కి మా ఉపన్యాసాలకు జతపడకుండా ఉన్నది. కాబట్టి ముందుగా అచ్చువేసో లేక type చేసో రెండురోజులు ముందరఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

THE HON SRI A. B. NAGESWARA RAO :—ఇక తప్పకుండా వచ్చే బడ్జెటునుంచి ఆ పద్ధతిలోనే చేస్తాము.

MR. SPEAKER : Motion moved :

"That Government be granted a sum not exceeding Rs. 37,35,000 under Demand II—State Excise Duties."

Now we come to cut motions.

344—

(424) SRI P. SUNDARAYYA :—Sir, I move :

To reduce the allotment of Rs. 37,35,000
for Excise Duties by ... Rs. 100

(మధ్యపాన నిషేధ చట్టము వలన గీతపనివారికి పనిపోవడము, ప్రభుత్వమునకు ఆదాయము పోవడమేగాక దొంగసారాయిత్రాగడము ఎక్కువయి ప్రజలఆరోగ్యము మరింత పాడవుతూ ఉండడమే గాక ప్రభుత్వానికి అదనంగా ఖర్చు అవుతున్నందున)

347—

(32) SRI S. RANGANATHA MUDALIAR : Sir, I move :

To reduce the allotment of Rs. 37,35,000
for State Excise Duties by ... Rs. 100

(To discuss the Prohibition policy of the State).

348—

(48) SRI M. NAGI REDDI : Sir I move :

To reduce the allotment of Rs. 37,35,000
for State Excise Duties by ... Rs. 100

(మద్యనిషేధం అమలుపరచు విధానం గురించి చర్చించుటకు.)

349—

(63) SRI P. NARASIMHAPPA RAO : Sir, I move :

To reduce the allotment of Rs. 37,35,000
for Excise Duties by ... Rs. 100

(To discuss the policy of Government in relation to opium.)

352—

(257) SRI PILLALAMARRI VENKATESWARLU : Sir, I move :

To reduce the allotment of Rs. 37,35,000
for State Excise Duties by ... Rs. 100

(To implement Ramamurthy Committee recommendations pending which to liberalise rules to issue licences for tapping sweet toddy).

354—

(260) SRI VAVILALA GOPALAKRISHNAYYA : Sir, I move :

To reduce the allotment of Rs. 37,35,000
for Excise Duties by ... Rs. 100

(To impress upon the Government—to show sufficient employment to the ex-toddy tapper.)

1st August 1955]

356—

(376) SRI S. VEMAYYA : Sir, I move :

To reduce the allotment of Rs. 37,35,000 for Excise Duties by ... Rs. 100

(గీత కార్మికుల నిరుద్యోగ నివారణోపాయము ప్రభుత్వం తేలేనందుకు.)

Mr. SPEAKER : The cut motions as well as the Demand are before the House.

The discussion on this Demand will continue upto 1-30 p.m. and the Hon. Minister will reply at 2-30 p.m. There are as many as 20 to 30 members desiring to speak on this Demand. So, Sri Pillalamarri Venkateswarlu will take ten minutes.

SRI PILLALAMARRI VENKATESWARLU : I will take 15 minutes and I will try to be brief.

అధ్యక్షా, ఈ Demand ఎంతో ముఖ్యమైనటువంటి Demand. ప్రభుత్వ విధానాలకు సంబంధించిన Demand. మొన్న మొన్నటివరకూ కూడా ఈనాడు మంత్రులుగా వున్నటువంటి వాళ్ళలోనే అభిప్రాయబేధాలుగా వున్నటువంటి Demand చర్చకువచ్చిన సందర్భంలో అంతాకూడా ఒక్క Prohibition Minister గారికి వదిలిపెట్టి మిగిలిన మంత్రులు అగపడకుండా పోవడం కొంత సభ్యులకు అసంతృప్తిని కలిగిస్తుందని మీకు విన్నవించుకుంటున్నాను. మిగిలిన మంత్రులుకూడా వుంటే మధ్య మధ్య చెప్పడానికి అవకాశం వుండేది. మీకు చెప్తుంటే note చేసుకుంటారు. తరువాత చూస్తాం అనేటటువంటి విధంగా అసెంబ్లీ వదలిపెట్టారు. వచ్చినటువంటి మార్పులలో మంత్రులకు autonomy వచ్చేసింది, వస్తే అదికూడా అభివృద్ధిక్రింద జమకట్టుకోవచ్చు. ఇక దీనివిషయమై వచ్చినప్పుడు మంత్రిగారు చదివిన statement follow కాలేక పోయినాము. ఇప్పటివరకు అవలంబించిన విధానాలనుబట్టి ఊహించడం కష్టంకాదు. ఏమైనప్పటికి కూడా ప్రధానంగా యీనాడు నేను చర్చించదలచుకొన్నది రామమూర్తి కమిటీ సిఫార్సుల గురించి, ఈ సమస్యమీదనే ఏవిధంగా శాసనసభ రామమూర్తి కమిటీ సిఫార్సులను వెంటనే అమలుపరచ తీర్మానం చేసినది, దానిని అమలుపరచ నందుకు

Voting of Demands for grants (Contd.)

Demand II—State Excise Duties.

Sri Pillalamarri Venkateswarlu] [1st August 1955

గాను ఆనాడున్న మంత్రివర్గం పడిపోవడం జరిగిందో, యిదివరలో, ఆ విషయం అందరికి తెలుసు. ఐతే మొన్న సుబ్బారావుగారు ప్రశ్నోత్తరముల సమయంలో ఒక విషయం తీసుకునివచ్చి చెప్పారు. Prohibition గురించి ప్రభుత్వ విధానాన్ని, కాంగ్రెసుపార్టీ విధానాన్ని యావత్ప్రజానీకం ఆంధ్రదేశంలో ఆమోదించింది. అందువల్ల ఖచ్చితంగా prohibition అమలు జరిపి తీరాలి అనేటటువంటి విధంగా ఉపప్రశ్నల సందర్భంలో తెలియజేశారు. కాని, ఒకవిషయాన్ని వారు మరచి పోయారు. వెనుకటి మంత్రివర్గముమీద యీ సమస్యపైననే ఎవరైతే విశ్వాసరాహిత్య తీర్మానం move చేసిన ఆ లచ్చన్నగారే united congress front లో చేరి గెలిచారు. వారు అప్పుడు చెప్పినదేమిటంటే ఈ సమస్యపైన వారి అభిప్రాయాలు మారలేదని. అందుచేత యీ అభిప్రాయం - ప్రజలు prohibition ను ఆమోదించారనే అభిప్రాయ పొరపాటని విన్నవించుకొంటున్నాను. అంతేకాదు, రామమూర్తి కమిటీ రిపోర్టు మామూలు సభ్యులు యిచ్చినటువంటి రిపోర్టుకాదు. ఒక హైకోర్టుజడ్జీ, పూర్వం Chief Secretary గా ఉండిన రామమూర్తిగారు, రంగనాథం గారు అనేటటువంటివారు నిష్పాక్షిక విచారణచేసి యిచ్చినటువంటి రిపోర్టు అది. వారుచేసిన enquiry కి సమాధానం పంపించినటువంటివారు కేవలం కమ్యూనిస్టులు కాదు. వారు చాలా కొద్దిమంది. కాంగ్రెసువారు అనేకమంది సమాధానాలు పంపించారు. గత అసెంబ్లీ సభ్యురాలు శ్రీమతి కోటమ్మ రెడ్డిగారు categorical గా సమాధానం వ్రాశారు. నేటి శాసనసభ్యులు చల్లపల్లి రాజాగారు prohibition enquiry కి సమాధానం వ్రాయడం జరిగింది. అదేవిధంగా అనేకమంది సభ్యులు సమాధానం వ్రాశారు. భీమవరం Municipal Council వీ యితర political parties లేనటువంటి Council. Ramamurthi కమిటీసిపార్సులు అమలుచేయాలని తీర్మానంచేయడం జరిగింది. ఈ విధంగా అనేకమంది కాంగ్రెసువాళ్లు prohibition fail అయిపోయిందన్నారు. నిరుపయోగంగా వున్నది రద్దుచేయాలని వ్రాయడం జరిగింది. Director of Madical Services నుండి వచ్చినటువంటి సమాధానంలో కూడా యిది నిరుపయోగం అని వ్రాయడం జరిగింది. అనేకమంది పోలీసు ఉద్యోగులు యిది నిరుపయోగమని, ఖచ్చితంగా అమలుజరపడం అసంభవమనేటటువంటి విధంగా ఒక ఖచ్చితమైన సమాధానం యిచ్చారు. ఈ సమాధానా లన్నిటినీ దృష్టిలో పెట్టుకుని రామమూర్తి కమిటీ ఆనాడు prohibition ను తప్పకుండా scrap చేయాలని సిపార్సులు చేయడం జరిగింది. అంతేకాదు, ఈ ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు వెనుకటి రోజులలో ఉపన్యాసంలో వెల్లడించిన అభిప్రాయం మీ దృష్టిలోనికి తీసుకు రాదలచుకున్నాను. గోపాలరెడ్డిగారు ప్రతినిముషము, ప్రతి సంవత్సరము తమ అభిప్రాయాలను అంత తేలికగా మార్చుకుంటూ రను

కోడంలేదు. వారి అభిప్రాయాలను గౌరవించి విలువ యిచ్చినట్లయితే ప్రొహిబిషను మీద కాంగ్రెసు అవలంభించే విధానంమీద వారిఅభిప్రాయాలను - అట్టే time తీసుకోకుండా వారి ఉపన్యాసంలోని కొన్ని భాగాలను మీకు తెలియజేస్తున్నాను. గోపాల రెడ్డిగారు 1952—53 Budget సమావేశంలో మాట్లాడుతూ,

"I do not know whether I would be wrong if I suggest a small referendum in certain areas or taluks, i.e., 2 Telugu, 2 Tamil and 1 in the West Coast, whether the people want continuance, modification or repeal of the Prohibition Act."

తరువాత ఇంకా ఇలా చెప్పారు.

"I am looking at it from that angle and not merely from the financial point of view."

(At this state, Mr. Deputy Speaker occupied the Chair)

Whether this Prohibition can be enforced successfully or not అనేది అనుమానం కలుగుతున్నది. ఇది నిరుపయోగం అని చెప్పి చెప్పడానికి యిష్టంలేక దీనిమీద referendum తీసుకోవాలని చెప్పారు. ఈనాడు యీ మంత్రివర్గం ముందు యీ విషయం తీసుకువచ్చి చెబుతున్నాను. ఎందువల్లనంటే మీకు ఖచ్చితంగా ప్రజాభిప్రాయం తెలిసినది అనుకోవడం పొరబాటు. Prohibition విషయంలో మిగతా అన్నిటిలో మిమ్మలను బలపరచే మీ పత్రికలను చూడండి. పత్రికలన్నికూడా రామమూర్తికమిటీ సిఫార్సులను బలపరుస్తూ editorials వ్రాసినవన్న విషయం మరచిపోకూడదు. అలాంటప్పుడు ప్రజలు అనేక కారణాలవల్ల మిమ్మలను ఎన్నుకొన్నారు. కాని దీనిమీదనే గెలిచాం అని చెప్పడం సరియైనదికాదు. అందువల్ల యీ prohibition అమలుజరపాలని నిర్ణయం వచ్చినట్లయితే తప్పనిసరిగా గోపాలరెడ్డిగారు సూచించినట్టివిధంగా ఆంధ్రదేశం మొత్తం మీద ఏ జిల్లాలో ఐనాసరే referendum తీసుకుని ఆ అభిప్రాయంప్రకారం అమలు పరిచినట్లయితే అభ్యంతరం లేదని విన్నవిస్తున్నాను. ప్రధానవిషయం యేమిటంటే, అనేకమంది జీవనభృతి సంపాదించలేని నిరుద్యోగులున్నారు. వారు తిండిలేక అల్లాడిపోతున్నారు. ఇటువంటి పరిస్థితులలో దీనినింకా కొనసాగించడం మంచిది కాదు. Prohibition విఫలమయిపోయిందని ప్రభుత్వ report లో వున్నది. Police

Voting of Demands for Grants (Contd.)

Demand II—State Excise Duties.

Sri Pillalamarri Venkateswarlu] [1st August 1955

వారి క్రింద అమలుజరిపే గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, విశాఖపట్నం జిల్లాలలో illicit direction జరిగిన కేసుల వివరాలు ఈవిధంగా ఉన్నది :—

| | |
|---|---|
| చిత్తూరు | 1052 |
| గుంటూరు | 622 |
| నెల్లూరు | 520 |
| విశాఖపట్నం | 674 |

అందువల్ల పోలీసువారు అమలుజరిపే జిల్లాలలోకూడా యింత ఎక్కువగా ఈ కేసులు వున్నాయంటే మిగిలిన చోట్లలో యింకా ఎన్ని ఎక్కువవుంటాయో ఆలోచించండి. ఈ Prohibition Police కు యిచ్చినట్లయితే అమలు జరుగుతుందనుకోవడం పొరపాటు. ఈ Prohibition ప్రజల సహకారంలేనిదే ఏపరిస్థితులలోనూ అమలు జరపడం అసంభవం అని ఋజువై పోయింది. దీనికోసం డబ్బు ఖర్చుపెట్టాం అంటే డబ్బు లేనటువంటి యీరోజులలో దుర్వినియోగం చేయడమే. ఇది జయప్రదంగా అమలు జరిగించనుకోడం పొరపాటు. ఎంత నిర్బంధవిధానం పెట్టినా, జైళ్లకు పంపించినా యిలాంటి సంస్కరణలు అమలుపరచడం అసంభవం అనే విషయాన్ని ప్రభుత్వం జ్ఞాపకముంచుకోవాలని నేను మనవిచేస్తున్నాను. అంతేకాదు. ఈనాడు చూచుకున్నట్లయితే Prohibition అమలు జరపడానికి సుమారు 50 లక్షలు ఖర్చుపెడుతున్నారు. 50 లక్షలరూపాయల డబ్బు యీనాడు ప్రభుత్వం Prohibition ను అమలు పరచడానికి ఖర్చుపెట్టాల్సివస్తున్నది. ఆదాయం సుమారు 5 కోట్లపైచిలుకు పోగొట్టుకున్నాం. ఈ ఆదాయం ముఖ్యమైనదేకాదా అంటే ముఖ్యమైనటువంటిదేనని చెప్పాల్సివస్తుంది. అనేక విషయాలలో ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పడిపోవడమేకాకుండా 50 లక్షలరూపాయలు అదనంగా ఖర్చుపెట్టాల్సినదని మరిచిపోకూడదు.

ఇంత ఖర్చుపెట్టినప్పటికీకూడా ఎక్కడా ఖచ్చితముగా అమలు జరుపడములేదు. అటువంటప్పుడు ఈ Prohibition మీద యింకా ఎక్కువడబ్బు ఖర్చుపెట్టడము పొరపాటు ఔతుందని నేను జ్ఞాపకముచేస్తున్నాను. ఇది ఏదో ఒక్క కమ్యూనిస్టుపార్టీ మాత్రమే చెప్పింది కాదు. మీలో అనేక కాంగ్రెస్ శాసన సభ్యులుకూడా ఈ ప్రొహిబిషన్ విఫలమైందనే విషయాన్ని సూచించారు. ఐనప్పటికి కూడా మేము గాంధీగారి సిద్ధాంతాలను తీసుకొచ్చి యీ రోజున అమలు పరచడానికి ప్రయత్నము చేస్తున్నామన్నారు. ఒక్క విషయము చెప్పుతున్నాను. గాంధీగారి సిద్ధాంతాలను

అగౌరవ పరుచాల నేదికా నేకాదు. నా అనుభవాన్నిబట్టి చెప్పుతున్నాను. 5 సంవత్సరాలు, 10 సంవత్సరాలు ఎంతో కాలము అమలుపరచడానికి ప్రయత్నించాము. అనేక విధాల ప్రయత్నించాము. ఐనప్పటికి మనవల్లసాధ్యముకాలేదు. అలాంటప్పుడు దానిని గురించి కొంత వ్యవధి తీసికొని ప్రజలయొక్క ఆర్థిక పరిస్థితులు బాగుచేసి వారి మనస్తత్వము మార్చే ప్రయత్నము చేయాలి. ఇవి యెందువల్ల మార్చకూడదనే విషయము మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. గాంధీగారు అనేక విషయాలు చెప్పారు. 1936 సంవత్సరములోనే పెద్ద పెద్ద భూస్వాముల భూములను లాగుకొని వ్యవసాయ కూలీలకు బీద ప్రజానీకానికి పంచాలని ఆ నాడు అనేక విధాలుగా గాంధిగారు చెప్పారు. ఇప్పటివరకూ మీరు దానిని ఆచరణలోనికి పెట్టడానికి పూనుకోలేదు సరి కదా! ఈ ఒక్కవిషయాన్ని మాత్రము దీసికొని దానిమీదనే మొండిపట్టుపట్టడం మాత్రము సరికాదని మీకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఏదైతే మనకు అత్యవసరమో, ఏదైతే మనకు క్షేమకరమో దానిని తీసుకుంటే బాగుంటుంది. భూమి కనుక వ్యవసాయ కూలీలకు పేద ప్రజలకు పంచివుంటే బహుశా యీ prohibition కొంతవరకైనా జయప్రదముగా జరిపివుండేవాండ్లమేమో. అదికూడా చేయకుండా దానిని పట్టుకునే మేము వ్రేలాడుతాము అని false sense of prestige తో మీరు బాధపడుతూ దానిని కొనసాగించడానికి ప్రయత్నము చేస్తున్నారు అని మాత్రము మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. నేను మీకు విజ్ఞప్తిచేసేది ఒక్కటే. కొంత అవకాశమివ్వండి. ఈ నాడుండే prohibition రద్దు చేసివేయండి. మనము పునరాలోచించుకుందాము. ఏ విధముగా దీనిని అమలు జరుపాలో దానినిగురించి అనేక విధాల మనము ఆలోచించుకోవచ్చును. గతములో కాంగ్రెస్‌వారు చాల తీవ్రమైన ప్రచారము చేశారు. నేను ఒకటి అడుగుతున్నాను. ఏ జిల్లాలో కాంగ్రెస్ కమిటీ ఎప్పుడైనా ఎడతెగకుండా ప్రచారము చేయడానికి పూనుకున్నదా? మీరు ప్రచార పద్ధతుల ద్వారా ఎందువల్ల దానిని అమలు పరచడానికి ప్రయత్నము చేయకూడదు? నిర్బంధ విధానము ద్వారానే దీనిని అమలు జరుపడానికి ఎందుకు పూనుకోవాలి? నిర్బంధ విధానమువల్ల సాధ్యపడదు, పడదు, అని చరిత్ర మనకు రుజువుచేస్తున్నప్పటికీ కూడా దానినికూడా గమనించకుండా నిర్బంధవిధానముద్వారానే అమలుజరుపడానికి పూనుకుంటున్నారు. పోలీసుకు అప్పజెప్పుతామన్నారు. పోలీసు strength పెంచబోతున్నామని చెప్పారు. మంత్రులు ఒక్కొక్కరీతిగా public meetings లో మాట్లాడుతున్నారు. దొరికేటట్లయితే కాల్చి చంపి పారవేయమని ఒక మంత్రి చెప్పుతున్నాడు. గ్రామాల మీద మిలటరీని S.A.P. లను అయినా పంపి raid చేసి ఐనా సరే యీ prohibition ను అమలుపర్చాలని చెప్పారు. ఫలితాలు ఏ విధంగా వుంటాయో చెప్పలేము.

1952 సంవత్సరపు శాసనసభా Budget సమావేశములో కాంగ్రెస్ శాసన సభ్యులు యిచ్చినటువంటి ఉపన్యాసాలు చదివితే మీకు బోధపడుతుందని మాత్రము నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరో కమ్యూనిస్టులు చెప్పారు అని అంటున్నారు. కమ్యూనిస్టులకు కాంగ్రెస్‌కు రాజకీయ విభేదాలుంటే ప్రతిదానికి ముడిపెట్టి మనలను మన ఆంధ్రదేశాన్ని నష్టకష్టాలకు గురిచేయవద్దని మీ కందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది ప్రధానవిషయము కాబట్టి మీరు పునరాలోచించవలసి వుంటుంది. ఆ నాడు గోపాలరెడ్డిగారు సూచించినట్లు Referendum తీసుకోండి ప్రజాభిప్రాయము ఏవిధంగావుందో తెలిసికుందాము. మీరు మీ అభిప్రాయము చెప్పండి. మేము మా అభిప్రాయము చెప్పతాము. లచ్చన్నగారు వారియొక్క అభిప్రాయము చెప్పతారు. అన్ని పార్టీలవారు అందరియొక్క అభిప్రాయాలు గనుక చెప్పుకున్నట్లయితే ఏ విధముగా ప్రజలు నిర్ణయిస్తారో ఆ విధంగా చేసుకోవచ్చును. అంతేకాని Electionsలో మేము గెలిచామని అందువల్ల ప్రజాభిప్రాయము తేలిపోయిందని తోసివేయవద్దని మాత్రము నేను నా పేరవున్న cut motion న్ను ప్రతిపాదిస్తున్నాను.

SRI A. KALESWARA RAO :—ఉపాధ్యక్షా మహాశయా ! యిందులో చాలా దురభిప్రాయాలు అనేక ప్రాంతాలలో అనేకమందిలో వ్యాపించి వున్నాయి. 1937 సంవత్సరములో రాజగోపాలాచారిగారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు నేను వారిదగ్గర chief parliamentary secretary గా వుండడము తటస్థించినది. రివెన్యూ మంత్రిగా ప్రకాశంగారు అందున్నారు. అప్పు డీ విషయమై సమగ్రముగా చర్చించబడ్డది. చర్చించిన అందరుకూడా ఇది న్యాయమైనటువంటి పని త్రాగడము నిషేధించవలసి యున్నదని అన్నారు. అది మతధర్మము. త్రాగడము అన్ని మతాలకు వ్యతిరేకము అని హిందువులు మహమ్మదీయులు క్రయిస్తవులు అందరుకూడా చెప్పారు. మన జాతికి పిత, మన స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకుడైన మహాత్మా గాంధి అశీర్వచనముక్రింద ఒక మంచి శాసనము రాజాజీగారు తయారుచేయడము జరిగింది. ఆ శాసనమే ఇపుడున్న అన్ని శాసనాలకంటె బాగుందని యీ మధ్య అనుకోవడముకూడా జరిగింది. కాబట్టి ఇది ప్రజా అభిప్రాయాన్ని కనుగొని అన్ని పార్టీలవారు అన్ని పత్రికలవారు ఒప్పుకొన్న మీదట యీ మద్యపాననిషేధము పెట్టారు. రాజగోపాలాచారి ప్రభుత్వము ఆఖరు కాకమునుపు నాలుగు జిల్లాలలో పెట్టారు. రెండు తెనుగుజిల్లాలలోను తర్వాత మేము బిల్లుచేశాము. నన్ను ప్రత్యేకంగా వారు జిల్లాలకు పంపారు. నేను సేలం, చిత్తూరు, కడప వెళ్ళిచూచి వచ్చాను. ప్రతివాండ్లు చాల ఉత్సాహముగా వున్నారు. సుగాలీలు చాల బీదవాండ్లు. మొగవాండ్లు ఏలా వున్నా స్త్రీలుమాత్రము మళ్లీ తీసుక రావకండి అన్నారు. గవర్నమెంటువారు మీకు

shops పెట్టడానికి పంపారు అంటే అదిమాత్రము చేయకండి నాయనా అన్నారు ఆడవాండ్లు పిల్లలుకూడా. ఎందుకంటే వాండ్ల కుటుంబాలలో ఇదివరకున్న దుఃఖము కష్టములు అవన్నీ పోయాయి. కాబట్టి ప్రజాభిప్రాయము ఎప్పుడో జరిగిపోయింది. ఇప్పుడు మనగౌరవనీయ సభ్యులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లు మళ్లీ ప్రజాభిప్రాయము కనుక్కో నక్కరలేదు. ఐతే ఏమైందంటే యింతలోగా మన ప్రభుత్వము పోయింది. ఆ మధ్యలో Advisory Government వచ్చింది. దానినంత కొట్టి పారవేశారు. 1946 సంవత్సరములో మరల ప్రకాశం ప్రభుత్వము వచ్చింది. అప్పుడు అన్ని జిల్లాలలో ప్రవేశపెట్టారు. అప్పటినుంచి అమలులో వుంది. తర్వాత దాని failure కు కారణ మేమంటే కాంగ్రెస్‌వారు కాంగ్రెస్ పార్టీ అంత చక్కగా పనిచేయలేదు. వాండ్లలో వాండ్లకు అనేక రకమైన అంతఃకలహాలు, గల్లంతులు గందరగోళాలు రావడము జరిగింది. యింతలో యితర పార్టీలు లేచినాయి. కాంగ్రెస్‌వారు ఏమి చెప్పితే అదికూడదను అని చెప్పే పార్టీ ముఖ్యంగా కమ్యూనిస్టుపార్టీ. ఆంధ్ర దేశంలో లేచి మీరు త్రాగండి అని బాగా ప్రోత్సాహముచేసింది కమ్యూనిస్టులు. Prohibitionను చెడగొట్టడానికి ప్రయత్నము చేసినవాండ్లు యీకమ్యూనిస్టులు. అలాగే యితరపార్టీవారికికూడ ప్యాషన్ ఐంది. కాంగ్రెస్‌వారిని ఓడించాలని 52 సంవత్సరములో ప్రచారము చేసిందేమిటంటే Prohibition పనికిరాదని. Prohibition వల్ల సుమారు మనము 6 కోట్లు పోగొట్టుకున్నాము అయితే దానికి ప్రత్యామ్నాయ పన్నులు ఎప్పుడో వేశారు. Sales tax, వినోదములపన్ను, petrol పన్ను కాంగ్రెస్ ప్రభుత్వం వారు వేశారు. Prohibition రద్దుచేసి అందరు త్రాగండి అని దుకాణాలు పెట్టితే sales tax కొట్టివేయాలంటారా? కాబట్టి అవ్వకావాలి బువ్వకావాలి. రెండు కావాలనేవాండ్లు వారు. అది చాలాతప్పు. ఏ నేరమైన నిజంగా అమలుజరిగిందా? Macaulay 1880 సంవత్సరములో I. P. C. లో చెప్పాడు. అందులో వ్యభిచారము తప్పు. దానికి ఎంతో శిక్ష పెట్టాడు. దొంగతనము తప్పు అన్నాడు. Rioting తప్పు అన్నాడు. కొట్టుకోవడము తప్పు అన్నాడు. Forgery తప్పు అన్నాడు. దొంగతనము పోలేదుగనుక దొంగతనము నేర చట్టాన్ని కొట్టివేస్తామా? అట్లనే forgery నేర చట్టమును కొట్టివేస్తామా? Penal Code యావత్తు తీసి వేస్తామా? కాబట్టి అటుల చేయవలసివస్తుంది. కనుక ఏది ధర్మము ఏది అధర్మము ఏది నీతి అనే పద్ధతిమీద మనముపోతాము. మనము ధర్మచక్రము ఒకటివేసుకున్నాము. సత్యమేవజయతి అని మన జండామీద వేశాము. అటువంటి గాంధి రాజ్యాన్ని స్థాపించుకుంటున్నాము. నిజంగా గాంధియొక్క ఉద్దేశాలు పూర్తిగ

నెరవేర్చలేదు అన్నమాట మనకు తెలుసు. ఐనప్పటికి వాటిని అమలుపరచటానికి మనము ప్రయత్నము చేయాలి. రామమూర్తి కమిటీని వేయడము తప్పు అని నా ఉద్దేశము. చాల పొరపాటు. దానిలో నమ్మకములేనివాండ్లను, High Court Judges ఐతేనేమి ఎవరైతేనేమి, అటువంటివాండ్లను వేశారు. కారణ మేమి టంటే కొయలిషన్ గవర్న మెంటు గనుక. అచ్చము కాంగ్రెస్ గవర్నమెంటు అయితే వేయరు. కాంగ్రెస్ పార్టీవారు Provincial కాంగ్రెస్ కమిటీవారు జిల్లా కాంగ్రెస్ కమిటీవారు మేమంతా కూడా ఏకాభిప్రాయము యిచ్చాము, దీనిని అమలుజరిపి తీరవలసినదేనని. ఇది గాంధితత్వము. దీనిని రద్దుపరుచకూడదు. మద్యపాన నిషేధము సరిగా అమలుజరుగడం లేదని ఎవరో కొంతమంది confusion వల్ల చెప్పినటువంటి అభిప్రాయాలుతప్ప నిజంగా కాంగ్రెస్‌పార్టీ as party గా ఎప్పుడుకూడా దానిని రద్దుచేయమని చెప్పలేదు అని గట్టిగా నేను కమ్యూనిస్టు సోదరులకు చెప్పుతున్నాను. ఆఖరున ఒక్కమాటచెప్పి ముగిస్తాను. ఎక్కడకైనాపోయి చూడండి, labour మాకు కల్లు సారాయి తీసివేయమని చెప్పు తున్నారు. హరిజనులు కోరలేదు. గ్రామాలకు వారు పోయినగనుక చూస్తే 100-కి 100 మంది బాగుపడ్డారు. ఇది failure అనడము చాలతప్పు. ఇది failure కాదు. 100-కి 70 మంది అయినా బాగుపడ్డారు. నిజంగా దొంగతనాలు అక్కడకూడ జరుగుతున్నాయి కాబట్టి దొంగతనం నేర చట్టమంతా failure అంటామా ? ఒకవిధ మైనటువంటి public conscience ప్రజలయొక్క నైతికతత్వము వృద్ధి అయింది కాదు. దానిని బాగుచేయండి. అంతేగాని దానిని లేసివేయడము తప్పు. ఇప్పుడు Planing Commission వారినిపెట్టారు చాల సంతోషము. అన్ని రాష్ట్రాలలోను అమలుజరుగుతుంది. దీనికి బాగా propaganda చేయండి. ఇంకొకటి ఏమి టంటే పంచాయితీలకు కనుక జవాబ్దారీయిస్తే బాగుంటుందని మనవిచేస్తూ యింత టితో విరమిస్తున్నాను.

1 p. m.

*SRI T. VEERARAGHAVULU :— ఉపాధ్యక్షా ! ఈ Demandను నేను బలపరుస్తూ ఒక ముఖ్యమైనటువంటి సూచనచేసి విరమిస్తాను. Prohibition విషయంలో వాదోపవాదాలు రాను రాను మనం తగ్గించుకోవడం అవసరం. త్రాగుడు మంచిదని చెప్పేవారు ఎవరూలేరు. మంచిదా చెడ్డదా అనే విషయంమీద referendum తీసుకోవలసిన అవసరం అంతకన్నా లేదు. ఐతే అనాదిసిద్ధంగా, వంశపారంపర్యంగా వృత్తిగాచేసుకుని బ్రతికేటటువంటి లక్షలాది మాజీగీతపని వారిని గురించిమాత్రం ప్రభుత్వం తగినంత శ్రద్ధ తీసుకోలేదు. వారికి కావలసినటువంటి జీవనో

పాధులుమాత్రం కల్పించలేదనే సంగతి ప్రభుత్వంవారు మరచిపోకూడదని మనవి చేస్తున్నాను. ఎందుచేతనంటే వారు, అందరి భారతపౌరులవలెనే, సగౌరవంగా జీవించడానికి హక్కు అనేది రాజ్యాంగ చట్టరీత్యా ఉన్నది. వారికి వంశపారంపరంగా వచ్చినటువంటి ఈ జీవనోపాధిని సంస్కరణ తలపెట్టిన మనం నిర్నిమిత్తంగా తీసిపారేశాం. అటువంటప్పుడు వారికి జీవనోపాధి కల్పించవలసిన బాధ్యత శ్రేయోరాజ్యాన్ని స్థాపించాలని సంకల్పించే టటువంటి మనమీద నైతికంగా ఉంది. రాజ్యాంగ రీత్యాకూడా ఆ బాధ్యత మనమీద ఉన్నది. ఆ విషయంలో ప్రభుత్వం వారు వెంకటయ్యగారి scheme ఉంది అని చెబుతున్నారు. ఈ scheme ఏమిటని వెంకటయ్యగారినే నే నడిగినాను. అడిగితే వారు చెప్పింది ఏమిటంటే ఇది pilot scheme. ఒక 40, 50 వేల రూపాయలు ముందు ఖర్చు పెట్టినట్లయితే toddy juice నుంచి పంచదార నేరుగా తయారుచేయడం అనేది నేను చేసి చూపిస్తాను అని చెప్పారు. కాని ఆ విషయంలో ప్రభుత్వం ఏమీ కృషి చేయలేదు. ఈ గీతపనివారు యితర వృత్తులకు మారని కారణంచేత, మారటానికి అవకాశం లేని కారణంచేత, గ్రామాలలో ఇప్పటికే వ్యవసాయ కూలీలలో నిరుద్యోగ సమస్య హెచ్చుగా యుండుటచేతనూ, వీరికి జీవనోపాధిలేక దొంగతనాలుచేసి, ఇప్పుడు మనంచేసిన శాసనాన్ని ఉల్లంఘించడం తప్ప వారికి మరో జీవనోపాధి లేకుండా పోయింది. అది వారికీ గౌరవంకాదు. మనకు గౌరవంకాదు. అందుచేత ఈ విషయమై ప్రభుత్వంవారు సత్వరం చర్య తీసుకోవాలి. ఇందాకా మంత్రిగారు కొన్ని విషయాలు చదివారు, సోంపేటలోను నరసాపురంలోను East Godavari లోనూ ఇంకా అక్కడక్కడ సహకార సంఘాల పద్ధతిలో బెల్లం తయారుచేయడం నెలకొల్పబడిందనీ, ఆ సంఘాలు సక్రమంగా పనిచేయని కారణంచేత రద్దుచేయడం జరిగిందని. కాని ఒక్క విషయం నాకు శోచనీయంగా కనపడింది. పశ్చిమ గోదావరి జిల్లా కంతకూ ఆబ్కారీపాటలుండే రోజులలో కొవ్వూరు తాలూకానుండి ఈతకల్లు సప్లయిఅవుతూండేది. సంవత్సరం పొడుగునా తయారు అగుటకు కావలసినటువంటి ఈతచెట్లు అక్కడ ఎక్కువగా ఉన్నాయి. అందుచేత ఈ వృత్తిలో ఉన్నవారు హెచ్చుభాగం అక్కడ సెటిలై ఉన్నారు. అక్కడ వారికి ఏదైనా చేయడానికి ఒక సంఘమైనా స్థాపించలేదు. ఎక్కడో నరసాపురంలో స్థాపించడం, అది పాడైపోయింది కనుక రద్దుచేయడం జరిగిందని చెప్పారు. సత్వరమే వారి జీవనోపాధి సమస్యను ఆలోచించి, ఉపాధి కల్పించటానికి చర్య తీసుకోవాలి. ఇది కేవలం తీసుకుంటున్నాం, తీసుకుంటున్నాం అని చెప్పడంతోనే వారి ప్రాణాలు పోతున్నాయి. వారి జీవితాలు మనం గమనించినట్లయితే చావలేక,

బ్రతకడానికి ఉపాయంలేక పస్తులు పడుకొని మర్యాద కాపాడుకోడానికి బాధ పడుతున్నారు. వారు మర్యాద కాపాడుకోడానికి పస్తులు పడుకోవలసి వస్తుంది. లేదా ప్రభుత్వాన్ని ఎదిరించవలసి వస్తుంది. ఇది గమనించి సత్వరమే వారివిషయమై శ్రద్ధతో ఏదైనా పంచదార తయారుచేయటానికి factory ఒకదానిని నిర్మించాలని, అవసరమైతే జిల్లాకొక factory ని నిర్మించాలని మనవిచేస్తున్నాను. ఇంకొక విషయంకూడా మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులు వెంకటేశ్వర్లుగారు చెప్పారు. కాంగ్రెసువారు ఏం ప్రచారంచేశారు, ఇది తప్పని ప్రజలలో ఎందుకు ప్రచారం చేయకూడదు, ప్రచారంమీదే ఆధారపడరాదా అన్నారు. ప్రభుత్వం పోలీసులు వగైరాలపై ఎందుకు ఆధారపడడం ఇది అమలు జరపటానికి అన్నారు. నిజమే అది మంచిదే. మేముకూడా రేపటినుంచి అదే ప్రచారం గట్టిగాచేస్తాం. కాని కమ్యూనిస్టు సోదరులుకూడా అటువంటి ప్రచారమే చేసి ఈ శాసనం అమలు జరగడానికి తగినటువంటి సహకారం చూపించినట్లయితే వారు ఆదర్శప్రాయమైనటువంటి ప్రజాసేవకులుగా వుండగలరని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

Sri P. NARASIMHAPPA RAO :—ఉపాధ్యక్షా ! ఈమద్య నిషేధాన్ని గురించి cut motion పెట్టారు. దీన్నిగురించి కొంచెం చెబుదామని నా ఉద్దేశ్యం. మన మంత్రిగారు చాలామట్టుకు చెప్పారు. ఈ చట్ట ధిక్కారాన్ని పూర్తిగా అరికట్టిస్తామంటున్నారు. కాని ఈమద్యనిషేధంలోమట్టుకు వారికి అనుభవం చాలా తక్కువని నేను మనవిచేస్తున్నాను. కారణం ఏమంటే వారు doctor గారు. కాబట్టి, మద్యనిషేధశాఖ వీరికి కొంతమట్టుకు కష్టం అనిపిస్తుంది. ఎందుచేతనంటే అందులో వారికి అనుభవం చాలాతక్కువ: లచ్చన్నగారు దాన్ని గురించి ఎరుగుదు రనుకున్నాం. వారికి ఆశాఖలేదిప్పుడు.

SRI A. KALESWARA RAO :—మద్య నిషేధంలోగాని, మద్యంలోగాని అనుభవం ఉన్నవారు ఎంతమంది ఉన్నారీ శాసనసభలో ?

SRI P. NARASIMHAPPA RAO :—రామమూర్తి కమిటీ report పూర్తిగా వెనుకకు నెట్టేశారు. మనగవర్నమెంటు ఇప్పటివఱకూ రామమూర్తి కమిటీ reportను గురించి దఖలు తీసుకున్నట్లు కనిపించడంలేదు. త్రాగుడు తగ్గిపోయింది అని మట్టుకు అనుకుంటున్నారు. అదిమట్టుకు వట్టిభ్రమ అని మే మనుకుంటున్నాం. త్రాగుడు హెచ్చుగానే ఉంది కాని తగ్గలేదు. తగ్గిందనుకోడం భ్రమ. ఆ విధంగా

1st August 1955] [Sri P. Narasimhappa Rao

కలలు కనవద్దనీ త్రాగుడు ఎంతమాత్రం తగ్గలేదనీ నేను మీాకు మనవి చేస్తున్నాను. కొన్ని సంఘాలుమాత్రం పెట్టారు. తీపికల్లనీ, తాటి కల్లనీ, పంచదార సంఘాలనీ, ఈ సంఘాలన్నీ పెట్టారు. ఈ సంఘాలన్నీ క్రమంగా దిగజారుతున్నాయని మట్టుకు జ్ఞాపకం ఉంచుకోమని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. నామకహా license లు పుచ్చుకోడంకోసం ఆ సంఘాలను పెట్టారు. చాలాచోట్ల Co-operative శాఖ వారికి ఉద్యోగాలకోసం అని అవి పెడుతున్నారుగాని Prohibition enforce చేద్దామనే ఉద్దేశ్యంమట్టుకు లేదని నేను మనవిచేస్తున్నాను. Co-operative డిపార్టుమెంటువారే ఆ సంఘాలను manage చెయ్యడం licence లు ఇవ్వడం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. ప్రతి రాష్ట్రంలోనూ, ప్రభుత్వాలు మద్య నిషేధాన్ని గురించి అత్యవసర చర్యలు తీసుకుంటాయని ఒక సూచన ఉంది. కాని మదరాసు రాష్ట్రంమట్టుకు దేశం అంతటికీ ముం దంజవేసిందని చెప్పక తప్పదు. ఆంధ్రరాష్ట్రం వచ్చాక, ఆంధ్రప్రభుత్వం ఈ విధానాన్ని బలపరుస్తామని చెప్పారు. కాని దురదృష్ట వశాత్తు ఈ Prohibition issue మీాదే గవర్నమెంటు పడిపోయింది. గవర్నమెంటు పడిపోయినతరువాతకూడా గీతపనివారిని గూర్చి ఆలోచిస్తున్నాం అన్నారు గాని, దేన్నిగురించి propaganda చేశారో అది చెయ్యలేదు. వారి స్వవిషయమే చూసుకున్నారుగాని ప్రజలవిషయం చూడలేదని మనవిచేస్తున్నాను.

SRI B. APPA RAO :—On a point of order, Sir, స్వవిషయం చూసుకున్నారు ప్రజలవిషయం చూడలేదని గౌరవసభ్యు లన్నందుకు నేను ఆక్షేపణ తెలియజేస్తున్నాను. Court లో ఋజువుచేయకుండా ఇల్లాంటి అభియోగాలు చేయడం సబబా.

MR. DEPUTY SPEAKER :—ఆయన అభిప్రాయం చెప్పారుగాని ఎవరిమీాదా అభియోగం చెయ్యలేదు. దానికి ఆక్షేపణ ఎందుకండి ?

SRI P. NARASIMHAPPA RAO :—నేను ఫలానావారు అనలేదు. మొత్తంమీాద ఎంతోమంది propaganda చేశారు. ఇప్పుడు గీతపని వాళ్లు ఎంత మంది బాధపడిపోతున్నారు. దీన్ని గురించి మంత్రివర్గాలు ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామనీ, అమలుపెడతామనీ అంటున్నారు. కాని అసలులో మట్టుకు అది వెనకపడిపోతోంది. మద్యనిషేధం అమలులో పెట్టినతర్వాత అందులో పూర్తిగా లంచంగొండితనం పెరిగిపోయిందనీ, మద్యనిషేధం అమలు జరగడం లేదనీ ప్రతివారికీ తెలుసును. మూడుసార్లు మూడు turn లు మారాయి. ఈ మూడు turn లలో దాన్నిగురించి ఏమి చర్య తీసుకున్నారో ఇంతవరకూ కనిపించలేదు. మొదట రాజగోపాలాచారిగారి మంత్రివర్గంలో వచ్చింది. తరువాత

Sri F. Narasimhappa Rao] [1st August 1955

కుమారస్వామి రాజాగారి time లో, మళ్లీ ప్రకాశంగారి మంత్రివర్గం time లో వచ్చింది. మళ్లీ ఇప్పటి మంత్రివర్గం ఆలోచిస్తున్నా నంటోంది. కట్టు దిట్టాలు చేస్తాం, పూర్తిగా అమలుజరుపుతాం అనడమేగాని ఇంతవఱకూదాన్ని గురించి ఏమిచేస్తే బాగుంటుందనికూడా యోచించలేదు. ప్రజాభిప్రాయంకూడా సేకరించలేదు.

దీనిని గురించి పూర్తిగా పనిచేయాలంటే, ప్రజల సహకారము సంపూర్ణంగా ఉండాలి. లేకపోతే, మీ ఉద్యోగస్థులు ఊళ్లలోనికి పోయినప్పుడు, వాళ్లకు ఏమి సహాయం ఉంది. వాళ్ళకు యేమి దిక్కు ఉంది. కనుక తహశీల్దార్లు, Village Munsiffs, కరణాలు వీళ్ళందరికి మీరంతా పూర్తిగా సహాయం చేస్తారా లేదా, లేకపోతే, చూచుకోండి అని కోరడాపట్టుకొన్నట్లుగా ఒక order ఎవ్వైనా issue చేశారా అంటే యిదివరకు యే మంత్రికూడ అటువంటిది చేయలేదు. గ్రామస్థుల సహకారము వుంటే యెందుకు యిది జరుగుతుంది. దొంగతనం అరికట్టాలంటే కొంతమంది యువకులు తయారై ఆ గ్రామంలో దొంగతనం జరుగకుండా ఎలా చూస్తున్నారో అదేవిధంగా ఈ సారాబుడ్లు యివన్నీ పట్టడానికి ప్రజలు ఎందుకు సహకరించకూడదు ? సహకరించడం లేదంటే ప్రభుత్వముమీద ప్రజలకు పూర్తిగా నమ్మకం లేదన్నమాట.

తరువాత నల్లమందు యివ్వడం పూర్తిగా cut చేస్తున్నామని చెప్పారు. ఇప్పుడు చాలామట్టుకు తగ్గించేశారు. దానివల్ల గవర్నమెంటుకు వచ్చే రాబడి తగ్గుతుంది. ఇప్పుడు ఎంతమంది దానిని black market లో కొంటున్నారో ఆలోచించండి. ఈ మధ్యనే పాలకొండలో పోలీసులు మూడు శేర్ల నల్లమందు 8 రు. లెక్కన అమ్ముతూవుంటే, పట్టుకొన్నారు. దానిని chemical examination కు పంపిస్తే దాన్ని examine చేసి అది నల్లమందు కాదని తెలిపారు. గనుక ప్రజలను మోసము చేయడానికి యీ విధంగా అనేక మందులు తయారుచేసి నల్లమందు అనే పేరుతో ప్రజలకు black market లో అమ్ముతున్నారు. దీనివల్ల ప్రజలకుకూడ జబ్బురావచ్చు. ఇటువంటి అక్రమాలు జరుగుతున్నపుడు మీరు దానికి free గా permits ఇవ్వవచ్చుగదా. తాలూకా ఆఫీసులో దానికి permits ఇచ్చేటట్లు ఏర్పాటు చేయవచ్చును. ఇది చాలామట్టుకు జబ్బుకోసంకూడ ఉపయోగిస్తుంటారు. కనుక దీన్నిగురించి ఎంతోమంది ఇబ్బందిపడుతున్నారు. Free permits యిచ్చినట్లయితే మన ప్రభుత్వానికికూడ డబ్బువస్తుంది. Black market ను పెంపొందించేదానికంటె free గా పర్మిట్లద్వారా ఎందుకు యివ్వకూడదంటున్నాను.

1ts August 1955]

THE HON. SRI A. B. NAGESWARA RAO :—Opium విషయములో దీన్నేమి తగ్గించలేదు, rules కూడ సడలించారు. ఇదివరకు మామూలుగా D. M. O. దగ్గర certificate తీసుకురావలసి యుండేది. కాని యిప్పుడు, అది అక్కరలేదు. కొత్తగా తీసుకొనేటటువంటి వాళ్లు ఎక్కువగా కావలసినటువంటి వాళ్లు Assistant Surgeon దగ్గర certificate తెస్తే చాలును. Renewals కు అసలు certificate అక్కరలేదనుకుంటాను.

SRI P. NARASIMHAPPA RAO :—కాని యిదివరకు రూపాయి ఎత్తు ఇచ్చేవాళ్ళకు యిప్పుడు అరు అణాలు మాత్రమే యిస్తున్నారు. ఈ విధంగా తగ్గించడ మెందుకు అంటున్నాను. కొన్నాళ్లు మానేశారు. ఆతరువాత permits ఇస్తున్నారు. ఆ permits యివ్వడంలో తగ్గించి యిస్తున్నారు. పూర్తిగా యివ్వమని మనవిచేస్తున్నాను. అది పూర్తిగా అమలు చేయాలంటేమటుకు ప్రజా సహకారం తీసుకొనిచేయవలసి యుంటుంది.

SRI V. KURMAYYA :—ఉపాధ్యక్షు మహాశయా, Prohibition సమస్య చాలా ముఖ్యమైనది. కాని time లేదు. అయినా, కొన్ని ముఖ్యమైన సూచనలు చేస్తున్నాను. మంత్రిగారు ఈరోజు ప్రవేశపెట్టిన Demand ను మనస్ఫూర్తిగా అమలుపరచవలెనని దానిని బలపరుస్తున్నాను. వెంకటేశ్వర్లుగారు చెప్పుతూ గోపాలరెడ్డిగారు 1949 Budget speech లో దీనికి referendum చేస్తామని చెప్పి చేయలేదని చెప్పారు. కాని. గత ఎన్నికలలో, ఒక ఫిర్కాలోనే కాకుండా, ఒక తాలూకాలోనే కాకుండా, రాష్ట్రమంతటాకూడ ఈ referendum చేయడం జరిగింది. Congress plain గా Prohibition ను మేము అమలుపరుస్తాము అనే సిద్ధాంతాన్నే ప్రజలముందు పెట్టింది. ప్రజలు అందరుకూడ మాకు verdict ఇచ్చారు. కనుక, ఇక దీని విషయంలో referendum కోరడంగాని, దానివిషయం మాట్లాడడంగాని అనవసరం. ఈసందర్భంలో ముఖ్యంగా నేనొక సూటిప్రశ్న అడుగుతున్నాను. వెంకటేశ్వర్లుగాని, వాళ్ళపార్టీలో సభ్యులుగాని ఈ మద్యపాన నిషేధాన్ని రద్దుపరచాలని చెప్పేవారు ఎవ్వరుకూడ త్రాగేవాళ్లుకారు. అంతేకాదు వారి భార్యలుగాని వారిపిల్లలుగాని త్రాగించినట్లయితే, ఈరోజునే మద్యపాననిషేధము తీసివేయండని challenge చేస్తాను. ఇదే మా గోపాలరెడ్డిగారు అక్కడకూడ చెప్పితే, నీవుగాని నీ భార్యగాని త్రాగుతారా అని. అడిగాను. కాబట్టి మద్యపానము చేయని వాళ్లంతా మద్యపాన నిషేధం తీసివేయాలని చెప్పడం చాలా పొరబాటు అని చెప్పుచున్నాను. నేను త్రాగేకుటుంబంలోనుంచి, త్రాగేజాతినుంచి వచ్చినటువంటి

Sri V. Kurmayya] [1st August 1955

వాడను, కనుక ఎవరు ఏవిధంగా దీన్నిగురించి అనుకొంటున్నది నాకు తెలుసును. పల్లెటూళ్లలోకి వెళ్లినట్లయితే ఎవరుకూడ ఈ మద్యపానాన్ని కోరడంలేదు. అందరు దీనిని నిషేధించ కోరుతున్నారు. కాని M. L. A. లు మరికొన్ని పార్టీల వారు మద్యపాన నిషేధంవల్ల వచ్చేడబ్బును ప్రాజెక్టులకు ఉపయోగించవచ్చును అనేది రైతులకుగాని భూస్వాములకుగాని పన్నులు లేకుండా చెయ్యాలనే వుద్దేశంతో రద్దుపరచాలనేటటువంటి ప్రచారమే ఇదిగాని, నిజంగా దేశాన్ని ప్రజానీకాన్ని బాగుపరుస్తామని చేసేప్రచారంకాదు. రాజగోపాలాచారిగారు దీనిని మొదలు పెట్టారు. తరువాత ప్రకాశంమంత్రివర్గం వచ్చింది. మళ్లీ ఓమండూరు రామస్వామిరెడ్డిగారు, కుమారస్వామిరాజుగారు, వచ్చారు. మళ్లీ రాజగోపాలాచారిగారు వచ్చారు. ఆతరువాత, తిరిగి ప్రకాశంగారి మంత్రివర్గం వచ్చింది. ప్రకాశం మంత్రివర్గం ఈసమస్యవల్లనే పడిపోయిందంటే ఆసమస్యమీద అప్పుడు M. L. A. లు ఎన్నిక కాలేదని చెప్పుచున్నాను. ప్రజలంతా ఈమద్యపాననిషేధము గట్టిగా అమలుజరుపాలనే కోరుతున్నారు. నూటికి 80 మంది త్రాగడంలేదని గట్టిగాచెప్పగలను. అక్కడక్కడ ఇలాంటి distilleries ఉన్నప్పటికి, ప్రజలు చాలమట్టుకు దీనిని అవినీతిగనే భావిస్తారు. మద్యపానము అమలులో ఉన్నటువంటిరోజులలో మాలపల్లెలలో పోయిచూచినట్లయితే, ప్రతి ఇంట్లోకూడ భర్త తాగివచ్చి భార్యాబిడ్డలును ఎంత హింసించేవాడో, ఎన్నిబూతులు తిడుతూ ఉండేవాడో, సంసారాలు ఎంతఘోరంగా ఉండెనో, కాని ఈరోజున ఎక్కడకూడ బూతులు అనడంగాని, కొట్టడంగాని కన్పిస్తున్నావేమో గమనించవలసిందని కోరుతున్నాను. కనుక మళ్ళీ దీన్ని ప్రవేశపెట్టామంటే, తిరిగి అదేపరిస్థితి ఏర్పడక తప్పదు అని చెప్పుచున్నాను. నిజంగా కాంగ్రెసుకనుక సరిగాప్రచారంచేసి ఉన్నట్లయితే, ఇక్కడ ఇంతమంది ఈవిధంగా మాట్లాడవలసిన అగత్యం ఉండేది కాదు. ఈ ప్రచారంవిషయంలో కాంగ్రెసు కొంచెంలోటుచేసింది. ఓమండూరు రామస్వామిరెడ్డిగారు ఈ విషయంలో ప్రచారంచేయడానికోసం ఒక scheme వేశారు. Almost all people are also appointed, కాని అప్పుడు ఆ మంత్రివర్గం పోవడంవల్ల, అంతటితో అది ఆగిపోయింది. ఇప్పుడు Prohibition ను పోలీసువాళ్లకు అప్పజెప్పతున్నారు. ఈ విషయంలో పోలీసులతో బాగా సహకరించడానికి non-official agencies ను missionary spirit ఉండేటటువంటివారిని నియమించి వారితో propaganda చేయించవలెనని సలహా ఇస్తున్నాను. తరువాత మంత్రిగారు 30 సంవత్సరాలు ఉండేవాళ్లకు permits ఇవ్వవచ్చునని చెప్పారు. 30 సంవత్సరాలంటే చాలాకుర్రవాళ్లుగా

ఉంటారు కాబట్టి, కనీసం 50 సంవత్సరాలు పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఓమండూరు రామస్వామిరెడ్డిగారు 60 సంవత్సరాలు పెట్టాలని చెప్పారు. కనుక కనీసం 50 సంవత్సరాలైనా పెట్టితే మంచిదని చెప్పుచున్నాను. ఇక నీరా అనేది ఒక విధంగా తిరిగి కల్లు పెట్టడం అనే చెప్పవలసి యుంటుంది. దానివల్ల మోసము, దొంగతనం జరుగుచున్నవి. అయితే toddy tappers కు వృత్తి కలుగజేయవలసిందేగాని వారికి ఏ విధంగా కలుగ చేయవలసి యున్నది, ప్రభుత్వము ఆలోచించవలసి యున్నది. ఇప్పుడు హరిజనులకు ఏమి వృత్తి కలుగజేశారని అడుగుతున్నాను. ఏదో కొంతమంది చెప్పులు కుడుతారు. కొంతమంది కూలి చేసుకొంటారు. ఈ విధంగా ఏదో ఒక పనిచేసుకొని కష్టపడుతున్నారు. గనుక ఇటువంటి వారందరికి పని నేర్పించడానికి గాను సానుభూతిగా అక్కడక్కడ ఒక factory ప్రభుత్వంవారే పెట్టి, వారికి పని చూపించవచ్చును. Prohibition విషయంలో రామమూర్తి కమిటీని వేయడమే పొరబాటు. వారికి యీ విషయంలో ఏమి తెలుసును? రామమూర్తిగారు I.C.S. అయి intellctual -గా అభివృద్ధి చెందిన వారు కావచ్చునుగాని ఈ practical విషయాలు వారికి తెలియవు. వారి సిఫార్సులను ప్రభుత్వము ఒప్పుకోకపోయినందుకు చాలా సంతోషిస్తున్నాను. వారి సిఫార్సులే గనుక ఒప్పుకొన్నట్లైతే, దేశములో ఎన్ని కూనీలు జరుగునో, ఎన్ని వ్యభిచార గృహాలు తయారగునో తలచుకొంటె భయమవుతుంది. వ్యభిచార గృహములవల్ల డబ్బు వస్తుందే ఎందుకు తీసేశారు? Child marriage ఎందుకు తొలగించారు? అస్పృశ్యత నివారణ ఎందుకు పెట్టారు? దేవాలయ ప్రవేశము ఎందుకు పెట్టారు? ఈ విధంగా అనేక మార్గాలలో progressive గా ఈ జాతిని సంఘములోకి తీసుకు వెళ్లుతున్నాము. కాబట్టి ఈ మద్యపాననిషేధాన్ని ప్రజాసహకారంతో చాలా గట్టిగా అమలుపరచాలని మంత్రివర్గాన్ని కోరుతున్నాను. ఈ విషయంలో బాగుగా propaganda చేసి ఈ చట్టాన్ని గట్టిగా అమలుపరచాలని మరొకమారు మంత్రివర్గానికి మనవి చేస్తున్నాను.

SRI T. GOPALAKRISHNAYYA GUPTA :— అధ్యక్షా, ముఖ్యంగా యీ మద్యపాననిషేధము అవసరమేనని మన రాష్ట్రములోనే కాకుండా దేశము అంతటా మనం నిష్పక్షపాతంగా విచారిస్తే, తేలుతుంది. కాని ఏదో రాజకీయ లాభాలకు కొందరు యింక యితరలాభాలకు కొందరు, యీ మద్యపాన నిషేధము ఉపయోగము లేదని చెప్పవచ్చును. కాని చాలామందికి యీ మద్యపాన నిషేధముపైన, ప్రభుత్వమువారి చర్యపైన నిరసనమాత్రమే వున్నది. ఎందుకంటే జిల్లాలలోనూ, గ్రామ ప్రాంతాలలోను మద్యపానము ప్రబలంగా వున్నది.

Sri T. Gopalakrishnayya Gupta] [1st August 1955

దీనికి కారణము దీన్ని సక్రమంగా మాన్పించుటకు ప్రభుత్వము కృషి చేయలేదు, ఏదో కొంత ప్రయత్నము చేస్తున్నప్పటికీకూడా, అనేక కారణాలచేత, దీన్ని ప్రభుత్వము కట్టడిలోకి తీసుకొని రాలేదు. ముఖ్యంగా మంత్రిగారు ఒక ప్రశ్నకు సమాధానము చెబుతూ, యీ మద్యపాననిషేధమునకు యింతవరకూ అనేక జిల్లాలలో వున్న prohibiton staff ను తీసివేసి, సాధారణముగా వుంటున్న నేరాలను ఏ ప్రకారంగా పోలీసువారు మామూలుగా విచారిస్తారో, ఆ ప్రకారంగా విచారించటానికి యీ Prohibition Department ను అప్పగిస్తున్నామని పోలీసువారికి చెప్పారు. ఈ విషయములో నేనొక సలహా యివ్వదలచాను. ఈ Prohibition staff యింకా కొన్ని సంవత్సరాలు పాటు అవసరమని నా అభిప్రాయము. ఈ Prohibition staff కొంతవరకూ నీతిగానే పని జరుపుతూఉన్నారు. ఈ Prohibition వచ్చిందేగాని, మద్యమును ఉపయోగించడము, తాలూకాలలో విరివిగానే వుంటున్నది. ఇప్పుడు పోలీసువారికి అప్పగించామని మంత్రిగారుచెప్పారు. ఈ Prohibition వచ్చింది లగాయతు నేను గ్రామం, తాలూకా, జిల్లాకమిటీల సభ్యుడుగా వున్నాను. నా స్వానుభవముతో నేను ఒక విషయము చెప్పదలచాను. ఈ నాడు త్రాగుడుకు అలవాటుపడినవారు నూటికి ఇరవైమంది పైగానే వుంటున్నారు. Prohibition staff లో సాధారణంగా త్రాగుడు అలవాటుపడినవారు, తప్పుచేస్తే, పోలీసువారు కొంతవరకు చర్య తీసుకుంటారని భయము వుండేది. అటువంటిదిని ఎప్పుడైతే తీసివేశారో, వీరు వారిలోనే చేరిపోయారు. వారిలో వారే కల్లు, సారాయి అమ్మించుతూ, అదే వృత్తిలోనే వుండి, త్రాగుడుకు అలవాటు అయినవారు వుంటూవున్నారు. ఇప్పుడు వీరిని పట్టుకునేది ఎవరు ? కనుక Prohibition staff అవసరమనిన్నీ, వారు వేరుగానే వుండాలని నా అభిప్రాయము. దీన్ని సులభముగా control చేయడమునకు మార్గాలు యేమిటంటే గ్రామపంచాయితీలు వుంటున్నది. పంచాయితీలకు criminal అధికారము కొంతవరకు యివ్వండి. గ్రామ పంచాయితీలకు ఎన్నిక అయిన మెంబర్లు వున్నారు. వీరందరు సాధారణముగా గ్రామాలలో పలుకుబడి గలవారే. వారికి తెలియకుండా గ్రామాలలో సారాయి కాచడముగాని, త్రాగడముగాని తెలియకుండా వుండదు. గ్రామాలలో ఎవరు, ఎక్కడ, ఏ గంటలో ఏ ప్రయత్నము చేసినా, దొంగతనము చేసినా, త్రాగినా, మరే తప్పు చేసినాగూడా సాధారణముగా చాలా తేలికగా బయటపడుతుంది. తప్పుచేసినవారిని తెలుసుకోవడం చాలా సులభము. ఇలాంటి తప్పులు అరికట్టటానికి, యిటువంటివారిమీద కేసు పెట్టటానికి చాలా సులభముగా వుంటుంది. ఈ విధంగా ఎప్పుడో చేసినట్లైతే, యిదివరకు యీ మద్యపాన

1st August 1955] [Sri T. Gopalakrishnayya Gupta

నిషేధము చాలావరకు సక్రమపద్ధతిలోకి వచ్చిఉండేది. ఈ Prohibition అమలు పెట్టాలంటే, ముందు గ్రామాలలో పంచాయితీల ద్వారా జరిపించండి.

రెండవది, పంచాయితీలకు criminal powers ఎంతవరకు యివ్వాలంటే జరిమానాలు వేయడము ఈ విధంగా వసూలు అయ్యే సొమ్ములో అర్ధభాగము పంచాయితీలకు యివ్వండి. ఈ సొమ్ము పంచాయితీలకు చేర్చితే, గ్రామాభ్యుదయానికి తోడ్పడుతుంది. ఈ ఆదాయము పంచాయితీలకు చేరుతుందనే వుద్దేశ్యముతో పంచాయితీవారు శ్రద్ధవహించి, ఆ డబ్బును గ్రామాలకు ఖర్చుచేయటానికి అవకాశము వుంటుంది.

మరొక విషయము. ఈ విధంగా చేస్తే పంచాయితీలకు ప్రజల సహాకారము అభిమానము, అనురాగముకూడా లభిస్తుంది. ఎవరైనా త్రాగిన వాడిని పోలీసులకు ఆచూకి యిచ్చి పట్టించినట్లైతే, ఆ తరువాత కేసు యేమవుతుందో తెలియడము అసంభవము. పోలీసువారిలోనే త్రాగుడుకు అలవాటుపడిన వారుంటే, ఆ విషయముపై అధికారికి తెలియపరిస్తే, information యిచ్చినవారు ఎవరు అని ఆ చూకి తెలుసుకొని వారిని బాధించడము జరుగుచున్నది. అటువంటివారికి రక్షణ ఏమీ కనబడదు. అటువంటి విషయములో information యిచ్చినవారికి రక్షణ వుండాలని అంటున్నాను. సాధారణముగా త్రాగుడుకు అలవాటుపడినవారు దుర్మార్గులుగానే వుంటారు. పైగా పోలీసువారే త్రాగుడుకు అలవాటైయుంటే ఆ విషయము బైటకు రావడము అసాధ్యము. ఒక వుదాహరణ చెబుతాను. ఒక Prohibition Superintendent గారు "అయ్యా! త్రాగుడు కేసు పట్టుకోమంటున్నారే, మమ్ములను త్రాగేవాళ్ళను పట్టుకొని కేసుపెట్టితే, త్రాగినవారు మమ్ములను పట్టుకొని తన్నితే, మమ్ములను ఎవరు కాపాడుతారు" అని అన్నారు. కాబట్టి అటువంటి పరిస్థితులలో అనవసరంగా జోక్యము కలిగించుకుంటే, త్రాగుబోతులకు ఆహూతి కావలసివస్తుంది కాబట్టి ప్రభుత్వము యీ విషయములో కొంత శ్రద్ధ తీసుకొని, ఎవరైనా ఉద్యోగస్థులు యిటువంటి information యిచ్చేటట్లయితే, దానికి ప్రభుత్వము తగినరక్షణ, సహాయము చేయవలసి వుంటుంది.

కాబట్టి నేనుచెప్పిన యీ మూడు నాలుగు విషయాలు ప్రభుత్వము ఆచరణలో పెట్టినట్లయితే, త్రాగుడు అరికట్టటానికి అవకాశము వుంటుంది.

మరొక విషయము. కేంద్రప్రభుత్వవారు, దేశము అంతటాకూడా యీ మద్య పాననిషేధము అమలుపరచేటట్లుగా చేస్తే, రాష్ట్రాలలోకి border Stateలో నుంచి వచ్చే smuggling కూడా చాలామట్టుకు తగ్గిపోతుందని నా అభిప్రాయము.

SRI S. RANGANATHA MUDALIAR : Mr. Deputy Speaker, Sir, when I listened to the speech of Sri A. Kaleswara Rao, I was reminded of the great enthusiasm among the Congress people at the time when the policy was initiated by the composite Madras Government. But I wish to submit that Mr. Kaleswara Rao does not represent the Congress opinion as it is. From a perusal of the Ramamurthi Committee Report, I find a number of names of Hon. Gentlemen, who are members of this House at present, who have given the opinion that Prohibition as a policy is a failure. The only way to turn away the addicts from the drink evil is by educating them and improving their economic condition. as there is no moral urge on the part of the public to put down Prohibition. Most of the Hon. Members when they gave their opinion to the Ramamurthi Committee, gave their considered opinion from their convictions. On the question whether Prohibition was responsible for such malpractices as illicit distillation, smuggling and consumption of other deleterious substances, they gave a unanimous opinion that the old toddy was replaced by an injurious illicit arrack and other pernicious drinks and that by the Prohibition policy the standard of living of the drinking classes has not improved even in the least. They said it, and it is the opinion of great men like Dr. Lanka Sundaram and Sri Pappu Somasundaram about whose motives nobody can say anything.

AN HON. MEMBER : They are not Congressmen.

SRI S. RANGANATHA MUDALIAR : What about Congress members who are here in this House who gave their unconcealed and emphatic opinion that the Congress policy, so far as Prohibition was concerned, was a failure. Never mind about Dr. Lanka Sundaram and Sri Pappu Somasundaram. The condition, according to the opinion of the Congress members, is just as it was before, if not worse ; the health of the people has worsened and their economic condition has become still worse. The reasons why the general

public do not give their active support to the Prohibition policy, have been analysed by the Ramamurthi Committee and they have been incorporated in the letter sent to the Government of India and which has been placed on the table of the House. These reasons have been extracted from the Ramamurthi Committee Report and enumerated on page 8 of that letter and I do not want to repeat them here. According to that report, the enthusiasm even among the Congressmen has considerably cooled down and the apathy and indifference of the public in regard to this Prohibition is notorious. What is the method adopted by this Government? This Government, unfortunately, seems to have a pathetic belief in coercive legislation and more coercive enforcement of that legislation. It is a known fact that coercive legislation leads only to demoralization among the offenders and criminals become hardened by more severe fines and more severe terms of punishment. In view of the persistent demand of recent times for more and more reformatory schools and in the view of the demand that even jail administration must be given to the Welfare Department, there is absolutely no use in resorting to coercive legislation.

The other alternative that is contemplated by this Government seems to be the allurement of neera, neera societies or neera shops. If the Government were to adopt that policy, it will be only suicidal. So far as Andhra State is concerned, neera is not known among the people even as a drink and it may not be so popular as it is in Tamil Nad. Secondly, neera has its own season, i.e., February to May. What will the people do after the neera season is over? They will resort to illicit arrack. And all neera that may be produced may not be sold. What about the surplus? It will have to be destroyed. And who is to supervise that destruction? A separate establishment may be necessary and separate establishment means additional cost to the State which has already a deficit budget. Therefore, my submission is that a graded Prohibition policy or some other alternate

Sri S. Ranganatha Mudaliar] [1st August 1955

method will not be unconstitutional. Even the directive principle of the Constitution is not that Prohibition must be taken up immediately, but Prohibition should be the ultimate goal of the Government. Even Gandhiji suggested only a constructive method of approach in regard to Prohibition policy and that is adopted by several States. And human nature being what it is, in Andhra or in Madras it is no better nor worse than anywhere in the world and there is no use expecting the addicts to get reformed by means of legislation and by coercive measures we cannot expect to effect any improvement. On the other hand, I would submit, the Government may resort to a method of constructive line of endeavour, viz., bystarting Statewide temperance programme and organization, and educate the lower middle classes and poorer classes which will give them dividends in the long run. Thank you, Sir.

Sri B. APPA RAO :—ఉపాధ్యక్షా! ఈ ప్రొహిబిషను విషయము చర్చ చేయడానికి బహుతక్కువ టైము కేటాయించారని నా అభిప్రాయము. సమాజంలో చాలా అల్లకల్లోలము చేస్తున్నటువంటి, వివిధ అభిప్రాయభేదాలు కలుగచేస్తున్నటువంటి పద్ధతి ప్రొహిబిషను. Act ను అమలు జరుపడము విషయంలో వున్నటువంటి అభిప్రాయభేదాలు కూలంకష్టంగా చర్చించడానికి ఈ సమయము చాలదు. అప్పటికి అవకాశమునుబట్టి తప్పనిసరిగా ఏమైనా కొన్ని సూచనలు చేయాలనిచెప్పి నేను ముందుకువచ్చాను. ఇక్కడ ప్రసంగాలు చూస్తుంటే ముఖ్యముగా కమ్యూనిస్టుపార్టీ మిత్రుడు శ్రీమేను వెంకటేశ్వర్లుగారు గోబెల్సుగారి అపరావతారమేమో అని అనిపించుకొంటున్నారు. ప్రభుత్వపార్టీలో అభిప్రాయభేదాలు గలుగచేయాలని ఆయన వుపన్యాసములో ప్రయత్నించారు. కాని ఒక్కవిషయము మాత్రము ఆయన గుర్తుంచుకోవాలని నేను మనవిచేస్తున్నాను. త్రాగుడు చెడ్డదని అన్ని సమాజాలుకూడా నిర్ణయించిందే. సిద్ధాంతరీత్యా దానిలో అభిప్రాయభేదాలు ఎవరికిలేవు. దానిని అమలుజరిపించే విధానములోనే మార్పు కావాల. మేము కొంతకాలము కాంగ్రెసువాదులుగా వున్నప్పటికి కాంగ్రెసు ప్రభుత్వములో వున్నటువంటి వారితో మాకు అభిప్రాయభేదాలు వచ్చాయి. టాడీ షాపుల్స్ వృత్తులు కలుగజేసే విధానాన్ని అమలుపరచమనే విషయంలో

వచ్చాయి. మద్యపాననిషేధ విధానాన్ని సఫలము చేయడమే మాకు ప్రధానం. కమ్యూనిస్టులు దానిని విఫలము చేయడానికి ప్రయత్నించారు. అందువల్లనే ఇద్దరము కలసి టాడి టేపర్సు సత్యాగ్రహము నడుపలేకపోయిన సంగతి మరొకపర్యాయము కొప్రేడుగారి దృష్టికితెస్తున్నాను. అసలు అభిప్రాయభేధములు సిద్ధాంతములోని మూలసూత్రములలోనే వున్నవి. యునైటెడు డెమోక్రాటిక్ ఫ్రంటు ప్రోగ్రాములో కాంగ్రెసుపార్టీ ఆవిషయమును గుర్తించి స్పష్టముగా హామీఇచ్చింది. ప్రభుత్వము గీత పనివారలకు వృత్తులు కలుగజేస్తామని హామీ ఇవ్వడముతోనే మాకువున్న సంశయము తొలగిపోయింది. దీనిని గురించి పికెటింగులు జరుగుతున్నప్పుడు దేశంలో మహాత్మాగాంధీ నాయకత్వముక్రింద స్వరాజ్యవుద్యమములో బాలుడిగా ప్రవేశించిన వారిలో నేను ఒకడిని. ఈ చట్టముపెట్టి నప్పట్నుంచి ఉన్న ఒక కేసు ఇప్పటికి చింతపల్లిలోవున్నది. అది మంత్రిగారి దృష్టికి తీసుకురాబడింది. ప్రయత్నము చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వము ఒక విషయాన్ని గుర్తించాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వోద్యోగులు దుర్నీతికి, అవినీతికి, ఆలవాలమైనపుడు ఈ మహత్తరమైన సంస్కరణ సాధించాలంటే ప్రభుత్వోద్యోగులపై ఆధారపడి లాభము లేదనిమాత్రం మనవి చేస్తున్నాను. అది ప్రొహిబిషనుశాఖ కానీయండి, పోలీసుశాఖ కానీయండి. తప్ప త్రాగి కొంచము ఎక్కువ లంచాలను తీసుకొని, ప్రజలను హింసించకమానరు. ఇది మానుకోవాలి. నీతివంతులు దీనిని ద్వేషించేటటు వంటి ప్రజలు ప్రపంచములోను, ముఖ్యముగా ఆంధ్రరాష్ట్రములోను, ప్రతితావులోనూ వున్నారు. ఆ ప్రజల సహకారము ప్రభుత్వము తీసుకోడానికి ఎందుకు వెనుకంజ వేస్తున్నదో నాకు బోధపడడములేదు. మహాత్మాజీ ప్రజలమీద విశ్వాసము పెట్టుకొని ముందుకువచ్చారు. కాబట్టి ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ప్రజల సహకారం ప్రతి జాగాలో తీసుకోవాలి. మద్యపానాన్ని అరికట్టుకోవాలి అంటే ప్రభుత్వము కొన్ని emergency సందర్భాలలో, ఫుడ్ కమిటీలుపెట్టి ముందుకువచ్చి కొంతవరకు ప్రజలకు సేవచేసుకున్నట్లే, ప్రజలద్వారా సహకారానికి అవకాశము కలుగుతుంది. ప్రభుత్వము ప్రజలు ఇచ్చినటువంటి డబ్బును waste చేయడము, జరుగుతోంది దానిని గుర్తించకుండావున్నది. ప్రజల సహకారంపొంది ఇటువంటి మహత్తరమైన సంస్కరణలు సాధించడానికి గాంధీజీ చెప్పిన విధానములను ఆచరించాలి. గాంధీజీ పేరుతో అమలు జరుపుతున్నటువంటి ఈ శాసనం పేర అక్రమాలు జరుగుతుంటే బాధగావున్నది. దీనివల్ల అనేకబాధలు పడడము

జరుగుతోంది. గీతకార్మికులకు ఒకవృత్తి చూపిస్తే వారు బ్రతుకుతారు. మద్య నిషేధము సఫలము చేయాలనుకునేటటువంటి ప్రజలయొక్క సహకారము తీసుకుంటే ప్రయోజనము ఉంటుంది అని చెప్పి మరొక పర్యాయము ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. పంచాయతీలు అనుకోండి, ప్రయివేటుగా వున్నవారు అనుకోండి, కాంగ్రెసేతరులు కానివ్వండి, కాంగ్రెసు వాదులు కానివ్వండి, దీనికి సహకారము ఇచ్చేవారు చాలామంది అన్నిప్రాంతాలలోను వున్నారు. ఎక్కువ ప్రభుత్వోద్యోగుల మీద ఆధారపడకుండా వారి సహాయముతోనే దానిని జయప్రదము చేయాలని ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను. గీత వృత్తులవారికి ఇచ్చినటువంటి వాగ్దానాన్ని త్వరగా చెల్లించి, ప్రభుత్వం తక్షణము వారినిగురించి స్కీములు అమలుపెట్టి ఈ సమస్యను పరిష్కారము చేయమని మరొకపర్యాయం కోరుతున్నాను.

* SRI S. BRAHAMAYYA :—గౌరవనీయ ఉపాధ్యక్షా, మద్యనిషేధ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన యీ డిమాండును నేను బలపరుస్తున్నాను. దీనికి రు. 37,35,000 లు కేటాయించారు. అందులో District execution establishment క్రింద రు. 35,25,000 చూపించారు. ఇప్పుడు ఈ శాసనము అమలు జరగడంలో జయప్రదము కాలేదన్న ఉద్దేశ్యముతో తిరిగి యీ శాఖను పోలీసువారికి అప్పగించనున్నట్లుకూడా మంత్రులు ప్రకటనచేయుటయే కాకుండా వారు ఒక నిర్ణయానికికూడా వచ్చినట్లు తెలుస్తున్నది. పోలీసుశాఖకు ఇది అప్పప్పుడు ఇంత మొత్తము అవుతుందా అన్న సందేహము నాకు కలిగింది. అది వేరె విషయము. వుమ్మడి మద్రాసు రాష్ట్రములో ఇది అమలు పరచటానికి శాసనము చేయబడింది. మద్యనిషేధాన్ని అమలు జరిపించటానికి గట్టిప్రయత్నాలుచేస్తూ వచ్చారు. అయినా యిది సక్రమంగా, జయప్రధంగా అమలు జరగలేదన్న ఉద్దేశ్యము ఆ ప్రభుత్వానికి యిప్పుడు ఆంధ్రప్రభుత్వానికికూడా వున్నది. అందుచేత ఎప్పటికప్పుడు దీనిలోవున్న మంచిచెడ్డలను తెలుసుకోవాలన్న ఉద్దేశ్యముతో ప్రభుత్వం ఉంటోంది. శ్రీ రామమూర్తి కమిటీ వేయడంలోగల ఉద్దేశ్యముకూడా అదేనని నా అభిప్రాయము. అయితే రామమూర్తికమిటీ తమ విద్యుక్త ధర్మమును నిర్వహించుకోలేదు. ఏదో 4, 5 వోట్లకు తిరిగి వారికి వున్నటువంటి అభిప్రాయాలను ఆ రిపోర్టులో వ్యక్తపరచినట్లు నాకు స్పష్టంగా తెలుసును. ప్రజానీకముయొక్క అభిప్రాయంకూడా అదే. రామమూర్తి కమిటీని వేయకుండా వున్నట్లయితే నేడు రాజకీయపార్టీలలో ముఖ్యముగా ఈ కమ్యూనిస్టుపార్టీ దానికి

యిటువంటి ప్రచారము చేయడానికి అవకాశము కలిగియుండేది కాదు. మద్యనిషేధము సరిగా అమలు జరగలేదన్న మాటతో ఎవరూ ఏకీభవించరు. అదిపొరపాటు అయిన విషయము. ఏ గ్రామాల్లోకి వెళ్ళినా మీరు ప్రత్యక్షముగా చూడవచ్చు. కూర్మయ్యగారు చెప్పినట్లు ఆడవాళ్ళను పిల్లలను వెళ్ళి అడగండి. ఈరోజున మద్యనిషేధము అమల్లో వుండబట్టే "మా కుటుంబంలో సక్రమంగా ఖర్చు గడచిపోతున్నది, మాకు కూడు, గుడ్డకు ఎక్కడా కొరతలేదని" చెబుతున్నారు. అటువంటి సందర్భంలో మద్యనిషేధము పూర్తిగా జయప్రదంగా అమలు జరగలేదన్న విషయంతో ఏకీభవించేది ఎట్లా? ఈ శాఖలో అవినీతి పెరిగింది అన్న విషయం సోదరులు మనవిచేసినట్లు నేనుకూడా మనవిచేస్తున్నాను. అందుకుగాను ఈశాఖను పోలీసుశాఖకు అప్పగిస్తామని మంత్రిగారు అన్నారు. అయితే యింతవరకు జరుగుతున్న విషయాల్లో పోలీసువారికి మద్దతుకూడాలేదని మంత్రివర్గము వారియొక్క అభిప్రాయము అయివుండవచ్చును.

Police శాఖకూడా దీనిలో కలసివున్నది. వారి ఉభయుల సహకారముతోనే యిందులో అవినీతికి పాల్పడడం జరుగుతున్నదని నేను చెప్పుటకు వెరిచేదిలేదు. ఎందుచేతనంటే పట్టణములలోవున్న సంగతి మనకు తెలుసు. ఈ పోలీసువారు బైటవుంటారు. నెలకొకరోజున ఈ Prohibition Department వాళ్లు కేసులు పట్టుకుందామనే ఉద్దేశ్యములో బయలు దేరుతారు. ముందుగానే పట్టణములో ఉండే పోలీసుశాఖవారు వారికి information అందజేస్తారు. అక్కడితో అందరికి తెలిసినవిషయమే. నాముందు మాట్లాడిన సోదరులు ప్రజా సహకారముకూడా ఎందుకు తీసుకోకూడదని అన్నారు. నిజమే. ప్రజా సహకారము కావాలి, ప్రజలతో కూడిన సలహా, సంఘములు ఏర్పాటుచేయాలి. అప్పుడే ఈ మద్యనిషేధము పూర్తిగా అమలు జరగడానికి అవకాశము కలుగుతుంది. అవసరము అయినట్లయితే మంత్రులుకూడా ఈ prohibition విషయములో సరిగా అమలు జరుగుతున్నదీ లేనిదీ మారువేషాలతో వెళ్ళి తెలుసుకోవాలి. అప్పుడే జయప్రదము అవుతుంది గాని లేకపోతే కాదు. ప్రతిపక్ష నాయకుల విమర్శలకు మనము గురిఅగుటకు కారణము ఇదే. ఈ డిపార్టుమెంటు పూర్తిగా అవినీతికి పాల్పడిన కారణముచేత మనము ప్రతిపక్షుల విమర్శలకు గురి అగుచున్నాము. అందుచేత ఈ ప్రభుత్వమువారు శ్రద్ధతీసుకొని ప్రజల సలహా సంఘములు వేసినట్లయిన ఇది అమలు జరుగుతుంది. ఇప్పుడు ex-tappers విషయములోకూడా ప్రభుత్వము నిరా

Sri S. Brahmayya] [1st August 1955

విధానము అని, కొన్ని సహకార సంఘములు పెట్టి తాటిబెల్లం పరిశ్రమ చేసుకోడానికి అవకాశము కలిగిస్తున్నారు. అవికూడా సక్రమంగా జరగడములేదు. వారికి తాటిబెల్లం చేసుకోడానికి సహాయము చేశాము అని అంటారు. అంతేగాని ఈ విషయములోకూడా ఎంత అవినీతి జరుగుతున్నదీ గమనించాలి. నేడు గీత కార్మికులు ఆకలిమంటలతో బాధపడు చున్నారు. ప్రభుత్వము అటువంటి అవకాశము కల్పించిందని అనుకోవలసి వస్తున్నది. పట్టణములో వారికి అప్పగించిన ఈ తాటిబెల్లం పరిశ్రమ రూపేణా వారు కల్లు కల్లుగా అమ్మి బజారులోకి వెళ్ళి మణుగులలెక్క తాటిబెల్లంకొని ఇది మేము తయారుచేశాము అని గవర్నమెంటుకు తెలియజేస్తున్నారు. ఇది అందరికీ తెలిసినవిషయమే. కాని అది అమలు జరగడానికిగల మార్గాలను అన్వేషించుటలో ప్రభుత్వము ఎందుకు శ్రద్ధతీసుకొనుటలేదు అనేది నాకు విచారకరముగా నున్నది. తరువాత ఈ సలహా సంఘములు కాకుండా ప్రభుత్వము కొంతవరకు తాలూకాకు ఒకరిని ప్రచారకులుగా వేసిన బాగుండును. దానికి ఎక్కువ ఖర్చుకూడా కాదు. 35 లక్షలు కేవలము ఈ డిపార్టుమెంటుకు ఖర్చుపెట్టే పరిస్థితులలో తాలూకాకు ఒకరిని ప్రచారకులుగా వేసి మద్యపానము వలన కలుగు నష్టములను ప్రజలకు తెల్పినట్లయితే ఇంకా ఎక్కడెక్కడ ఈ పద్ధతి సరిగా అమలు పరుచుటలేదో ఆచూకీ ప్రభుత్వమునకు తెలియపరచడానికి వీలుంటుందని తెలియజేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

* SRI D. V. SUBBA RAO :—ఉపాధ్యక్షా, వెంకటేశ్వర్లుగారి కోతతీర్మానాన్ని బలపరుస్తూన్నానుకాని మంత్రిగారి డిమాండును బలపరచడానికి సాధ్యపడడములేదు. కారణము ఏమిటంటే ప్రొహిబిషన్ పెట్టినతరువాత ఇది వరకు కంటె త్రాగుడు ఇంకా ఎక్కువ అయినదని ప్రజలందరూ ఒప్పుకున్నదే. రామమూర్తి కమిటీ శిపార్సులు వచ్చినతరువాత అది మంత్రివర్గానికి వ్యతిరేకముగా ఉన్నదనే అభిప్రాయముతో రామమూర్తి గారికేమి తెలుసు, High Court Ju lge సత్యనారాణ గార్కి ఏమి తెలుసు అని కాశేశ్వర రావుగారు, కూర్మయ్యగారు అనడములో అర్థము లేదు. అటువంటి గొప్ప ఉద్యోగస్థులనువేసి వారు వేలకొలది జనముదగ్గర సాక్ష్యము తీసుకొని తయారుచేసిన రిపోర్టు. వారి అభిప్రాయముతో వ్యతిరేకముగా ఉన్నంత మాత్రాన తూలనాడడముగాని నిందించడముగాని అర్థములేనిపని. ఇప్పుడే

1st August 1955] [Sri T. V. Subba Rao

ఈ క్రొత్త ఆక్షేపణవింటున్నాముగాని ఇదివరకులేదు. ఈ పద్ధతిలో లక్కరాజా సుబ్బారావుగారి Land Reform మీద వేశారు. ఈ రిపోర్టుకూడా ఆలాగే త్రోసిపారేస్తారు. గవర్నమెంటుకు ఎంతమాత్రము యిష్టములేకపోయినా ఏ కమిటీ రిపోర్టు అయినా యీవిధముగా త్రోసిపారేస్తారన్నమాట. అట్లా త్రోసిపారేస్తుంటే ఈమంత్రివర్గముమీద ప్రజలకు ఏవిధమైన నమ్మకము ఉండదు. కమిటీలు వేయడము ఆ Committeereports కాగితాలుక్రింద పారవేయడము అవుతున్నది. అయితే ఇప్పుడు ఈప్రొహిబిషన్ పెట్టారు. ఆ ధర్మము మంచిదే. ఆ ధర్మములో ఎవరికీ చెడ్డాభిప్రాయము లేదు. కమ్యూనిస్టు అయినా కాంగ్రెసు అయినా ఇంకేపార్టీఅయినా త్రాగడము కట్టివేయాలని ఒప్పుకుంటారు. అయితే త్రాగడం కట్టివేయడానికి సర్కారువారు అవలంబించిన సాధనవిధానముతో అభిప్రాయభేదము ఉన్నది. ఇప్పుడు నిజముగా త్రాగుడు కట్టివేయవలసినదే. అయితే ఈ గవర్నమెంటువారు వేసిన మందువల్ల ఈ వైద్యమువల్ల ఈ కాంగ్రెసువైద్యమువల్ల ఎట్లా ఉన్నదంటే కొండనాలుకకు మందువేస్తే ఉన్ననాలుకవూడినట్లుంది. అందుచేత యింకా ఎక్కువ అయిపోయింది. ఇదివరకు గ్రామానికి ఒకటిరెండు బట్టీలుఉంటే ఇప్పుడు ఇంటి ఇంటికి బట్టీ అయిపోయింది. ఇది Cottage industry క్రింద develop అయినది. కారణము ఏమిటంటేపుండు ఎక్కడఉంటే మందు అక్కడవేయడంలేదు. అసలు నైతికముగా ఆర్థికంగా సాంఘికంగా ఈ గీతపనివారి స్థాయి పెరిగితేగాని అప్పుడు త్రాగుడు మానరు. ఒక్క ఉదాహరణ చెప్పుచున్నాను. మామూలుగా పాలేరువాడు గోచీపెట్టుకొని ఉంటాడు. వాడు మామూలుగా మనము ఇంట్లో కాఫీత్రాగినట్లు వీధిలో ముంతపట్టుకొని త్రాగడానికి అనుమానించడు. అతనికొడుకే తాలూకా ఆఫీసులో గాని కలక్టరు ఆఫీసులో గాని గుమాస్తాగాఉంటే "నాన్నా ఇక్కడ త్రాగకూడదు లోపలికివెళ్లు తహశీల్దారుగారు వస్తున్నారు" అని లోపలకు పంపిస్తాడు. అప్పుడతను గోచీపెట్టడు మోకాలువరకైనా పంచకట్టుతాడు. అందుచేత ఆర్థికంగా సాంఘికంగా స్థాయి హెచ్చినట్లయితే కొన్నాళ్లకు వాళ్ళే మానేస్తారు. అందువల్ల ఆర్థికంగా సాంఘికంగా వాళ్ళస్థాయి హెచ్చినప్పుడుగాని మీరు ఎంత కట్టివేద్దామన్నా, ఎన్ని Acts pass చేసినా లాభములేదు. అంతకన్నా కేసులు ఎక్కువ కావటము డబ్బు ఎక్కువఖర్చు కావడముతప్ప లాభమేమిలేదు. వెనుకటికి ఒక సామెత ఉన్నది. కొల్లేటిలో పండే పంటగాని చచ్చేదున్నలుగాని లెక్కలేవా అన్నాడుట. గవర్నమెంటు దీన్ని ఎక్కువఖర్చుపెట్టి రిపోర్టు తెచ్చుకోవడముకాని ఇదివరకు కంటె ఎక్కువయినదని ప్రజలు గ్రామాలలో అనుకుంటున్నారు. ఆ మాట చెవికివినిపించుకోకుండా prohibition succeed అయినది

succeed అయినది అని artificial గా లేని సంతోషము తెచ్చుకొని తృప్తిపడితే లాభములేదు. దానిలో అర్థములేదు. క్షయదగ్గవాడికి చచ్చిపోయేముందు ముఖము కళగానుంటుందని డాక్టర్లు చెబుతారు. అందువల్ల ముఖము బాగానే ఉంది పరవాలేదు అని తెలివిలేనివాడు అనుకుంటే లాభములేదు. అదేవిధముగా రిపోర్ట్సు క్రింది ఆఫీసర్లను వ్రాయమంటే బాగా వ్రాస్తున్నారు. కాని లోపల దేశము కుళ్ళిపోతోంది. అందుచేత పుండు ఎక్కడవున్నదో మందు అక్కడవేయడమువాని ప్రభుత్వము prohibition ను అమలుజరుపుతున్నారు. Successful గా అమలు జరుగుతున్నది అంటే అర్థము ఏమిటి. ఈమధ్యనే చీరాల వేటపాలెంలో మంత్రిగారు ఉపన్యాసము యిస్తూ అందులో చెప్పారు, ప్రొహిబిషన్ సరిగా అమలుజరగడము కోసము అవుసరమైతే మలబారు పోలీసులను పంపిస్తాము అని. కాని మలబారు పోలీసులను పంపిస్తే ఒకవిధముగా జయప్రదముగా అమలు జరుగుతుంది నిజమే. ఎందుచేతనంటే అందులో అందరూ త్రాగేవాళ్ళే కనుక ఊళ్లో త్రాగేవాడికి ఏమీ లేకుండా వాళ్ళే త్రాగేస్తారు. ఆవిధముగా త్రాగుడులేకుండా చేయగలరు. పైగా బట్టీలు పెట్టకుండా ఉంటే వాళ్ళకు సప్లయిచేయడానికైనా బట్టీలు పెట్టమంటారు. త్రాగుడుమాత్రము ఎల్లయ్యకు పుల్లయ్యకు దొరకదు. కనుక అటువంటి అర్థములేని ప్రయత్నములవల్ల దేశములో త్రాగుడు కట్టిపేద్దాము అనుకొనుట చాలా పొరబాటు.

నీరా స్కీముఉన్నది. పని కల్పించడముకొరకు నీరాస్కీము పెట్టాము అన్నారు. కాని ఎన్నాళ్లనుంచి ఈ స్కీము పెట్టారు? నందికొండ ప్రాజెక్టు కట్టిస్తున్నాము. హారాకుడు కట్టిస్తున్నాము అనే గాని నీరాస్కీము అమలు జరుపుటకు ఇంత ఆలస్యము ఎందుకు? ఒకతాలూకాకు యిస్తారు, Chief Minister గారు ఉన్న తాలూకాకో వారి మేనమామ recommend చేసిన తాలూకాకో యిస్తారు. ఇంకొక తాలూకాకు యివ్వరు. ఇందులోకూడా ఈ discrimination ఎందుకు ఉండాలి. నీరా అన్ని తాలూకాలకు యివ్వనక్కరలేదా? ఇంకొకచిత్రము. తీపికల్లు తీయుటకు permission ఇచ్చినచోట్ల పుల్లకల్లు తీశాడని కేసులు పెడుతున్నారు. దానిలో ఒక inherent difficulty అంతర్గతంగా ఒక అసాధ్యమైన చిక్కు ఉన్నది. కల్లుతీస్తాడు. చెట్టుకు కుండ కడతాడు. కుండకట్టబోయేముందు సున్నము వ్రాయాలి. నేను వకీలును గనుక రోజూ కేసులు చేస్తూఉంటాను. కనుక అనుభవమునుబట్టి చెప్పుచున్నాను. సున్నము వ్రాస్తేనే గాని తీపికల్లు తయారుకాదు. అయితే ఎంత సున్నము వ్రాయాలి అన్నది ఎవరికి తెలియదు. సున్నము వ్రాయలేదు తీపికల్లుకుబదులు పుల్లకల్లు తీశాడని

కేసులు పెడతారు. ఆకేసు స్వయంగా Deputy Prohibition Officer గారే స్వయంగా పట్టుకొని కేసుపెడతారు. ఎంత సున్నం త్రాయాలో మీకు తెలుసా ? నాకు తెలియదు. ఈ గీసే వాడికి ఎంతసున్నము త్రాయాలో తెలియదు. కేసుపెట్టిన ఆసామికి ఎంతసున్నము త్రాయాలో తెలియదు. Cross-examination చేసే వకీలుకు నాకు ఎంతసున్నము త్రాయాలో తెలియదు. Judgment చెప్పే Magistrate కు ఎంతసున్నము త్రాయాలో తెలియదు. ఈ కేసు ఎట్లా నెగ్గుతుంది. ఇది అంతా ఎట్లున్నదంటే వంకాయకూరలో ఉప్పుఎక్కువవేసినదని భార్యమీద కేసుపెట్టినట్లున్నది. ఎంతవేయాలో rule ఉన్నదా ? సైన్సు ఏమన్నా చెప్పిందా? ఏమీ లేనిదే కేసుపెడితే అర్థము ఏమిటి? ఆపైన ఏచెట్టుకు ఎంతకల్లువచ్చేది limit ఉన్నదా. ఒకమాటు ఎక్కువకల్లు, ఇంకొకమాటు తక్కువకల్లు రావచ్చు. ఆ కుండసైజు ఏమన్నా లెక్కఉన్నదా. దానికి limit లేనప్పుడు కేసు ఎట్లానెగ్గుతుంది. అందుచేత అసలు సున్నము త్రాయలేదు అని రుజువుఅయితే తప్ప కేసుపెట్టవద్దని నా మనవి. కాని ఇదివరకు మాదిరిగా ఇప్పుడు త్రాగడంలేదు అని కూర్మయ్యగారుచెప్పారు. అయితే ఈ మధ్యన హరిజనవాడలకు బహుశా వెళ్లలేదేమో. శుభ్రంగా ఇదివరకుకంటే ఎక్కువ త్రాగుచున్నారని అందరు చెప్పుచున్నారు. మనము కూడా చూస్తూనేఉన్నాము, కనుక త్రాగడము లేదనుకొనుట భ్రమతప్ప ఏమీ లేదు. ఇప్పుడు మన Members ఉన్నాము. మనలో చాలామంది త్రాగడము లేదు అంటే అర్థము ఏమిటి ? మనకు కూడుగుడ్డ, వేషభాషలున్నాయి. కాబట్టి సాంఘికంగా స్థాయిఉన్నది కాబట్టి త్రాగడములేదు. అయినా త్రాగినా రహస్యముగా త్రాగుచున్నారు. కాని బైటికి త్రాగడములేదు. అందుచేత సమాజములో అట్టడుగున నున్నవాళ్లు త్రాగుచున్నారు. మిగతావారు త్రాగడములేదనుకొనుట పొరబాటు. అందుచేత విఫలమైన Act అమలు పరుచుటకొరకు ఈ మంత్రిగారి డిమాండుకు మా పార్టీ తరపున నేనుఇచ్చే present ఏమటంటే మన వెంకటేశ్వర్లుగారి కోత తీర్మానము. చెడిపోయిన బ్రాహ్మణునకు చచ్చిపోయిన ఆవును దానం చేసినట్లే ఈ విఫలమైన Act కు ఈ కోత తీర్మానమే బహుమానము.

1-30 p. m.

MR. DEPUTY SPEAKER : —I now adjourn the House to meet again at 2-30 p.m.

(AFTER LUNCH 2-30 p. m.)

(Mr. Speaker in the Chair)

* SRI B. AUDINARAYANA :—అధ్యక్షా, ఈనాడు Prohibition ఏవిధంగా జరుగుతుందని ఒకసారి వెనుకకు తిరిగి చూచినట్లయితే ఏ పేద ప్రజల కోసము, వారు సుఖముగా, ఆరోగ్యంగా వుండడానికి, వాళ్ళ ఆర్థిక పరిస్థితులు

Voting of Demands for Grants (Contd.)

Demand II—State Excise Duties.

Sri B. Audinarayana] [1st August 1955

బాగు పడాలని ప్రభుత్వం ఇది పెట్టిందో, అది తిరిగి యీనాడు వ్యతిరేక పద్ధతులపైన వున్నదని చెప్పి నేను మనవి చేస్తున్నాను. పూర్వం ఏవిధంగా బజార్లోకి పోయి లేదమాకీ గాలిలోకి పోయి త్రాగి వస్తూవుండేవారు. ఈనాడు అది కాకుండా స్వంతంగా స్వయంగా తయారు చేసుకునే అలవాటు వచ్చిందని నేను మనవి చేస్తున్నాను. గ్రామాలలో చూచినట్లయితే పూర్వం వాళ్లు ఎక్కడో పని చేసుకుని అమ్మిన దుకాణాలలో వాళ్లు త్రాగి వస్తుండేవారు. ఇప్పుడిది అవసరం లేకుండా ప్రతి గ్రామంలో కూడా తయారు చేసుకునే విధానం జరుగుతున్నది. కాని ఇది అరికట్టే దానికి Prohibition staff వున్నది. అది ఎట్లా వున్నదంటే Prohibition staff వాళ్లకు అనుకూలంగా జరుగుతున్నది గాని వాళ్ళకు వ్యతిరేకంగా ఈ పని మాత్రం జరుగ లేదని చెప్పి చెబుతున్నాను. ఉదాహరణకు విజయనగరం పట్టణంలో తీసుకున్నట్లయితే యీనాడు తయారుచేసేటటువంటి మనుష్యులకు Prohibition staff కు సంబంధం వున్నదంటే నెలకు రివాజు ప్రకారం యిస్తే తయారుచేసుకోడం త్రాగడం జరుగుతుంది. ఈ త్రాగినటువంటి వాళ్లు ఎక్కడైనా దొరికినట్లయితే కోర్టులో పెట్టి అడిగినట్లయితే నేరం ఒప్పుకొని 10 రూపాయులో ఎంతో జరిమానాలు చెల్లించుకొని మరల త్రాగడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ Prohibition staff కి తయారుచేసే వారికి ఒక విధమైన సంబంధమున్నది. నెలకి నాలుగో, ఆయిదో, పదో కేసులు అప్ప చెప్పాలి తప్పనిసరిగా. అందుకని వారికి కోర్టులో పిర్యాదు కండి అని చెప్పి వారిని అప్పచెప్పి కేసుల రూపేణా గవర్నమెంటువారికి ఋజువు చేస్తాం మీపని మీరు చేసుకోండి అని చెప్పడం జరుగుతున్నది. పైగా ఎవరైనా సరే అయ్యా తయారు చేస్తున్నారు అని రిపోర్టు మూలకంగా గాని personal గా గాని చెప్పినట్లయితే వెంటనే, వారు ఎక్కడెక్కడ తయారు చేస్తున్నారో చెప్పేముందుగానే యిల్లు చేరకుండానే తయారు చేసుకునే వాళ్ళకు తెలిసి, చెప్పిన వాళ్లకు ప్రమాదం ఎటునుంచి వస్తుందో చెప్పలేని పరిస్థితిలో మాత్రం యీ Prohibition వున్నది. ఈ Prohibition సక్రమంగా ప్రజలకు మాత్రం ఏవిధమైనటువంటి అనుకూలంగా లేదని చెప్పి మనవి చేస్తున్నాను. పోలీసువాళ్లను చూచినట్లయితే నిత్యం ఈ పోలీసు, Prohibition వాళ్లు త్రాగడం జరుగుతున్నదే గాని అరికట్టడం జరగడం లేదు గ్రామాలలో Prohibition staff వారి వాటా వారు వేసుకొని యథేచ్ఛగా తాటికల్లు ఈతకల్లు తయారుచేసుకుడానికి విడిచి పెడుతున్నారు. ఈ కల్లు తయారు చేసుకునేవాళ్లు గ్రామ మునసబులు, కరణాల దగ్గరకుపోయి మా వృత్తులు ప్రభుత్వం తీసుకుందని రక్షణ యివ్వాలంటే మీవాటా

మాకు యిచ్చి మీపని మీరు చేసుకోండి అని చెప్పడం జరుగుతున్నది. కొన్ని గ్రామాలలో మునసబులు ప్రభుత్వానికి తెలియపరచిన కేసులలోకూడా ఏ విధమైన action యింతవరకు తీసుకోలేదు. 1952 లో నేను యిలా జరిగిందని Prohibition Sub-Inspector కు report చేసి యింటికి వెళ్ళేలోగానే ఎవరు చెప్పారో గాని తయారుచేసే వాళ్ళకు కబురు తెలిసి నన్ను అడిగారు. గ్రామాలలో ఏ పని జరిగినా ప్రభుత్వ రక్షణ వుండదని నేను మనవిచేస్తున్నాను. గ్రామాలలో యీనాడు C. I. D. వాళ్లు చేసేది యేమిటి ? ఎవరైనా political parties వారువుంటే వాళ్లు ఏమిటి చేస్తున్నారు అని తిరుగుతున్నారుగాని, యీ త్రాగుడు మీద enquiry మాత్రంలేదు. ముఖ్యంగా యీనాడు కంచే చేను మేస్తుంది అన్నట్లు Prohibition, Police staff త్రాగడం తప్ప, లంచాలు తీసుకొని త్రాగుడుకు encouragement యివ్వడం తప్ప యింకో పని చేయడం లేదని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

SRI S.K.V. KRISHNAVATHARAM:- అధ్యక్షా, ఈ Demand ను బలపరుస్తున్నాను. మిత్రులు వెంకటేశ్వరులుగారు యీ Demand పై తీవ్రంగా విమర్శించారు. Prohibition ఆంధ్రప్రభుత్వం అమలు జరిపి తీరుతుంది. కేంద్ర ప్రభుత్వంయొక్క విధానం దీనిని విస్తృతంచేసి భారత దేశం మొత్తంమీద యింకా కట్టుదిట్టంచేయాలనే తరువాత యీ సమస్యమీద గత ప్రభుత్వం పడిపోయింది అని అందరికి తెలుసును. ఈ సమస్యమీద కూడా గత elections జరిగాయి. దానియొక్క ఫలితాలుకూడా మిత్రులందరికి తెలుసును. ఐనప్పటికికూడా యీరోజున యింకా మిత్రులు కొంతమంది శాసనసభ్యులు prohibition విఫలమయి పోయింది, దాన్ని రద్దుచేయాలనే వాదం, పిడివాదంచేయడం అనేదానికంటే అర్థరహితమైనది లేదు. శాసనసభ్యులయొక్క కర్తవ్యం Prohibition యే విధంగా కట్టుదిట్టంగా అమలుపరచాలో సూచనలు యివ్వవలయునేగాని ఎప్పటికప్పుడు Prohibition రద్దుచేయాలనే సమస్య లేకెత్తించడం భావ్యంకాదని, యీవిధానం సవ్యంగా అమలుపరచే బాధ్యత శాసన సభ్యులందరిమీద వున్నదని మనవిచేస్తున్నాను. మనంకూడా యీ Prohibition అమలుకు తగిన సహకారం ప్రభుత్వానికివ్వాలని చెప్పి నేను కోరుతున్నాను. ఈ విషయంలో చాల propaganda కూడా అవసరమైవున్నది. తాలూకాకు 1, 2 చొప్పున propagandists ను యేర్పాటుచేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. propaganda లేనిదే యీ Prohibition ఎక్కువ success అవదని చెబుతున్నాను. ఇందులో medical officers యొక్క, సహకారం కూడా చాలా

Sri S. K. V. Krishnavatharam] [1st August 1955

కావాలి. ప్రతీదానికీ కూడా మందులపేరిట ప్రతివారిచే permits యివ్వడం కూడా ఎక్కువవుతుంది. కొంతమంది డాక్టర్లు ప్రత్యేకంగా యీ పని చేస్తున్నారు కాబట్టి డాక్టర్లయొక్క సహకారంకూడా కావలసియున్నది. ప్రజల సహకారం కావాలన్నప్పటికీ, ప్రజలిచ్చిన సహకారం Department తీసుకోడంలేదు. ఎంత గౌరవనీయులైన మనుష్యులైనా ఎంత ఘరానా మనుష్యులైనాకూడా ఒక section ను please చేదామనే వుద్దేశంతో పూర్తిగా సహకారం చేయడంలేదు. తరువాత school curriculums లో పాఠ్యగ్రంథాలలో కూడా చిన్నప్పటినుంచి కూడా యీ మద్యపానం, దీనియొక్క చెడుఫలితాలగురించి చెబుతూ చిన్నప్పుడునుంచేకూడా బాలురను తయారుచేయాలని చెబుతూ advisory కమిటీల ద్వారా పనిచేయించాలని చెబుతున్నాను. తరువాత మునిసిపలు Sanitary Inspectors కుకూడా Police అధికారాలు యిచ్చి పంచాయతీ బోర్డుకు Special Police యిచ్చి యీ సిబ్బందిని పంచాయతీవాళ్ల ఆధీనంక్రింద ఉంచి కట్టుదిట్టంగా వాళ్లు కృషిచేయాలని చెబుతూన్నాను. తరువాత అమ్మోనియం వాడుతున్నారు. దానిని control చేయవలసినదని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI P. VENKATARAVANAPPA :—అధ్యక్షా, యీ మద్యపాన నిషేధ సమస్యను మన సోదరసభ్యులు చాలవిధాలుగా విమర్శించినారు. ముఖ్యంగా పూర్వము యీ త్రాగుడనేది వెనుకబడిన జాతులలోను బీద కూలీలలోను ఎక్కువగా ఉండినది. వారు యీ మద్యపాన నిషేధచట్టము వచ్చిన తర్వాత దానియొక్క బాగోగులను శ్రద్ధగా గమనించి వారు దానిని మానుకొని ఎక్కువ వృద్ధికి వచ్చినారు. ఐతే ఇప్పుడిది ఇంకొక విధముగా తయారైనది కొంతమంది దీనిని ఒకవృత్తిగా ఏర్పాటు చేసుకొని వారియొక్క స్వలాభము కోసము యీ సారాయి మొదలగు మత్తుపదార్థాలను చేయించుతూ వ్యాపారము మాదిరిగా నడుపుతున్నారు. ఐతే యీ త్రాగుడుతో వారు చెడిపోవడమే కాకుండా తమ సోదరులను తమ దేశమునుకూడా పాడుచేస్తున్నారనే విషయము వారు ముఖ్యముగా జ్ఞప్తి వుంచుకోవలెను. అప్పుడుగాని మనదేశము బాగుపడదు. ఈ త్రాగుడు వలన ముఖ్యముగా కొన్ని అవాంతరాలు జరుగుతూ వున్నాయి. దొంగతనముగాని బందిపోట్లుగాని లేదా కూనీలుగాని ఏ దుర్వ్యవహారముగాని జరుగవలెనంటే యీమత్తే కారణము. ఈ మత్తులేనిదే ఏమనిషి యీ కార్యాలు చేయుడానికి సాహసించడు. హృదయము మనస్సు సరిగా ఉంటే ఏ మనిషికూడా యీ పనులను చేయడు. కనుక యీ మత్తువలననే యీ చెడ్డకార్యాలన్నీ సంభవిస్తున్నవి.

ఐతే యీ Prohibition Department సక్రమముగా పనిచేస్తుందా అంటే దానిలో కొంతవరకు లోటువున్నదని చెప్పక తప్పదు. ఇందుకు కారణమేమంటే ప్రజల సహకారము లేకుండ పోవడము ఒక్కటి, రెండవది యీ ఉద్యోగస్థులలో కూడా స్వలాభము కొరకై లొంగి నా సోదరులు ఇదివరకు చెప్పినమాదిరిగా లంచగొండి తనమునకు పాలుపూలి వారికి అవకాశాలు యిస్తున్నారు. ఇటువంటి ఉద్దేశము లేకుండా ఎందుకోసము మనము యీ ఉద్యోగము చేస్తున్నాము, మనము శాశ్వతమైన కీర్తిని ఇహపరలోకములో సంపాదించుకొనవలెనంటే మన కర్తవ్యము సరిగా నెరవేర్చవలెనని తెలిసికొని ప్రతి ఉద్యోగస్థుడు తన కర్తవ్యమును సక్రమముగా నెరవేర్చవలెను. ఈ డిపార్టుమెంటును తీసివేయవలెనని కొంతమంది సోదర సభ్యులు మనవిచేసినారు. అది కేవలము పొరపాటు. ఇది శ్రద్ధగా జరుగునట్లు మనముకూడా కృషిచేసి దానిని బాగా అములుచేసేటట్లుగా మన మందరము చూడవలసి యున్నది. ఈ అవకాశమిచ్చినందులకు అధ్యక్షులవారిని అభినందిస్తున్నాను.

SRI G. BUSSANNA :— అధ్యక్షా, ఈ prohibition police, local police వాండ్లు కలిసి ఒక leader ను కట్టుకొని వారానికింతఅని మామూళ్లు తీసుకుంటున్నారు. ఆంధ్రరాష్ట్రము formation అయినతర్వాత కర్నూల్ district లోని ఆలూరు, ఆదోని తాలూకాలలో, అనంతపురం జిల్లాలోని రాయదుర్గం తాలూకాలో ఇంకా కొన్ని చిత్తూరు district లోని tamil areas లో ఆ భాషరాని officers ను depute చేస్తున్నారు. త్రాగినవానిని పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చి నీవు త్రాగినావా అంటే వాడు చెప్పేభాష పోలీసువాండ్లకు తెలియదు. పోలీసులు చెప్పేది వానికి తెలియదు. కనుక చాలా యిబ్బందిగా ఉంటుంది. Sub-Inspectors straight గా honest గా వుండేవాండ్లు కొందరు వుంటారు. అందరు లంచాలు తింటారని నేను చెప్పడములేదు. కొంతమందికి ఆ భాషతెలియక పోవడమువల్ల వాండ్లకు కష్టముగా వుంటుంది. కనుక వాండ్లభాష తెలిసిన S. Is ను మాత్రమే ఆ ప్రాంతాలకు వేయవలెనని కోరుతున్నాను. ఇంక కొన్ని విషయాలున్నాయి. ఈ అమ్మకము చేసేవాండ్లకు జబరదస్తీగా అమ్మమని పోలీసు డిపార్టుమెంటువాండ్లు చెప్పుతున్నారు. ఎందువల్లనంటే సారాయి చేసే వాండ్లు మాకు గిట్టడములేదు అందువల్ల మేము అమ్మకము చేయడము లేదంటే అమ్మి తీరాలని జబర్‌దస్తీగా అమ్మిస్తున్నారు. నాకు తెలిసినంతవరకూ కల్లుగీత పనివాండ్లకు గీతపని తప్పితే వారికి వేరేపని చేయుడానికి చేతకాదు. మాకు కల్లుగీత తప్పితే ఏమి తెలియదంటారు. కనుక వాండ్లకు గవర్నమెంటు ఏదైనా పనిచూపించాలని

కోరుతున్నాను. ఈ డిపార్టుమెంటులోని ఉద్యోగులు మాకీభాష తెలియదని పెద్ద officers ను అడిగితే అదిమాకు తెలియదు. గవర్నమెంటువారు తెలుగు ప్రాంతాలు అని declare చేసినారు తెనుగుభాష వచ్చినవాండ్లు అక్కడనే వుండాలని చెప్పుతారు. ఈ విషయములో ప్రభుత్వము శ్రద్ధతీసుకోవాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

THE HON. SRI A. B. NAGESWARA RAO:—అధ్యక్షా, 14 గురు గౌరవ సభ్యులచేత యీ మద్యపాన నిషేధాన్ని గురించి విమర్శలు, సూచనలు చేయబడ్డాయి. ఇవి హృదయపూర్వకముగా దేశములోవున్న ప్రజలందరూ బాగుపడాలనే అభిప్రాయముతోనే వారు విమర్శనలు చేశారని అనుకుంటున్నాను. ఇక్కడ కూర్చున్న 196 గౌరవనీయ సభ్యులలో ఒక్కరుకూడా యీ త్రాగడము మంచిదని చెప్పేవారు వుండరని నా అభిప్రాయము. కాని ఈ త్రాగుడు మాన్పడములో ప్రస్తుతము ప్రభుత్వము అమలు పరుస్తున్న విధానాన్ని గురించే వాండ్లవిమర్శ ఐవుంటుంది. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులైన సుందరయ్యగారు 1930-31 సంవత్సరములోనే సోదర సమితి సభ్యులుగావుండి చాగల్లు ఆశ్రమమునకు వచ్చి యీతచెట్లను కొట్టి 1931 సంవత్సరములో జైలుకు వెళ్ళారని వారికి కొంచెము జ్ఞాపకము చేస్తున్నాను. అప్పుడు యీతచెట్లు ఎందుకు కొట్టారో 1921 వ సంవత్సరము నుంచి కాంగ్రెస్‌లోవున్న నాబోటి సేవకులకు తెలుసును. 1921 వ సంవత్సరములో మొట్టమొదట యీ ఉద్యమము వచ్చినప్పుడు కల్లుదుకాణాలదగ్గర picketing చేసి వారియెడల మాట్లాడుతూ వున్న దుర్భాషలు, వారిపై కొన్ని కొన్నిచోట్ల మలమూత్రాలు వంటివిమీదవేస్తూ నోటిలో మాత్రము కూడా పోసినరోజులు వున్నాయని సభ్యులకు మనవిచేస్తున్నాను. ఇవి అన్ని మన ప్రభుత్వముకాక పరాయి ప్రభుత్వము వున్నప్పుడు జరిగిన పనులు కాని అదృష్టవశాత్తు మహాత్మా గాంధీగారి నాయకత్వము క్రింద దేశములో నడుపబడుతున్న సత్యాగ్రహ సమరాలలో లేక యితర సమరాలలో ఇక్కడవున్న చాలమంది సభ్యులు పాల్గొన్నారు. గాంధీగారి నిర్మాణ కార్యక్రమము అనుసరించి ముఖ్యంగా యీ మద్యపాన నిషేధాన్ని 1937 సంవత్సరములో అప్పుడు ప్రభుత్వములో వున్న కాంగ్రెస్ పార్టీవారు ప్రారంభించారు. అప్పటినుంచీ దేశముయొక్క ప్రజలయొక్క ఆర్థిక పరిస్థితులు, సాంఘిక పరిస్థితులు ఇవన్నీ ఆలోచించి ఈ సంస్కరణను ప్రవేశపెట్టడము తటస్థించింది. మనలో చాలమంది యీ సమరాలలో పాల్గొన్నారు. ఈనాటికీ అవన్నీ మరచిపోలేదని మనవి చేస్తున్నాను. అందులో జిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారి ముఖ్యవిమర్శ రామమూర్తి

కమిటీమీద వుంది. రామమూర్తిగారు చాలా మేధావులు కావచ్చును. I.C.S. officer కావచ్చును. ఐనప్పటికీ యీ జాతీయ పోరాటంలో ముందంజవేసి నడిపిన మన బోటి వాండ్లకున్న నమ్మకము వారికి మద్యపాన నిషేధముపై లేక పోవచ్చును.

Sri PILLALAMARRI VENATESWARLU :—అధ్యక్షా, రామమూర్తి కమిటీకి సిఫారసుకు పంపిన విషయములో జాతీయ ఉద్యమములో వారు పాల్గొన్నారా అనే విషయము లేదు. Prohibition సక్రమముగా పనిచేస్తుందా ? సక్రమముగా పనిచేయలేక పోయినట్లయితే దానికేమి మార్పులు సూచించాలి, దానిని ఏ విధంగా జయించాలి అనే దానిమీద నే పంపించారు. అందువల్ల రామమూర్తి కమిటీలో సభ్యులుకాని, రామమూర్తిగారు జాతీయ ఉద్యమములో పాల్గొన లేదు గనుక దానిమీద వారికి నమ్మకములేదు, అందువల్ల యిటువంటి report వచ్చిందని తీసుకొచ్చి మంత్రిగారు చెప్పడము ఏమీ భావ్యముగాలేదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఇంకా సమాధానం పూర్తి కాలేదు. వెంకటేశ్వర్లుగారు తొందరపడి చెప్పారు. నేనింకా ఆ విషయం. చెబుతున్నాను వారు మనరాష్ట్రంలో 16 వేల గ్రామాలు ఉన్నాయనీ, వారు ఎన్ని గ్రామాలు తిరిగారో తెలియదుగాని, కర్నూలుజిల్లా, కడపజిల్లా, కృష్ణాజిల్లా, West Godavari జిల్లా ఈ నాలుగు జిల్లాలలోనే at random కొన్ని villages తిరిగి తయారుచేసిన report అన్నారు. ఈ వేళ నేను ఏ సభ్యులైనా సరే సవాలుచేసి అడుగుతున్నాను. మీరు కనుక ఏదైనా కమిటీ వేసుకున్నట్లయితే ఆ కమిటీ పల్లెపల్లెలకు వెళ్ళి విచారించి ఏదైనా report తయారుచేస్తే అప్పుడు మీతో ఏకీభవిస్తాను గాని, అంతవఱకూ మీ అభిప్రాయాలతో ఏకీభవించే స్థితిలో ఈ ప్రభుత్వం లేదనిమాత్రం మీకు మనవిచేస్తున్నాను. పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు మళ్లీ referendum తీసుకోవాలని చెప్పారు. Referendum తీసుకున్నారు. మొన్న United Congress Legislature party manifestoలో ఈ మద్యపాననిషేధం ఈ ex-tappers employment question ని గురించి వివరంగా చెప్పబడింది. ఆ plank మీదే ఇక్కడ కూర్చున్న 196 గురు సభ్యులలో 148 మంది సభ్యులు United Congress Legislative Party తరఫున వచ్చినారు కాబట్టి ఇంక referendum అవసరం లేదని నాయొక్క మనవి.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— లచ్చన్నగారు United Congress Party లో చేరినవెంటనే, రామమూర్తి కమిటీ రిపోర్టుమీద మీ అభిప్రాయం ఏమిటంటే "మా అభిప్రాయం ఏమీ మారలేదు. ఇదివరకు ఏ stand మీద ఉన్నామో ఇప్పుడు కూడ ఆ stand మీదే యున్నామ"ని పత్రికలలో చెప్పిందికూడా బహుశః మంత్రిగారికి గుర్తుండేమో.

MR. SPEAKER :—He expressed his opinion not as a Minister but as an individual.

The Hon. SRI A. B. NAGESWARA RAO :—అయ్యా! ఈ శాఖకు సంబంధించిన మంత్రిని నేను, నేనుకూడా, వావిలాల గోపాలకృష్ణయ్యగారు 1921 నుంచీ ఏ కాంగ్రెస్‌లో పనిచేశారో కొన్నాళ్ళపాటు ఇప్పుడు కాకపోయినా, వారితోపాటు నేనుకూడా ఒక సహచరుణ్ణి అని మాత్రం మరచిపోవద్దని మనవి చేస్తున్నాను గోపాలకృష్ణయ్యగారికి ఈ referendum సంగతి అందరకూ తెలిసినదే. Public యొక్క support కావాలని మనవిచేశారు. నేనుకూడా కోరేది అదే. ఏచట్టమునైనా అమలుపఱచాలంటే ప్రజలయొక్క సహకారం లేనిదే, అమలుపఱచలేమని, ప్రజలయందు విశ్వాసం ఉంచి, ప్రజలయొక్క సహాయంకోరి ప్రజలయొక్క సహకారంతోనే ఇది అమలుపరచాలని నా మొట్టమొదటి appeal లోనే యుంది. Public సహకారం లేకపోవడం మూలానే ఇదంతా జరుగుతోంది కాబట్టి ఇక్కడున్న 196 గురు సభ్యులూ కలిసి సహకరించి ప్రభుత్వం చేయబోతూయున్న ఈ Prohibition enforcement జయప్రదంచేయాలని, ప్రతిపక్షంలో సభ్యులు, ఏ బీద ప్రజానీకంకోసం మేమే పుట్టామని చెబుతున్నారో ఆ పేదప్రజానీకంకోసమే ఇది అమలు పఱచబడుతోందని, వారిని ఆర్థికంగానూ సాంఘికంగానూ బాగుచేయుటకూ, వారి ఆరోగ్యం కోసం ఇది ఏర్పాటుకాబడిందనీ, దాన్ని అమలుపఱచవలసిందనీ, వారిని వినయపూర్వకంగా కోరుతున్నాను. తరువాత false prestige కోసం fight out చేయవద్దని వెంకటేశ్వర్లుగారు సెలవిచ్చారు. Prestige question ఏమీలేదిందులో. Actual facts మీదే మాటాడుతున్నాను, నేనుకూడా. వయస్సులో వారికంటె కొంచం పెద్దవాణ్ణి, 1921 నుంచీ కాంగ్రెస్‌లో పనిచేసిన ఒక సేవకుణ్ణి కాబట్టి దాంట్లో అనుభవాలన్నీ నాకుకూడా తెలుసు. తెలిసే నేను చెబుతున్నానిది. ఏమైనా సరే మనకంటె క్రిందకు త్రొక్కబడినటువంటి ఏ జాతికోసమైతే మీరు ఈ వేళ challenge చేసి చెబుతున్నారో, ఆ జాతికోసమే ఈవేళ నేనూ చెబుతున్నాను.

వాళ్ళను అభివృద్ధిలోకి తీసుకు రావడంకోసమే Prohibition Act enforce చేసి తీరాలి. ఏమైనా సరే ఇది చేసి తీరాలి అని ప్రభుత్వంయొక్క అభిప్రాయమని మాత్రం మీకు మనవిచేస్తున్నాను. తరువాత loss of revenue వచ్చిందని మనవి చేశారు. దానికి కాశీశ్వరరావుగారే సమాధానం చెప్పారు. Loss of revenue వస్తుందనే అభిప్రాయంతోనే అప్పుడు sales tax తీసుకురావడం దీనికీ దానికీ సరిపెట్టడం జరిగింది కాబట్టి ఈ loss of revenue ఒక పెద్దలెక్కలోది కాదని మనవిచేస్తున్నాను. తరువాత చాలామంది సభ్యులు propaganda committees వేయమనీ, propagandists ను వేయమనీ చెప్పారు. తప్పకుండా నేనుకూడా దానికి అంగీకరించేవాణ్ణే. ఇప్పుడున్న Prohibition staff చేతులలోనుంచి పోలీసుకు ఎందుకు మారుస్తున్నామనేదికూడా తమతో మనవిచేయాలి. మామూలుగా Prohibition staff ఉన్నప్పుడు, Prohibition staff కు responsibility, authority రెండూ కావాలి. కాని Prohibition staff కి authority లేదు. ఏదైనా వాళ్లు కేసు పట్టుకున్నా మళ్ళీ పోలీసువారిని తీసుకు వస్తేగాని ఏం జరగటం లేదు. అందుకనే ఈ రెండూ అనవసరమనే అభిప్రాయంతోనే ఈ Prohibition staff ను ఎత్తివేసి police కి hand over చేసి police ద్వారా సక్రమంగా నడుస్తుందనే అభిప్రాయంతోనే ఇది జరపబడింది. కాని వెంకటేశ్వర్లుగారు ఒక మూడు ఊళ్ళనే మాత్రం చెప్పి ఇదిగో విశాఖపట్టణం పోలీసులకు యివ్వాస్తోంది అని ఇప్పటికి కొన్ని సంవత్సరాల క్రిందటి అంకెలు దీసి ఈ వేళ కూడా జరగలేదంటే ఏమి న్యాయం. నేను వారితో illicit distillation లేదని చెప్పడంలేదు. Illicit distillation జరుగుతోంది. జరుగుతున్నది కనుకనే ఈ law ఎక్కువగా enforce చెయ్యాలని నేను మనవి చేస్తున్నాను. తరువాత కొందరు సభ్యులు మాట్లాడుతూ కొద్దిగా జరిమానాలువేస్తున్నారనే అభిప్రాయం వెలిబుచ్చారు. అవసరమైతే తప్పకుండా ఈ Prohibition Act మార్చాలనే అభిప్రాయంతో ఉంది ప్రభుత్వం. ఎవరో ఒక capitalist బైటఉండి కొందరు అనుయాయులను చేరదీసి వారిచేత ఈ పని చేయించి లబ్ధి పొందుతున్నాడన్నారు. అనవసరంగా కొందరు మనుష్యులను జైలుకు పంపించి వాళ్ళ కుటుంబాలను పోషిస్తున్నాడన్నారు. అట్టివారిని విజయనగరంలో Prohibition Staff encourage చేస్తున్నారని ఆదినారాయణగారు చెప్పారు. ఇందులో నేను వారితో యేకీభవించడంలేదు అది నాకూ తెలుసు. ఎలాగైనా బీద ప్రజానీకాన్ని అభివృద్ధిలోకి తీసుకురావాలనే అభిప్రాయమే గాని ఎవరినైనా చెడగొట్టాలనిగాని లేకపోతే గొప్పకోసంగాని చేస్తున్నామని గాదు. కాంగ్రెసు

Sri A. B. Nageswara Rao] [1st August 1955

ప్రభుత్వం. గాంధి మహాత్ముడు తన నిర్మాణకార్యక్రమంలో దేనినైతే ఒక ముఖ్యాంశంగా నిర్ణయించాడో దానినే ఈరోజున మీరూ మేమూ అంతా కలిసిచేసిన రోజునే మన ఆంధ్రరాష్ట్రం ముందుకు వెడుతుంది అని మీకు మనవిచేస్తున్నాను. తరువాత వెంకటయ్య గారి scheme అమలుపరచాలన్నారు. తప్పకుండా అమలుపరిచే స్థితిలో వారి scheme కోసం కొన్ని sugar plants కావాలి. అవి ఇండియాలో లేవు. మామూలుగా sample క్రింద run చేయడానికి ఒక plant కావలసి వచ్చింది. India లో ఎక్కడా దొరకలేదు. Foreign countries కి వ్రాశారు. Director of Industries ఆ plant రాగానే experiment చేసి అది లాభదాయకంగా ఉన్నట్లయితే తప్పకుండా అది అమలుపరచాలనే ఉంది. లాభదాయక మవుతుందనే వారి report లో ఉంది. Sample గా చేసిన తరువాత తప్పకుండా చేయబడుతుంది. చాలామంది మాజీ గీతకార్మికుల నిరుద్యోగ సమస్యను గురించి ముఖ్యంగామాట్లాడారు. ఈ ప్రభుత్వం వచ్చి 3 నెలల 15 రోజులైంది. ఈ ప్రభుత్వానికి కూడా తెలుసును, క్రిందటి ప్రభుత్వం ఈ issue మీద పడిపోయిందని. Election manifesto లో ఈ ex-tappers కు ఉద్యోగం కల్పించాలని ఉదహరింపబడింది. ఆ అభిప్రాయంతోనే statistics తీసుకుని వీలైనంతవరకూ చెయ్యాలని అభిప్రాయం. రామమూర్తి కమిటీ report consider చేయలేదన్నారు గాని, consider చేసి previous ministry కొన్ని suggestions యిచ్చింది. ఆ సలహాన్నే ఇప్పుడు వచ్చిన మంత్రివర్గం కొద్దిమార్పులతో అమలులోకి తీసుకురావాలని ఉద్దేశ్యపడుతోంది. ఇంక క్రమేపీ ఆ సూచనలలో ఎన్ని వీలుగా ఉంటే అన్నీ తీసుకురాబడతాయి అని మాత్రం మీకు మనవిచేస్తున్నాను. తరువాత Neera విషయంలో abuse చేస్తున్నారన్నారు. రామమూర్తిగారి కమిటీ నివేదికలో కూడా abuse చేస్తున్నారనే ఉన్నది. కాని మేము abuse చెయ్యంఅని మాజీగీత కార్మికుల సంఘాలసభ్యులు చాలామందివచ్చి ప్రభుత్వానికి నివేదించడం మూలంగా, వారియొక్క నిరుద్యోగ సమస్య తేలేవరకూ ప్రస్తుతం ameliorative గా ఐనా ఆర్థికంగా సహాయం చేదామనే అభిప్రాయంతో వారు దుర్వినియోగం చెయ్యం అని హామీఇచ్చినమీదట క్రొత్తగా ఈ సంఘాలు స్థాపించడం జరుగుతోంది. సుబ్బారావుగారు కొబోలు చెప్పారు మంత్రివర్గంవారు వారియొక్క స్నేహితులకో, చుట్టాలకో మేనమామకొడుకులకో పని కల్పించాలని చేస్తున్నారని ఏదో చెప్పారు. మంత్రివర్గానికి, అందులో నాకు మేనమామలు ఎవరూ లేరు, వారికి ఎవరైనాయుంటే

వారేవైనా recommend చేస్తే అటువంటివారికికూడా ఇవ్వమని నేను Registrar గారికి చెబుతానేమోగాని, ఇంతవరకూ ఫలానావారికి ఇవ్వండి, అనిమాత్రం ఎవరూ చెప్పలేదని సుబ్బారావుగారికి వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను.

3-00 p.m.

అప్పారావుగారు నల్లమందు ఇచ్చేవిషయంలో, ఇదివరకు ఇస్తున్నంత ఇప్పుడు ఇవ్వడంలేదని అన్నారు. కాని, ఆంధ్ర ప్రభుత్వం వచ్చినతరువాత, మొదట దీనిని తగ్గించాలనే అభిప్రాయం ఉండినది. కాని దీన్నిగురించి agitation వచ్చిన తరువాత, 1-10-1952 తేదీన ఎవరెవరికి ఎంతైతే ఇస్తూఉండినారో, అంతే ఇప్పుడుకూడ ఇస్తున్నారు. అంతేకాదు. కొత్తగా కావలసినటువంటి వారికిని, ఇప్పటికంటే ఎక్కువ కావలెననేవారికిని, ఇదివరకు జిల్లా Medical Officer దగ్గర certificate తీసుకోవలసిన అవసరం ఉండేది. కాని ఇప్పుడు Assistant-surgeon దగ్గర తీసుకొంటె చాలును. Renewals కైతే certificate అవసరంలేదు. ఈ విధంగా మార్పుచేయబడింది. తరువాత రంగనాథ మొదలియారుగారు నీరా అలవాటు ఎవరికిలేదని చెప్పారు. లేకపోయినా, ఇది వచ్చినతరువాత కొందరు beverage క్రింద అలవాటు చేసుకొంటున్నారు. వెంకటేశ్వర్లుగారు దీన్ని రుచి చూసిఉంటారు అనుకొంటాను. Composite State లో ఉన్నప్పుడు, అసెంబ్లీ దగ్గర అమ్మబడుతూ ఉండేది. అప్పుడు దాని విషయం వారికితెలిసి ఉంటుందనుకొంటాను. ఈ నీరాకూడ కొన్ని గంటలలోన అనగా 10 నుంచి 11 గంటలవరకు పులవదు. పదిగంటలలోపల త్రాగేవాళ్లుంటే త్రాగవచ్చును. అందులో మామూలుగా ఆరోగ్యరీత్యాచూస్తే fresh గా తీసిన నీరాలో vitamins మొదలగునవి ఉంటాయి. పులసిన తరువాత అవి వుండడానికి సావకాశంలేదు. పులిసిన తరువాతకూడ మిగిలిందాన్ని jaggery గా convert చేయడానికి వీలున్నది. ఆ అభిప్రాయంతోనే ఈ societies ప్రారంభించడం జరిగింది. సొసైటీలో కొంత త్రాగిన తరువాత మిగిలిపోయింది Jaggery గా తయారుచేయడానికిగాను ఈ సొసైటీలు ఏర్పాటుచేయబడినవి. కాని ఈ సొసైటీలలో కొంత వృథా అవుతున్నదని తెలిసినమీదట, వీటన్నిటికి supervision పెట్టి నడపాలనే అభిప్రాయంతో 50 సొసైటీలకు permission ఇవ్వబడినది. Joint Registrar గారు ఇవి ఎక్కడెక్కడ పెట్టాలనేది చూస్తున్నారు. ఆర్థికంగా దీనివల్ల ప్రభుత్వానికి ఏమైనా తగల్తుందా లేకపోతే ఇది self-sufficient గా ఉండగలదా అని తెలుసుకోవడానికి శ్రీకాకుళంజిల్లాలో ఒక సొసైటీ ప్రభుత్వంయొక్క ఆధ్వర్యం క్రింద నడపడానికి ఏర్పాటుచేయబడింది. అది ఏవిధంగా ఉంటుందో చూచిన తరువాత self sufficient గా ఉంటే, అటువంటి సొసైటీలు ఎక్కువచేసి,

Voting of Demands for grants (Contd.)

Demand II—State Excise Duties.

Sri A. B. Nageswara Rao] [1st August 1955

ఇంకా ఎక్కువ మాజీగీతావాళ్లకే ఈ సంఘాలు ఇచ్చి, సరియైన ఆధిపత్యం క్రింద ఇవి సరిగా నడపబడతాయని మనవిచేస్తున్నాను. తరువాత పంచాయితీబోర్డులకు ఇమ్మని చెప్పారు. పల్లెటూళ్ళలో village officers పూర్తిగా ఇందుకు సహకరించవలసిందని, సహకరించకపోతే దండించవలసిందని ఉత్తరువులు ఇవ్వవలసిందని ఒకరు సూచించారు. అటువంటివన్ని కొంచెం క్రమేపి ఆలోచించవలసినవి. ఇప్పటికే ప్రతిగ్రామంలోను రెండుపక్షాలు ఉంటున్నాయి. అటువంటప్పుడు ఇది కూడ వారికి అప్పజెప్పి ఇంకా అక్కడ కష్టాలను పెంచడమా లేకపోతే అది సక్రమంగా నడుస్తుందా అని ఆలోచించవలసియున్నది. కాబట్టి మీరుచేసిన సూచనలన్నిటినీ తప్పకుండా ప్రభుత్వము ఆలోచిస్తుంది. తరువాత గోపాలక్రిష్ణారెడ్డిగారు అసలు ఈ Prohibition staff ఎత్తివేయడానికి వీలులేదు, ఇందులో చాలామంది త్రాగబోతులుండడంవల్ల Prohibition సక్రమంగా నడవలేదు, ఈ staff ఉండి తీరాలి, police separate గానే ఉండాలని మనవిచేశారు. తరువాత fines వేసినదాంట్లో 50 percent పంచాయితీబోర్డులకు ఇవ్వమని అన్నారు. కాని, Prohibition staff సక్రమంగా నడవలేదనే అభిప్రాయంతోనే ప్రభుత్వము దీనిని పోలీసులకు hand over చేయబోతున్నామని వారికి వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను.

దీంట్లో ఒకబాధ ఉన్నమాట నిజమే. ఫలానాచోట illicit distillation జరుగుతున్నదని ఒక informer చెప్పితే, ఆ informer కు protection ఇవ్వడం చాలా కష్టంగా ఉన్నది. కాని కొన్నిచోట్ల వీరు సరిగా చెప్పడంలేదు. Illicit distillation లో కూడ పార్టీలున్నాయి. ఒకరు ఒక ప్రక్కన చేసుకొంటే, ఇంకొకరు ఇంకొక చోట చేసుకొంటారు. వాళ్ళమీద వీళ్లు, వీళ్లమీద వాళ్లు రిపోర్టు చేయడం జరుగుతుంది. అందువల్ల ఒకొక్కప్పుడు ఎవరిమీదా చర్య తీసుకోకుండా పోవడమో, లేక ఇద్దరినీ arrest చేయడమో జరుగుతుంది. కాని informers కు మాత్రము ఒకటే హామి ఇస్తున్నాను, ప్రభుత్వం తరఫున సరియైన information ఇచ్చినప్పుడు, ఆ staff గనుక ఏమి action తీసుకోకపోయినట్లయితే, ఆ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తే, అటువంటి officers మీద తప్పకుండా చర్య తీసుకొంటాము, అని మనవిచేస్తున్నాను. తరువాత లంచగొండి తనం విషయంలో ఇదివరకే డిప్యూటీ చీఫ్ మినిస్టరుగారు, చీఫ్ మినిస్టరుగారు సెలవిచ్చారు. ఒక ఆఫీసరును శిక్షించాలంటె చాలా మార్గాలున్నాయి. ఒక prima facie case అనేది prove కాకపోయినట్లయితే, దానికి శిక్షించడం కష్టము. ఇష్టం వచ్చినట్లు చేయడానికి వీలులేదు. దానికి కోర్టులున్నాయి.

అయినప్పటికి సభ్యులు ఎవరైనా ఏ విషయంలో నైనా లంచగొండితనము ఉన్నదని తెలుసుకొని దాన్ని రుజువు చేయగలిగినట్లయితే తప్పకుండా ఆ ఆఫీసరుమీద కఠిన చర్య తీసుకోడానికి ప్రభుత్వము ఏమి వెనుకాడదు అని మీకు మనవిచేస్తున్నాను.

తరువాత సుబ్బరావుగారు Malabar Special Police ను ఉపయోగిస్తామని చెప్పానని చెప్పారు. వేటపాలెంకు నేను వెళ్ళినమాట నిజమే. చీరాలకు వెళ్లినప్పుడు, వేటపాలెంలో, అక్కడ కాంగ్రెస్ కమిటి తరఫున ఒక ఉప సంఘాన్ని ఏర్పాటుచేసి, ఆచుట్టు ప్రక్కల ఇళ్ళలో మద్య పాననిషేధం గురించి ప్రచారం చేస్తున్నారు. నన్ను వాళ్లు రమ్మంటె వెళ్లాను. Dy. S. P. కూడ మా వెనుకనే వచ్చారు. అక్కడ నేను మాట్లాడినప్పుడు, ఈమద్య పాననిషేధాన్ని ఏమైనా సరే అమలు పరుస్తాము, అవసరమైతే పోలీసులనుగూడ ఉపయోగిస్తామని చెప్పానేగాని మలబారు పోలీసునుగాని Special Armed Police ను గాని ఉపయోగిస్తామని చెప్పలేదు, విశాలాంధ్ర దాన్నిగురించి ఒక editorial వ్రాసింది. కాని ఏ paper ఏవిధంగా వ్రాస్తుందో నాకు తెలుసును కాబట్టి దానికి నేను జవాబు చెప్పలేదు. అటువంటి మాట ఎప్పుడూ నేను చెప్పలేదని మాత్రం మనవిచేస్తున్నాను.

తరువాత బుస్సన్నగారు వీరి మాతృ భాష అక్కడి ఆఫీసర్లకు, Prohibition staff కు తెలియకపోవడంవల్ల, వారి భాష వీరికి, వీరి భాష వారికి తెలియక పోవడంవల్ల అక్కడి విషయాలు తెలుసుకోవడంలో కొంత అపార్థం చేసుకొని తప్పుడు కేసులు ఏవేవో పెట్టుతున్నట్లు చెప్పారు. ఇటువంటి చోట్ల, ఆ భాష తెలిసిన ఉద్యోగస్థులను వేయమని సూచిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో కూడ అరవం మాట్లాడే ప్రాంతాలు ఉన్నాయని అక్కడకూడ అటువంటి ఏర్పాటు చేయవలెనని వారి అభిప్రాయమై ఉండవచ్చును. తప్పకుండా ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి ఆలోచిస్తుందని మనవిచేస్తున్నాను.

తరువాత వెంకటేశ్వరులుగారు దీనికి 50 లక్షలు ఖర్చు పెడుతున్నారని అన్నారు. రు. 37 లక్షలు మాత్రమే చేయబడిందని చెప్పుతున్నాను. బ్రహ్మయ్యగారు దీనికి ఇంత డబ్బు కావాలా అన్నారు. ఇది డిశెంబరు దాకా ఉంటుంది కాబట్టి ఇంత డబ్బు కావలసియుంటుందనే అభిప్రాయంతో వేశాము. కాబట్టి సభ్యులు తమ cut motions ను ఉపసంహరించుకొని, అందరు ఏకగ్రీవముగా ఈ డిమాండును ఆమోదించి, ఈ Prohibition Act ను enforce చేయడంలో తోడ్పడవలెనని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Voting of Demands for Grants (Contd.)

Demand II—State Excise Duties.

1st August 1955]

SRI T. VEERARAGHAVULU :—అధ్యక్షా! ఇప్పుడు మాజీ గీత పనివారిలో ప్రబలి ఉన్న నిరుద్యోగాన్ని గురించి సంఖ్య వివరాలు తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ రిపోర్టు ఎంత కాలానికి వస్తుంది? రెండవది, వెంకటయ్యగారి స్కీము గవర్నమెంటువారు ఆచరణలో పెట్టడానికి ఎంత కాలము పట్టుతుందో కొంచెము నిర్దిష్టంగా సెలవిస్తారా?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—వెంకటయ్యగారి స్కీముకు, test క్రింద plant కావాలి. అది ఇండియాలో ఎక్కడా దొరకనందువల్ల, Director of Industries foreign countries కు order ఇచ్చారు. ఆ plant వచ్చిన తరువాత దాన్ని experiment చేసి, ఆ తరువాత దాన్ని అమలు పెట్టడమా లేదా అనే విషయాన్ని ప్రభుత్వము ఆలోచిస్తుందని మనవిచేస్తున్నాను. తరువాత మాజీగీత వాళ్ళ వివరాలు బహుశ ఆగష్టు 15 వ తేది ఆ ప్రాంతములో వస్తాయనుకొంటాను. కాకపోతే ఇంకొక 15, 20 రోజులేమైన పట్టితే పట్టవచ్చునేమో అనుకొంటాను. వీలైనంత త్వరలో వారియొక్క ఆర్థిక స్థితిని కనుగొని, వారియొక్క నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి సభ్యులెంతపట్టుదలతో ఉన్నారో, ప్రభుత్వంగూడ అదే పట్టుదలతో ఉన్నదని మనవి చేస్తున్నాను.

Cut motion 344 was put to vote and lost.

Cut motion 347 was by leave of the House withdrawn.

Cut motion 348 was put to vote and lost.

Cut motion 349 was put to vote and lost.

Cut motion 352 was put to vote and lost.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—In view of the assurance given by the Government that they will solve the problem of unemployment among the ex-tappers, I beg leave of the House to withdraw my cut motion. (Laughter and applause.)

Cut motion 354 was by leave of the House withdrawn.

Cut motion 356 was put to vote and lost.

MR. SPEAKER: I shall now put the main Demand to the vote of the House. The question is :

> "That Government be granted a sum not exceeding Rs. 37,35,000 under Demand No. II—State Excise Duties."

The motion was carried and the grant was made.

## DEMAND XX—Co-OPERATION

The Hon. Sri D. SANJIVAYYA :—Mr. SPEAKER, Sri,

On the recommendation of the Governor, I move

"That Government be granted a sum not exceeding Rs. 56,37,300 under Demand XX—Co-operation."

ఈ పద్దును ప్రతిపాదించుచూ, కొన్ని విషయాలు నేను మనవి చేయదలచుకున్నాను. మొట్టమొదట సహకారోద్యమము భారతదేశములోవున్న రైతులకు ఋణసౌకర్యాలు ఏర్పాటుచేసే వుద్దేశ్యముతో ప్రారంభింపబడింది. ఏ తద్భారత దేశములో యీనాడు రైతులు పుచ్చుకున్నటువంటి ఋణముల విషయములో సహకారోధ్యమము ఎంతవరకు సహాయపడగలదు, అనేది ఆలోచిస్తే, 3.1% మాత్రము సహకారోద్యమముద్వారా ఈ ఋణాలు సరఫరా చేయుబడుతున్నవి. గవర్నమెంటువారు యిచ్చే తక్కావిఋణాలుద్వారా 3.3% మాత్రమే; co-operative banks 9%, రైతులు తమ బంధువులవల్ల పుచ్చుకునేది 14.2%. పెద్ద భూస్వాములవల్ల 1.5%, agricultural money lenders వల్ల 24.9%, professional money lenders వల్ల 44.8%, Traders and commercial agents వల్ల 5.5%, యితరులువద్ద పుచ్చుకొనేది 1.8%. అదే ఆంధ్రరాష్ట్రములో ఏవిధంగావున్నదని ఆలోచిస్తే, ఆంధ్రరాష్ట్రములో దాదాపు సంవత్సరానికి 98 కోట్లరూపాయలు ఋణములు కావలసివుంటుంది. ఇందులో 5.5% నుంచి 6%వరకు సహకార సంస్థ సరఫరా చేస్తూవున్నది. 5.5% నుంచి దీన్నిగుర్తించి అఖిలభారత సహకార ప్రణాళికసంఘము అని ఒకటి ఏర్పాటుచేసి ఆ సంఘమువారిని యీ సహకారోధ్యమాన్నిగురించి ఒక నివేదిక యివ్వమని భారత ప్రభుత్వముకోరింది. భారతదేశములో వున్న గ్రామాలలో నూటికి 50 వంతులో

Voting of Demands for grants (Contd.)

Demand XX—Co-operation

Sri D. Sanjivayya] [1st August 1955

80 వంతులో గ్రామాలకు సహకారోద్యమము వ్యాపించవలెనని తరువాత ప్రజలలో నూటికి 30 వంతులకు దీన్ని అనువర్తింపచేయాలనిన్ని వారు సిఫార్సుచేశారు. దాని ప్రకారం ఆంధ్రరాష్ట్రములో యీనాడు 43.2% గ్రామాలకు యీసహకారోద్యమము వ్యాపించింది. 16.3% వరకుమాత్రమే దీనివల్ల ప్రజలు లాభముపొందుతున్నారు. ఇక ఈనాడు ఆంధ్రరాష్ట్రములో వివిధరంగాలలో పనిచేస్తున్నా సహకారసంస్థలు 11,049 వున్నవి అందులో సభ్యులుగా వున్నవారిసంఖ్య మొత్తము 13,56,595. వారి వాటాధనం 493.61 లక్షలు. వారిదగ్గరవున్న reserve fund 352.48 లక్షలు. Working capital 3614.1 లక్షలు. ఈవిధంగా సహకారోద్యమము ఆంధ్రరాష్ట్రములో వ్యాపించింది. ముఖ్యంగా, యీసంస్థలు ఎటువంటివి, ఎన్ని వున్నవి అనేటటువంటి సందర్భాలు తెలియజేయడము మంచిదని నేను భావిస్తున్నాను. ఆంధ్రరాష్ట్రము అంతటకూడా State Co-operative Bank ఒకటి వున్నది. ఆబ్యాంకు వివిధజిల్లాలలోవున్న జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకులకు ధనసహాయము చేస్తూవున్నది. State Bank కు రిజర్వు బ్యాంకునుంచి కొంతడబ్బు వస్తున్నది. ఈ State Bank జిల్లాలోవున్న Central Banks, వివిధరంగాలలోవున్న Credit Societies, Weavers Societies వీటి అన్నిటికికూడా ధనసహాయము చేస్తూన్నది. ఈనాడు 6543 Rural Co-operative Credit Societies వున్నవి. 15 Central Co-operative Banks వున్నవి. జిల్లాకు ఒక్కొక్కటి ప్రకారము రాష్ట్రానికి వున్న 11 జిల్లాలకునూ, 11 బ్యాంకులు ఇందులో క్రిష్ణాజిల్లాలోమాత్రం బెజవాడలో ఒకటి, మచిలీపట్టణంలో ఒకటి వున్నది. ఇవిగాక తూర్పుగోదావరిజిల్లాలోమాత్రం రాజమండ్రి, కాకినాడ, రామచంద్రపురం, అమలాపురం, యీనాలుగు ప్రదేశాలలో నాలుగు మొత్తము అన్నిచేరి 15 బ్యాంకులు వున్నవి. ఇవి కాకుండా అక్కడ యీ బ్యాంకులవల్ల, State Bank వల్ల, Central Banks వల్ల రైతులకు ఋణములు యివ్వబడుతున్నవి. వాటివల్ల రైతులకు లభించే ఋణాలయొక్క విధానముప్రకారం అప్పులుయిచ్చినతరువాత 12 మాసములలోనే తిరిగి రైతులు ఆ అప్పులు తీర్చుకోవలసి వుంటుంది. ఒక్కొక్కసారి వర్షాభావమువల్లనో, లేకపోతే కరువుకాటకముల కారణములవల్లనో, రైతులదగ్గరనుంచి వసూలుకాని పరిస్థితులు వుంటూన్నప్పుడు, అవి గుర్తించి Reserve Bank వారు యీ యిచ్చేవి Short term loans గా యివ్వడమే కాకుండా Medium Term loans కూడా యిస్తే బాగుంటుందని ఆలోచించి దాదాపు నలభైలక్షల రూపాయలు యీ State Bank వారికియిచ్చారు. 15 మాసాలు మొదలుకొని అయిదు సంవత్సరాలలోగా యీ ఋణములు తీర్చుకోటానికి అవకాశం కలిగిస్తు

న్నారు. ఇదికాకుండా Central Land Mortgage Bank అని ఒకటి వున్నది. దానిక్రింద యీనాడు 56 Primary Land Mortgage Banks జిల్లాలలోవున్నవి. ఈ Land Mortgage Banks వల్ల రైతులు అప్పులు పొందవచ్చు. అవి 20 సంవత్సరాలలో సంవత్సరానికి యింతంత అని తీర్చుకోవాలని వుంటుంది. అందువల్ల యీ సహకారోద్యమమువల్ల సహకారసంస్థలు యీనాడు Short Term loans అని, Medium term loans అని, Long torm loans అని యీవిధంగా రైతులు అప్పు పుచ్చుకోటానికి అవకాశమువున్నది. తరువాత. రైతులకొరకే యీ సహకారోద్యమముయొక్క మొట్టమొదట వుద్దేశ్యము అయినప్పటికినీ, కొన్నిసంవత్సరాలు అయినతరువాత సంఘములోవచ్చిన మార్పువల్ల సంఘములో ఏర్పడిన అవసరాలవల్ల, ఈ వుద్యమమును యింకా కొన్నిరంగాలను పెంచవలసిన అవసరము కనబడ్డది. అందువల్ల యీనాడు ఆంధ్రరాష్ట్రములో నే కాకుండా యితరరాష్ట్రాలలోకూడా వివిధ రకాల సొసైటీలు వున్నవి. Milk Supply Societies, Handloom weavers Societies, Consumers Societies, Students Stores Societies, Sugarcane Growers Societies, Marketing or Sales Societies, Fruit and Vegetable Societies, Poultry Farms or Egg Production Societies, Bee Keeping Societies, Fishermen Societies, యీవిధంగా అనేకరకాలైన సొసైటీలు ఏర్పాటుచేయబడినవి. ఇవి అన్నియూ బాగానే పనిచేస్తున్నవి. ఇందులో ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన తరగతులవారికి ధనసహాయముచేసే నిమిత్తము కొన్ని సొసైటీలు అనగా Labour Contract Societies, Field Labour Co-operative Societies వున్నవి. P. W. D. లోగాని, Municipalities లోగాని, District Boards లోగాని 2500 రూపాయలకులోపుగా పనులు వున్నవని అంటే, వాటికి tender పిలువకుండా యీ Labour Contract Societies కే యివ్వాలని ప్రభుత్వము వుత్తరవు జారీచేసింది. కాని 2,500 రూపాయలకు మించకుండా వుండేపనులు చాలా కొద్దిగా వుంటాయిగనుక యీసంఘాలవారందరు ప్రభుత్వానికి యీ పరిమితిని యింకను కొంతపెంచితే బాగుంటుందని, అంటే అయిదువేలో, 10 వేలో, యీ లోపలవుండేపనులు అన్నిటినీకూడా యీ సంఘాలకేయిస్తే, దానిలోని వారందరికీ పనికల్పించినట్లవుతుందనిన్నీ, తద్వారావారు జీవించటానికి అవకాశము వుంటుందనే విషయముగా ప్రభుత్వానికి మనవిచేశారు. అది యిప్పుడు

P. W. D. శాఖలో పరిశీలింపబడుతున్నది. త్వరలోనే ప్రభుత్వము ఒక నిర్ణయము తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

Field Labour Co-operative Societies ను గురించి గౌరవ సభ్యులు ఈ వుదయం ఒక ప్రశ్న వేయడము సమాధానముకూడా చెప్పడము జరిగింది. ఇందులో ఎన్ని సొసైటీలు వున్నాయి, వాళ్లకు ఎంత భూమి ఇవ్వబడింది, అన్ని వివరాలుకూడా చెబితే బాగుంటుందేమో అని భావిస్తున్నాను. ఈ నాడు ఆంధ్ర రాష్ట్రములో ఫీల్డు లేబరు కో-ఆపరేటివు సొసైటీలు 809 వున్నాయని చెప్తున్నాను. కాని ఉదయం చెప్పినప్పుడు ఎక్కువ సంఖ్య చెప్పాను. ఎందుకు అంటే ఉదయం చెప్పిన సమాధానము ఏ 2,3 మాసముల క్రితమో తయారుచేయబడింది. తరువాత కొన్ని సంఘాలు పనిచేయడములేదన్న సంగతికూడా శేను మనవి చేశాను. అందువల్ల కొన్నిసంఘాలను రద్దుచేసిన కారణముచేత ఈ అంకెలు అన్నీకూడా మార్పుచేయవలసి ఉన్నది. 30-6-1955 నాటికి 809 Field Labour Co-operative Societies వున్నాయి. వాటికి 48, 285 ఎకరాలు లంకభూములు ఇవ్వబడ్డాయి. సాగుచేసుకుంటున్నారుకూడా. కాని field labour co-operative societies మీాద ఒకవిధమైనటువంటి ban పెట్టడము జరిగింది. అదే మద్రాసు ప్రభుత్వములో జరిగింది. ఆ విషయం చాలామంది శాసనసభలోకూడా నాకు తెలియజేశారు. ఆంధ్రరాష్ట్రము ఏర్పడిన తరువాత వాటిమీాధవున్న బాన్‌ను రద్దుచేసి ఆ సొసైటీలకుకూడా భూములు ఇవ్వవలసినదని, లంకభూములుగాని, దేవాలయం భూములుగాని ఇవ్వాలని ప్రభుత్వము వుత్తర్వులు జారీచేసింది. ఇక వీవర్సు సొసైటీలను గురించి చెప్పవలసి వచ్చినప్పుడు ఒకటి మాత్రము వారికి మనవి చేయవలసి వుంటుంది. చేనేత పరిశ్రమ అనే టటువంటి subject వాస్తవంగా పరిశ్రమల శాఖమీాద వస్తుంది. కాని చేనేత పరిశ్రమలు పనిచేస్తూ సహకార ఉద్యమములో చేరి చేనేత సహకార సంఘాల్లో పనిచేసేవారికి మాత్రము ఈ శాఖ కొంతవరకు బాధ్యతవహించవలసి వుంటుంది. అందువల్ల ఈనాడు ఆంధ్రరాష్ట్రములో దాదాపు 659 ప్రైమరీ వీవర్సు సొసైటీలు వున్నాయి. వాళ్ళకుకూడా రాష్ట్ర స్థాయికి స్టేటుహాండులూమ్ వీవర్సు కో-ఆపరేటివు సొసైటీ అని వున్నది. ఈ ఆంధ్రరాష్ట్రంలో వున్నటువంటి చేనేత సహకార సంఘాల్లో సగర్వంగా చెప్పకోతగినది ఒకటి వున్నది. యావత్ భారతదేశములో వున్నటువంటి కార్యం ఒకటి వారు సాధించారు. చేనేత సహకార సంఘాలు అన్నీకూడా చేరి వాటా ధనమును సేకరించి వారే స్వంతముగా ఒక స్పిన్నింగు మిల్లును, ధారం వుత్పత్తిచేసే ఒక మిల్లును వాళ్లు పెట్టుకొన్నారు.

గుంతకల్లులో అది వున్నది. చాలా బాగా పనిచేస్తున్నది. దీనికి పునాదిరాయి వేసినవారు మనభారత ప్రధాని పండిటు నెహ్రూ. ఈ మిల్లు కట్టిన తరువాత ప్రారంభోత్సవము చేసింది భారత ప్రభుత్వ పరిశ్రమల శాఖా మంత్రి T. T. కృష్ణమాచారి గారు. ఆ మిల్లు చాలా బాగా పనిచేస్తున్నది. ఆకారణముచేత అదే విధముగా ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఇంకొ దారం వుత్పత్తిచేసే మిల్లును తాడిపత్రిలో (అనంతపురం జిల్లా) పెట్టాలని అనుకొంటున్నాము. ఈ నాడు ఏ విధముగా అయితే వివిధ కర్మాగారాల్లో పనిచేసేటటువంటి కార్మికులకు గృహవసతి కల్పిస్తున్నారో, ఇండస్ట్రియలు హౌసింగు స్కీము క్రింద, అదే విధముగా చేనేతపని వారలకు గూడ గృహవసతి ఏర్పాటుచేయాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది. భారత ప్రభుత్వంకూడా దానికి ఈ సోహదం ఇస్తామని వారికి సహాయము చేస్తామనికూడా చెబుతున్నది. వారు చెప్పినటువంటి విధానము చూస్తే 100 కి 25 వంతులు ఉచితంగా చేస్తాము, తరువాత 25 వంతులు అప్పుగా ఇస్తాము, మిగతాది అక్కడవుండే టటువంటి సంఘాలు చేసుకోవాలి, లేకపోతే రాష్ట్రప్రభుత్వము సహాయము చేయవలసి వుంటుందన్నారు. కాని All India Handloom Board వారు మూడింట ఒకభాగము భారత ప్రభుత్వము ఉచితంగాను, 100 కి 50 వంతులు అప్పుగాను ఇచ్చినట్లయితే సులభంగా చేనేత పనివారలకు ఇండ్లు ఏర్పాటుచేయడానికి అవకాశము వుంటుంది అని సిఫార్సు చేసినారు. ఆ సిఫార్సును భారతప్రభుత్వము అంగీకరిస్తుందో లేదో తెలియదు. వారు అంగీకరించినట్లయితే ఇక్కడవున్న స్థలాలలో ఈ చేనేత పనివారలకు గృహవసతి ఏర్పాటు చేయడానికి అవకాశము వుంటుంది. ఇప్పటి కప్పుడే ఎమ్మిగనూరు గ్రామంలో దాదాపు 100 గృహాలు నిర్మింపబడి వున్నాయి. చేనేత పనివారలు బాగా నివసించడానికి అవకాశము ఏర్పడింది.

అదేవిధముగా కర్నూలుజిల్లాలో వడగండ్ల అనే గ్రామంలో చేనేతపనివారలు కొన్ని ఇండ్లు కట్టుకొన్నారు. కాని వారు ప్రభుత్వము నుంచి తీసుకొన్న ఋణాన్ని తీర్చడానికి ఆర్థికస్తోమత లేనటువంటి కారణముచేత చాలా ఇబ్బందుల పాలైనారు. వారికి ఈ సెస్సుఫండు నిధినుంచి కొంత సహాయము చేయాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది. అదేవిధముగా ఇతరచోట్ల వుండేటటువంటి చేనేత సహకార సంఘాల సభ్యులుగా వున్నటువంటివారికి గృహవసతి విషయం కూడా ఆలోచిస్తున్నది. ఈ నాడు ఆంధ్రరాష్ట్రములో (ఏటికొప్పాక) కో ఆపరేటివు షుగర్ ఫ్యాక్టరీ వున్నది. అది కోఆపరేటివ్ పద్ధతిపైన ఏర్పాటుచేయబడింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 4,5,6 ఫ్యాక్టరీల వరకు ప్రారంభించాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది. ముఖ్యముగా

Voting of Demands for grants (Contd.)

Demand XX—Co-operation

Sri D. Sanjivayya] [1st August 1955

ఎక్కడెక్కడ అయితే చెరుకు పండిస్తున్నారో ఆ రైతులు వుత్సాహంతో సహకార పద్ధతులపైన షుగరు ఫ్యాక్టరీని ఏర్పాటుచేసుకుంటాము, ప్రభుత్వము ఏమైనా సహాయముచేస్తారా అని ముందుకు వస్తున్నారు.

హిందూపురములో, చిత్తూరులో, తూర్పు గోదావరి జిల్లా పాలకొల్లులో, విశాఖపట్నం జిల్లా చోడవరంలో కూడా పెట్టుకుంటామని వస్తున్నారు. ఇదిగాక గుంటూరుజిల్లా చుండూరు అనే గ్రామంనుంచి రైతులువచ్చి ఇప్పటికప్పుడే 8 లక్షల రూపాయలు నిధిని సేకరించి బ్యాంకులో వేసినాము. మాకు కూడా ఒక షుగరు ఫ్యాక్టరీని సహకార పద్ధతులపైన యివ్వవలసిందని కోరుతున్నారు. అందువల్ల ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 4, 5, 6 మిల్లుల వరకు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నాము. ఇవన్నీ ఇట్లుండగా అసలు సహకార ఉద్యమము ఎట్లా పనిచేస్తున్నది అంటే, ఇందులో సహకార సంఘాలకు అధ్యక్షులుగా వున్నటువంటివారు, సంఘ సభ్యులుగా ఉన్నటువంటివారు, లేకపోతే సంఘ కార్యనిర్వాహకవర్గంలో వున్నటువంటివారు, ఇది ఏదైన లాభదాయకంగా వుందా అనే సమస్యనుగురించి ఆలోచించినట్లయితే, అక్కడక్కడ కొంతమంది సంఘ అధ్యక్షులు లేకపోతే కార్యనిర్వాహకవర్గంలో వున్నటువంటి సభ్యులు ఈ సహకార సంఘాలలో వున్నటువంటి డబ్బును దుర్వినియోగము చేస్తున్నటువంటిమాట వాస్తవమే. ఇది రోజూ కూడా చూస్తున్నాము. కోర్టులలో కేసులు జరుగుతున్నాయి. వాళ్లు అపహరించిన సొమ్మును కూడా రాబట్టడానికి చర్యలు తీసుకుంటున్నాము. అందువల్ల ఈ సహకార ఉద్యమంలో ఇటువంటి evils లేకుండా perfect గా వుండడానికిగాను చర్యలు తీసుకొంటున్నాను. అక్కడక్కడ కొన్ని జరుగుతున్నాయని కఠిన చర్యలు దీసుకొంటున్నాము. ఆ కారణంచేత నూటికి కోటికి ఒకచోట జరిగితే ఈ వుద్యమము అంతా కూడా నిష్ప్రయోజనంగా వుందని, లేకపోతే ఇది మంచిమార్గంలో నడవడములేదనిచెప్పడము భావ్యముకాదు. అందువల్ల గౌరవనీయులైన సభ్యులు ఏమైనా సలహాలు వుంటే వాటిని చెప్పినట్లయితే ఎంతవరకు వాటిని అమలు జరపడానికి అవకాశం వుందో పరిశీలించి తప్పకుండా చర్య దీసుకుంటామని నేను ఈ శాసన సభకు హామీ ఇస్తున్నాను.

ఇప్పుడు ఒక సంఘము వుంటుంది. అందులో 30, 40 మంది సభ్యులు ఉంటారు. ఆ సంఘములో వున్నవారందరూకూడా బంధువులో, స్నేహితులో అయి వుంటారు. వారిలో ఒకరిని అధ్యక్షులుగా చేస్తారు. చేసినతరువాత కొన్ని సంవత్సరములవరకు అతనే అధ్యక్షులుగా వుంటూవుంటారు. ఎవరు అయినా కొత్తవారువచ్చి, ఆ సంఘంవల్ల లాభముకలిగే అవకాశము వుంది, అందులో నేను చేరుతాను అంటే

చేర్చుకోడానికి వీల్లేదు అని చెప్పుతున్నారు. కాని ప్రభుత్వమో లేకపోతే రిజిష్ట్రారు గారో ఏదైనా డైరెక్షను ఇస్తే, లేకపోతే ఒకవిధమైనటువంటి వొత్తిడితెస్తే అతడిని చేర్చుకొని తీరాలిఅనే అధికారంకూడా ఈ చట్టములో లేదు. అది చాలా బాధకరంగా వున్నది. అందుచేత ఈ చట్టంలో (ఇది 1932 వ సం॥లో ఆమోదింపబడింది.) కొంత మార్పు తీసుకురావాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది. ఏ విధముగా సవరణలుచేస్తే బాగుంటుందో, ఈ వుద్యమము ముందంజ వేయడానికి అవకాశము వుంటుందో. ఇతర ప్రజానీకమునుకూడ ఈ సంస్థలలో చేర్చుకోడానికి అవకాశము వుంటుందో, అన్ని విషయాలనుకూడా ప్రభుత్వము పరిశీలిస్తుంది. త్వరలోనే ఒక బిల్లును ప్రవేశపెట్టి ఆ సవరణలను చేసినట్లయితే ఈ వుద్యమము తప్పకుండా perfect గా నడపడానికి అవకాశము వుంటుంది. అందువల్ల మీ రందరూకూడా గవర్నమెంటుకు మీ సలహాలను చెప్పి ప్రోత్సాహము ఇస్తారని ఆశిస్తూ, ఈ పద్దుమీద చర్చ సాగించవలసిందని సభవారిని కోరుతూ ఇంతటితో సెలవుతీసుకుంటున్నాను.

Mr. SPEAKER : The motion before the House is "that Government be granted a sum not exceeding Rs. 56,37,300 under Demand XX—Co-operation."

Now we come to cut motions.

358

(449) Sri P. SUNDARAYYA :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 56,37,300
for Co-operation by ... Rs. 100

(వ్యవసాయ కూలీలకు, బీద ప్రజానీకానికి, పరపతి లభ్యమయ్యేటట్లు తగినపథకాన్ని ఏర్పరచనందులకు.)

Voting of Demands for Grants (Contd.)

Demand XX—Co-operation

[1st August 1955

359

(450) SRI P. SUNDARAYYA : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 56,37,300
for Co-operation by ... Rs. 100

(చేనేత పారిశ్రామికులకు కనీస జీవితభృతి కల్పించడానికి కావలసిన ఆదాయము కూలీరేట్లు వచ్చేటట్లు చేయజాలక పోయినందులకు.)

360

(93) SRI M. NAGI REDDI : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 56,37,300
for Co-operation by ... Rs. 100

(Credit Co-operative Society ల అభివృద్ధిని గురించి తుమ్మలచెరువు, దాచేపల్లి కో-ఆపరేటివ్ సొసైటీలో జరుగుచున్న అక్రమాలను గురించి.)

362

(145) SRI V. VISWESWARA RAO : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 56,37,300
for Co-operation by ... Rs. 100

(వ్యవసాయ కూలీలకు కో-ఆపరేటివ్ సంస్థలద్వారా అప్పుల సౌకర్యం కలుగ చేయకపోవుట గురించి.)

366

(239) SRI G. NAGESWARA RAO : Sir, I beg tomove :

To reduce the allotment of Rs. 56,37,300
for Co-operation by ... Rs. 100

(1. లంకభూములను పాటకు అక్షన్ పెట్టకుండాను ఎకరానికి ఒక మాటు రేటుకు మించకుండా ఎఫ్. యల్. సి. సొసైటీలకు యిచ్చే విషయములోను.

2. 3 సంవత్సరముల సగటు రేటుకు సొసైటీలను డిమాండు చేయకుండావుండే విషయములోను.

3. ఎఫ్. ఎల్. సి. సొసైటీలమీద వున్న నిషేధాన్ని రద్దుచేసే విషయము లోను.

4. లేబరు కంట్రాక్టు సొసైటీలకు 2500 రూ.లకు మించిన కంట్రాక్టులుకూడా యిచ్చే విషయంలోను చర్చించేందుకు.)

367

(279) SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 56,37,300 for Co-operation by ... Rs. 100

(గ్రామ-నామమున క్రెడిటు సొసైటీల నిర్మాణం జరపాలి.)

367

(334) SRI P. SATYANARAYANA : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 56,37.300 for Co-operation by .. Rs. 100

(వీవర్సు సొసైటీల వ్యాపారాభివృద్ధికి జిల్లా సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకులు సహాయం చేయకపోవడం ప్రభుత్వదృష్టికి తెచ్చుటకు.)

368

(356) SRI S. VEMAYYA :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 56,37,300 for Co-operation by ... Rs. 100

(హరిజన ఉద్యోగస్థులు నామమాత్రమే శాఖలో ఉన్నందుకు.)

369

(357) SRI S. VEMAYYA : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 56,37,300 for Co-operation by ... Rs. 100

(పరపతి శాఖకు దేవాదాయ రెవిన్యూ, చేపల శాఖకు సహకారము లేనందుకు.)

Mr. SPEAKER :—The main demand and the cut motions are now before the House for discussion.

3-30 p. m.

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా! ఇప్పుడు మంత్రిగారు ఈ డిమాండును ప్రవేశపెట్టుచూ co-operative society ప్రజలకు, రైతాంగమునకు రావలసిన ఋణమును 3.5% మాత్రమే ఇస్తున్నారని చెప్పినారు. అంటే ఎంత తక్కువో కన్పడుతూనే వున్నది. ఈనాడు రైతులకు ఋణములు సౌకర్యములు లేక చాలా బాధపడుచున్నారు. అందువల్ల రైతులకు ఋణసౌకర్యములను అభివృద్ధి చేయడానికిగానే co-operative unions వచ్చినవి. కాని ఈనాడు ఆ రూపములో co-operative moment జరగడములేదు. పూర్వము దాని యొక్క ఆశయము one for all, all for one అయినప్పటికికూడా ఈనాడు రాజకీయములతో ముడిపెట్టి, ఈ రోజుల్లో గ్రామాలలో రైతులకు డబ్బు కావాలంటే, గ్రామాలలో society స్థాపించాలంటే, ముందు ఏ పార్టీకి ఓటు చేస్తావు అని అడిగి గ్రామాలలో డబ్బు యివ్వడము జరుగుచున్నది గాని అందరకు డబ్బు లభ్యము కావడము లేదు. అనేక గ్రామములలో ఉదాహరణలు చెప్పవచ్చు. ఆదర్శమును నీటకలిపి క్రొత్త ఆదర్శముతో ఉండి పనిచేస్తున్నారు. ముఖ్యముగా వ్యవసాయ దారులకు డబ్బు కావాలి. దానిని ప్రత్యేకముగా పెట్టుబడిదారులు తమ చేతులలో పెట్టుకొని ఈ సామాన్య ప్రజానీకమును ముఖ్యముగా రైతులను బాధ పెట్టుచున్నారు. ప్రధానముగా ఆర్థికమైన వసతులు రైతాంగమునకు కావలెను. మంత్రిగారు ఇప్పుడు కొన్నిచోట్ల క్రొత్తవాళ్ళను చేర్చుకోమన్నచో చేర్చుకోవడము లేదు అన్నారు. క్రొత్తవారిని చేర్చుకొనుటే కాదు తండ్రినుంచి కొడుకునకు వారసత్వముగా వస్తున్న societies అనేకము వున్నవి. తండ్రి కొడుకునకు వారసత్వము అప్పచెప్పచున్నప్పుడు క్రొత్తవారిని చేర్చుకొనుట ఎక్కడనుండి వస్తుంది? ఇక agricultural labour credit societies వున్నవి. అవి ఎన్నిసంవత్సరములనుంచి work చేస్తున్నవో కాని వాటిని అన్నింటిని దివాలా తీయించినది మన ప్రభుత్వము. ఇప్పుడు నా అనుభవములో ప్రత్యేకముగా వ్యవసాయ కూలీలకు ప్రత్యేకముగా society లేదు. గ్రామాలలోని సొసైటీలలో ఈ క్రొత్తవాళ్లు చేరుతాము అంటుంటే అందులోవున్న భూస్వాములు పెత్తందారులు తమ బంధువులను, తమ మిత్రులను చేర్చడానికి ప్రయత్నం చేస్తారు కాని వ్యవసాయ కూలీలను చేర్చుకొనుటకు యిష్టపడరు. మొట్టమొదటే మంత్రిగారు ఈ co-operative system లో ఒక పెద్ద defect ఉన్నదన్నారు. ఎవరైనా సభ్యునిగా నన్ను చేర్చుకొనండి అంటే, నిన్ను చేర్చుకొనుటకు వీలులేదు అంటే, అతనిమాట వినవలసినదే. అదేవిధముగా నన్ను ప్రెసిడెంటు పదవినుంచి దించుటకు వీలులేదు అంటే, అతను ఎంత నిరంకుశత్వముగా పనిచేస్తున్నప్పటికీ, ఎన్ని బినామీ loans తెచ్చినప్పటి

1st August 1955] [Sri V. Visweswara Rao

కిన్ని ఎంతమందిని మోసగించి డబ్బు తీసుకున్నప్పటికిన్ని వాళ్ళ మాట నెగ్గవలసిందే. దానివిషయం అనేక మారులు ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చినాకూడా ఏమిపని జరుగలేదు. ఈ విధముగా చూచినప్పుడు village credit societies ప్రతి సంవత్సరమునకుకూడా అంత కంతకు తగ్గుమన్నది. 53 సం॥నకు 54 సం॥నకు చాలా తేడాఉన్నది. కాని మంత్రిగారు ఈ సం॥ అంకెలుకూడా యిచ్చివున్నట్లయిన బాగుండేది. గొర్రెకు బెత్తెడుతోక అన్నట్లుగానే ఉన్నది. Co-operative ఆశయమును ముందుకు తీసుకువెళ్ళడానికి ఈ మన Co-operative Welfare State, లేకపోతే socialistic pattern of society అనే ఆశయమును అమలు జరుపుటకు మనము ఈ విధముగా కృషిచేయవలసి యున్నది. ఈ co-operative societies భాగ్యవంతులకు భూస్వాములకు తప్పితే పెదరైతులకు వ్యవసాయ కూలీలకు ఏ విధముగానూ ఉపకరించడము లేదు. ఇంకొక విచిత్రము. Election లో ప్రధానపాత్ర వహించిన వాళ్లకు ఎక్కువ సహాయము జరుగుచున్నది. ఉదాహరణకు గుంటూరు జిల్లాలో దానవాయిపల్లిలో 75,000 రూపాయలు society ల ద్వారా తీసుకున్నారు. అవి యింతవరకు వసూలు చేయలేదు. ఎవరికి ఎంత యిచ్చారు అనే విషయముకూడా వారికి తెలియదు. అందులో చాలవరకు బినామీగా వున్నదని వసూలు చేయలేదని అనేక రూపాల petitions పెట్టినప్పటికీ, ఏమిచర్య జరుగలేదు. అటువంటివాటి list మంత్రిగారికి యివ్వదలచుకుంటే అది చాలా పెద్ద list అయ్యేటట్లు కన్పిస్తున్నది. అదికాక యీ Act 1932 లో pass చేశారు. కాని దాని ఆచరణలో మనకు అనేక యిబ్బందులు వచ్చుచున్నవి. దానిని మార్చుటకు అనేక వాగ్దానములు ప్రభుత్వము చేసినది కాని దానిని మార్చలేదు. తరువాత interest విషయములో Reserve Bank 1½% interest తో societies కు యిస్తున్నది కాని యీ society వాళ్లు రైతులకు 6¼% వడ్డీకి యివ్వడము జరుగుచున్నది. ఇంకా panel interest అనే పేరుతో 12½% వడ్డీకికూడా యిస్తున్నవి. Act లో రైతాంగమునకు ప్రజానీకమునకు తక్కువ వడ్డీతో యివ్వవలెనని ఉన్నప్పుడు 6¼% కాకుండా panel interest కూడ వసూలు చేయవలసిన అవసరమేమిటో నా కర్థము కావడము లేదు. ఆ రేటును తగ్గించాలని మనవిచేయు చున్నాను. Interest తేడాల వల్ల Co-operative societies చాలా లాభమును పొందుచున్నవి. ఇంకొక న్యూ స్కీము తీసుకువచ్చిరి. ఇందులో merger of the societies అని చెప్పి 10 వేల పెట్టుబడితోగల సొసైటీలను కలిపి ఒకే society గా చేయాలని యిప్పుడిప్పుడే పథకములు తయారు చేయడము, ప్లానులు తయారు చేయడము జరుగుచున్నది. అందువల్ల చాలా నష్టముకూడా వస్తుందని నేను అనుకొనుచున్నాను. మా జిల్లాలో

[Sri V. Visweswara Rao] [1st August 1955

అనేక societies ఉన్నవి. ఎక్కడైనా ఒకటి, రెండు, మూడు societies ఉంటే అవి ఇంతవరకు చిన్న గ్రామాలను సహాయము చేయుట కొరకు ఉంటే head office వాళ్లు వాటికి డబ్బుయివ్వకుండా ఆ గ్రామాలలోవున్న యిద్దరు ముగ్గురికి మాత్రము డబ్బుయిచ్చి మిగతా డబ్బును వారి యిష్టమువచ్చినవారికి యిచ్చుకొనుచున్నారు. కనుక ఏ గ్రామానికి ఆ గ్రామానికి ఒక్కొక్క society పెట్టి రైతుల అవసరములను తీర్చుటకు పూనుకోవలసినదిగా కోరుచున్నాను.

ఐతే Rural Banks విషయంలోకూడా organize చేయడం జరుగుతుందన్నారు. మంత్రిగారు శెలవిచ్చారు, కృష్ణాజిల్లాలో organize చేశారని. కాని అనుభవంలో జరుగుతున్న దేమిటంటే దానికి 50 వేల రూపాయలు share capital వసూలుచేయాలి. Rural banks కు 50 వేల రూపాయలు వసూలు చేయాలంటే కష్టమైనవిషయం. ఈ share capital ను 50 వేలనుంచి 20 వేలకు తగ్గిస్తే పెద్ద పెద్ద గ్రామాలలో open చేయడానికి అవకాశం వున్నది. అనేక ప్రజలకు ఎక్కువ సౌకర్యం పెంచడానికి అవకాశం వున్నది. ఆ విధంగా మనం దానిని సవరించాల్సిన అవసరం వున్నది. దాంట్లో కొన్ని bye-laws లో 10 రెట్లు యివ్వడానికి అవకాశం వున్నప్పటికీకూడా 8 per cent కు bye-law మార్పుచేయడం జరిగింది. ఎందుకు చేశారో అర్థం కావడంలేదు. ఐనప్పటికీ, దానిని 10 రెట్లు చేయవచ్చు. అట్లాచేస్తే ఉత్సాహంతో ముందుకువస్తారు కనుక ఆ విధంగా చేయాలని కోరుతున్నాను. ఈ విధంగా Rural Banks వున్నాయి. ఇక Central Banks విషయం తీసుకుంటే గ్రామాలలో వారి ఆధిపత్యం స్థాపించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ Central Banks లో కనీసం ప్రజాస్వామ్యం అమలు జరుగడం లేదు. ఈ విషయమై అనేకసార్లు శాసనసభ్యులు చెప్పారు. మహాజరు petition లు రావడం జరిగింది. కాని ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నారో ఆలోచించడానికి అవకాశం లేకుండా వున్నది. ఇవి autonomous Banks, వాటి వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోడానికి వీలులేదని యీ సందర్భంలో చెప్పారు. ఉదాహరణకు ప్రకాశంనగర్ buildings విషయంలో ఎక్కువమంది సభ్యుల తీర్పుడం అమలు పరచలేరు. దీనిమీద చర్య తీసుకోలేదు. తరువాత Masulipatam లో Krishna Co-operative Central Bank లో 728 సభ్యులుంటే అందులో 300 సభ్యులకు తెలియకుండా meeting జరిపి తానే President అయి నటువంటి సంగతి మీ కందరకు తెలుసును. ఇది మంత్రిగారికి దృష్టికితెచ్చినా ఏమి జరిగిందో రిపోర్టు తెచ్చుకోడానికి చర్య తీసుకోలేదు. ఈ Central Banks వ్యవహారం ఎంత దారుణంగా వున్నదో దీనినిబట్టి స్పష్టంగా తెలుస్తున్నది. ఇదే

1st August 1955] [Sri V. Visweswara Rao

విధంగా గుంటూరు Central Banks యింకా అనేక Banks లో ప్రజాస్వామ్యము నిలవాల్సిన అవసరం వున్నది. దానికి తగుచర్యలు తీసుకోవాలి. తరువాత Field Labour Credit Societies గురించి మంత్రిగారు చెప్పారు. 803 Society లున్నాయని చెప్పారు. 523 సొసైటీలకు భూమి యిచ్చాము అని చెప్పారు. ఈ సొసైటీలు ఏ రూపంలో పనిచేస్తున్నాయో ఆలోచించవలసిన అవసరం వున్నది. వీటినిగురించి ఎన్నోసార్లు మీ దృష్టికి తెచ్చాము. ఏమీ చర్య తీసుకోడం లేదు. కైకలూరు తాలూకా వరిపాక గ్రామంలో అక్కడున్నటువంటి President లు Field Labour Credit Societies లను తమ చేతుల్లో పెట్టుకొని భూమి కావాలన్నవాళ్లమీద తగాదాలు పెడుతున్నారు. దానిమీద రిపోర్టువచ్చినప్పటికి కూడా నిజముగా ఏమి చర్య తీసుకున్నదో తెలియదు. అదే విధంగా కొటికలపూడి F. L. C. S. President 40,50 మంది నోరుకొట్టి వాళ్ల పేరుమీద Society ని అనుభవిస్తున్న విషయం Department దృష్టికి తీసుకువచ్చినా ఏమీచర్య తీసుకోడం లేదు. దీని చిదంబర రహస్యమేమిటో తెలియదు. అనేక Society లు organize చేశారు. ఇదిగో ఫలానాచోట భూమి వున్నదని Revenue Department చెప్పినప్పుడే Society లు organize చేయడం జరుగుతుంది. బందరు తాలూకాలో భూస్వాములు పేచీలు పెడితే complaints వస్తే పరిశీలించడానికి వీలులేకుండా యీ నాడు Society లు నామ మాత్రంగా వుండిపోయాయి. ఈ విధంగా అనేక రూపాలుగా సొసైటీలు organise చేస్తారు. Labour Contract Society లున్నాయి. పేరుకు మాత్రం వున్నాయి. ఈ ప్రాథమిక Society లు స్థాపించాలని అనేక petition లు పెడుతున్నారు. అవి పని చేసే సౌకర్యం కలుగచేయాలని కోరుతున్నాను. ఇంకో విషయమేమిటంటే Field Labour Society ని register చేయడానికి 500 రూపాయలు కావాలంటారు. అసలే తిండిలేనివారు 500 వందలివ్వాలనడం న్యాయం కాదు. దానిని సవరించి 100 రూపాయలకు తగ్గించాలని, అవసరమైతే డబ్బు లేకుండా అయినా register చేసి, శిస్తురూపంగా డబ్బుకట్టవలసిన పద్ధతిలో, register చేయడానికి దీనిని అడ్డంకుగా పెట్టకూడదని ఆ విధంగా దీనిని సవరించాలని కోరుతూ విరమిస్తున్నాను.

**(At this stage, Mr. Deputy Speaker occupied the Chair)**

SRI P. VENKATASUBBAYYA :—ఉపాధ్యక్షా మహాశయా! మంత్రిగారు శెలవిచ్చినరీతిగా రైతు ఋణభారంతో కృంగి కృశించి పోతున్నారని 1904 సంవత్సరంలో Co-operative Act కావింపబడింది. Rural Co-operative Credit Society ప్రాముఖ్యత యిది. Urban Co-operative Society లున్న

Sri P. Venkatasubbayya] [1st August 1955

కారణంచేత యివి ఎక్కువగా వృద్ధిలోకి రావడం జరిగింది. 1912 లో Act II of 1912 Act ప్రకారంగా పరిమిత ఆర్థిక పరిస్థితులు కలిగినవారే (men of limited means) యిందులో సభ్యులుగా చేరడానికి అవకాశం వున్నదని చెప్పబడింది. దానిద్వారా యీ సంవత్సరంలో అనేకపరిమితి సంఘాలు ఏర్పాటుచేశారు. Non-credit Co-operative Societies నిర్వహించడానికి ఏర్పడి యీ Co-operative societies క్రింద Weaver Societyలు ఇంకా అనేక రకాలైన special types of societies ఉత్పన్నమై యీ సంస్థ వృద్ధిచెందినది. 1932లో Act VI of 1932లో అధికారాలు Co-operative Departmentకు అప్పచెప్పబడింది—organization, supervision and liquidation. సృష్టి స్థితిల సంహారక త్వాలు యీ Department కు అప్పచెప్పబడినవి. సర్వాధికారాలు ఒకరిచేతులోకివచ్చినపుడు నిరంకుశత్వంగా ప్రవర్తించడం జరుగుతూవుంటుంది. ఈ సంస్థలకు సంఖ్యాబలమే గాని quality లేదని మనవిచేస్తున్నాను. Quantity బాగానే వున్నది. ఇన్ని share capital సభ్యులున్నారు, యిన్ని బుణాలు పంపకం జరిగింది అని చెప్పడానికి సబబుగానే కనబడుతుంది. సౌజన్యంగానే వుంటుంది. కాని qualitative గా ఏమిపని చేస్తున్నారు అని ఆలోచించినట్లయితే సక్రమంగా పనిచేయడంలేదని చెప్పాలి. కారణం, organization, susporvision ఒకరే చేయడంవల్ల తాముపెట్టిందే పేరు అన్నట్లు తాముచేసినది సవ్యంగానే వుందని report వ్రాస్తారు. 1953 సంవత్సరాంతంలో యీ society లకు 15 Central Banks 907.58 లక్షలు, పరపతులు యిచ్చారు. ఇందులో credit సంఘాలకు 320.66 లక్షలుమాత్రమే యిచ్చారు. అంతమట్టుకే Non-Credit Co-operative Societies కి ప్రాధాన్యత యివ్వబడింది. Credit Co-operative Society ల విషయంలో మనం ఏ కారణంచేత యీసంఘాలు ఏర్పాటుచేశామో లక్ష్యమును విస్మరిస్తున్నాం. మధ్యవర్తులనుంచి అప్పుయిచ్చే పద్ధతే వున్నది. ఈ మధ్యవర్తులను తొలగించి agriculturists కు cheap credit facility కలుగజేయడానికి యీ Central Society లను మార్చాలి. తరువాత Secretary గా, Director గా, మధ్యవర్తులను ఏర్పాటుచేశాము. అమాయకప్రజానీకంను సభ్యులుగా చేసుకొని బినామీ loans హస్తగతం చేసుకోవడం అమాయక ప్రజలపై liquidation, execution proceedings ను తెచ్చి వారి ఆస్థిపాస్తులను వేలంవేయడం జరుగుతున్నది. ఈ విధంగా అన్ని అధికారాలు ఒకే departmentకు యిచ్చిన కారణంచేత యీమోస్తరుగా జరుగుతుంది. ఈ co-operative వ్యవస్థను తక్షణం పరిశీలనచేసి 1932 లో చేసినటువంటి యీ Act ను సంపూర్ణంగా సవరిస్తేనే గాని ప్రయోజనములేదని మనవిచేస్తున్నాను.

1st August 1955] [Sri P. Venkatasubbayya

తర్వాత ఇంకొక ముఖ్య విషయమేమంటే యీ శాఖను మంచి స్థితిలోనికి తీసికొనిరావాలంటే bifurcation of audit వుండాలి. ఈ శాఖలో ఎంత జమా ఖర్చులు వచ్చినాయో ఎంత లాభము వచ్చిందో ఏలోపాలున్నాయో చెప్పడానికి ఆ శాఖలో వుండే ఉద్యోగస్థులు అక్కడపోయి పని చేసినట్లయితే బాగుంటుంది. కాని ఆ అధికారులపై ఏమి చెప్పడానికి వీరికి ధైర్యములేదు, భయము, అందువల్ల ఎక్కువగా విమర్శించి వ్రాయడానికి సాహసించలేరు గనుక ఆ తప్పులన్ని బయటికి రావడములేదు. అందువల్ల యీ bifurcation of audit ఎంత త్వరగా జరిగితే అంత మంచిది. దానికి వేరేశాఖ పెట్టి Auditor ను ప్రత్యేకముగా నియమించడమో లేకపోతే Chartered Accountantsకు అప్పగించడమో చేయవలసియున్నది. ఆ విధంగా చేసినట్లయితే యీ శాఖలో వుండే లోపాలంతా కూడ బయిటపెట్టడానికి వీలుపోతుంది, సమీకరించడానికి కూడా వీలు పోతుంది. తర్వాత యీ Co-operative Department లో Co-operative Sub-Registrars, Senior Inspectors, Junior Inspectors సంఖ్య చాల పెరిగిపోయింది. ఎక్కడ బట్టినా కూడా ఈ శాఖలో సంఖ్య పెరిగిపోయింది. Quality కూడా తగ్గిపోయిందని మనవి చేస్తున్నాను. దానిని సంస్కరించడానికీగాను ఒక్కొక్క తాలూకాకు లేక రెండు మూడు తాలూకాలకు చేర్చి ఒక Divisional Office పెట్టి అక్కడ దానిని ఒక సబ్ రిజిస్ట్రార్‌కుగాని Co-operative Inspector కు గాని Junior Inspector కు గాని supervisor కు గాని అప్పజెప్పినట్లయితే అక్కడ పర్యావేక్షణ చాల త్వరగా జరుగుతుంది, ఆ శాఖలలో వుండేలోపాలన్ని కనిపెట్టడానికి సంస్కరించడానికి వీలుగా వుంటుంది. గ్రామాలలో వుండే ప్రజలు జిల్లా Head-quarters కు పరుగెత్తుకొనిపోవడానికి చాల డబ్బు ఖర్చు పెట్టుకొని చాలవ్యయ ప్రయాసలకు గురికావలసివస్తుంది. అటుల లేకుండా Divisional Offices పెట్టినట్లయితే లోపాలన్నిటిని సవరించుకోడానికి సంస్థలను సరిచేయడానికి అవకాశముంటుంది కనుక ఆవిధంగా సంస్కరణచేస్తే సరిపోతుందని సలహాయిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

SRI P. RAJAGOPAL NAIDU:—ఉపాధ్యక్ష మహాశయా! ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను. కాని మంత్రిగారికి ఒక్క విషయము చెప్పదలచుకున్నాను. అదేమిటంటే యీ మధ్యలో సహకార సంఘాలకు Multi-purpose Co-operative Credit Societies అని పేరు పెట్టినారు. కాని మనము బాగా

Voting of Demands for grants (Contd.)

Demand XX—Co-operation

Sri F. Rajagopal Naidu] [1st August 1955

పరిశీలనచేసి చూస్తే అవి Multi-purpose Co-operative Credit Societies కాకుండా ఏకార్థ సాధక సంఘాలుగనే వున్నాయి. దానికి ఒక్కటే purpose వున్నట్లున్నది. అది ఋణము యివ్వడము మాత్రమే. కాబట్టి ఆపేరు పెట్టి నందుకు దానికి సంబంధించినటువంటి కార్యక్రమాలు గట్టిగా అవలంబిస్తే మంచిది. లేకపోతే ఆపేరు తీసివేస్తే మంచిది అని అనుకుంటాను. రెండవది ఏమిటంటే యీ సహకార సంఘాలు కూడ సరిగా పనిచేయక పోవడానికి కొన్ని కారణాలు వున్నాయి. ఎందుకంటె వాటి jurisdiction చాల పరిమితముగా వున్నది. చిన్న చిన్న గ్రామాలలో Societies పెట్టినందువల్ల అవి సరిగ function చేయలేకుండా వున్నాయి. ఎందుకంటే వాటికివచ్చే ఆదాయము చాల తక్కువ. అధ్యక్ష, కార్యదర్శుల యొక్క ఖర్చులకుకూడ చాలడములేదు. కాబట్టి నష్టము ఎక్కువగా వున్నది. అందువల్లనే మీరు Rural Banks పెట్టి వాటిని replace చేస్తే బాగుంటుంది అని నేను అభిప్రాయ పడుతున్నాను. రెండవది ఏమిటంటే ఋణము యివ్వడానికి, పంపకము చేయడానికి మాత్రమే ఇప్పుడు ఎక్కువగా Co-operative Societies ఉపయోగపడుతూవున్నాయి. ఉత్పత్తి చేయడానికి ఎక్కువగా ఉపయోగపడడములేదు. కాబట్టి ఉత్పత్తి కార్యక్రమాన్ని అభివృద్ధిచేసిన తర్వాత సహకార ఉద్యమాన్ని బలపరిస్తే బాగుంటుంది. ఉత్పత్తికి కూడా యీ సహకార సూత్రాన్ని అనుసరించడానికి పూనుకుంటే మంచిది. ఈ నాడు శ్రీ సంజీవయ్య గారు యిలాంటి విప్లవకరమైన మార్పు యీ సహకార ఉద్యమములో దీసుకొనిరావాలని నేను కోరుతున్నాను. పైగా సహకార ఉద్యమానికి మూలాధారముగా ఉత్పత్తి పెరుగవలసి యున్నదని అందరు అంటూవున్న ఈ సమయములో వ్యవసాయములో కూడా సహకారవిధానాలను ప్రవేశపెట్టడానికి ఎందువల్ల పూనుకోలేదో తెలియడములేదు. అందువల్ల దానిని గురించి గట్టిగా ఆలోచించాలని నేను కోరుతున్నాను. మరొకటేమిటంటే యీ ఋణాలు యివ్వడము చాలవరకు ఈ జాతీయ విస్తరణ ప్రణాళిక ఎక్కడైతే అమలు జరుగుతున్నదో అక్కడే ఎక్కువగా ఋణాలు యిస్తున్నారు. కాని బయటవున్న ప్రాంతాలకు హెచ్చుగా ఋణాలు యివ్వడములేదు. ఈనాడు యిస్తున్న డబ్బు మంత్రిగారు చెప్పినట్లు రైతులకు 98 కోట్ల రూపాయలు కావలసివుంటే 6% మాత్రమే ఇప్పుడు ప్రభుత్వము యిస్తుంది. ఆ 6% కూడా ఏదో కొన్ని ప్రాంతాలలోనే, ఈ ప్రణాళిక అమలుపరుస్తున్న భాగాలలోనే, యిస్తూవుంటే మిగిలిన ప్రదేశాలలోవుంటే వారందరు కూడా అప్పులు దొరకకుండా చాల కష్టాలు పడుతున్నారు. కాబట్టి జాతీయవిస్తరణ ప్రణాళికలు ఎక్కడైతే అమలు జరుపుతున్నారో వాటికి తుల్యము

గానే ఇతర ప్రాంతాలలో కూడా యివ్వాలని కోరుతున్నాను. మరొకటి గృహనిర్మాణ సమస్య. ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక విషయములో ఎక్కువగా Industries కు ప్రాధాన్యము యివ్వబోతున్నారు. అందువల్ల పట్టణాలలో వున్నటువంటి కార్మికులకు గృహాలని కూడా నిర్మాణముచేయాలని అనుకుంటున్నారని పెద్ద వదంతి వున్నది. పైగా కేంద్ర ప్రభుత్వము యిస్తున్నటువంటి statements కూడా అలాగే వున్నవి. ఇది చాలా విచారించ తగినటువంటి విషయము. పట్టణాలలో వున్న పేదవారికి కార్మికులందరికికూడా గృహనిర్మాణము చేయవలసిన అవసరము హెచ్చుగా వుందని మేము కూడా అంగీకరిస్తున్నాము. కాని గ్రామాలలో వున్న వ్యవసాయ కూలీలకు గాని, సామాన్యమైన నిరుపేద ప్రజానీకానికిగాని యీనాడు గృహాలు లేవనే విషయము అందరికి తెలిసిన విషయమే. కాబట్టి వారికికూడా సహకార గృహనిర్మాణ వసతిని కల్గించాలని మన ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వముమీద ఒత్తిడితెచ్చి గ్రామములలో గృహనిర్మాణాన్ని హెచ్చుగా ప్రోత్సహించాలని కోరుతూ విరమిస్తున్నాను.

SRI J. CHANDRAMOULI :— :—ఉపాధ్యక్షా, నేనీ డిమాండును బలపరుస్తున్నాను. ఈ సందర్భములో రెండు మూడు సూచనలను మంత్రిగారికి చేయదలచుకొన్నాను. అవి ఎంతవరకు ఆచరణ యోగ్యమో వారు చూపవలసిందిగా కోరుచున్నాను. మొదటిది యుద్ధకాలములో ప్రతిజిల్లాకు wholesale co-operative stores స్థాపించారు. ఆహారపదార్థాలు చాలకొరతగా వున్న రోజులలో జిల్లాల్లో wholesale co-operative stores చాల చక్కగా పనిచేసి black-market ను అరికట్ట గలిగినవి. కాని యుద్ధానంతరము ఇపుడు సరకులన్ని సరఫరా జరుపుతున్న రోజులలో అవి చాల హీనస్థితికి వచ్చినాయి. పూర్వము ఎన్నో లక్షలు సంపాదించినప్పటికి ఇప్పుడు మనరాష్ట్రములో వున్న జిల్లా wholesale co-operative stores నష్టముతోనే నడుస్తున్నట్లు తెలుస్తుంది. కాబట్టి వాటిని మళ్ళీ పునరుద్ధరించడానికి మంత్రిగారు గట్టిగా ప్రయత్నించాలని కోరుతున్నాను. ఈమధ్యనే వాటి భవిష్యత్తు ఆలోచించడానికి రెండు మూడు conferences కూడా మద్రాసులో జరిగినాయి. అప్పుడు వాటిని మార్చే పథకము ఆలోచిస్తున్నామని conference లో తెలియజేశారు. వాటి నన్నిటినికూడా marketing societies గా మారుస్తామని అన్నారు. అది ఆలోచనలోనే వున్నది కాని ఆచరణలో పెట్టలేదు. Marketing societies గా మార్చినట్లయితే ఇవి బాగా పనిచేయగలవనే మేము అనుకొన్నాము. Marketing societies గా

మార్చి అన్ని పరికారాలు వాటి ద్వారా సరఫరా చేసేటట్లయితే బాగుంటుంది. Manures విషయములో యీ tend r Firms అన్నిటిని తీసివేసి వాటిని complete గా ఈ Co-operative stores కే యిచ్చినట్లయితే చాల చక్కగా పనిచేయగలవని నేను మంత్రిగారికి మనవి చేసుకుంటున్నాను. ఎందుకంటే ఈ co-operative stores ప్రక్కనే tender Firms కూడా సరఫరా చేస్తున్నప్పుడు co-operative stores దగ్గర stock వున్నంతవరకూ tender Firms వారు తమదగ్గరవున్న సరకులను సరఫరా చేయకుండా ఈ stock ఐపోగానే చాలచోట్ల Black market లో వాటిని విక్రయిస్తున్నారు. అందుమూలకముగా రైతులకు కావలసినపుడు ఈ manures దొరకడము లేదు. వారు దానికి చాల డబ్బు వెచ్చించవలసి వస్తుంది. తర్వాత ఈ Urban Banks కొన్ని గుంటూరులో పని చేస్తున్నాయి. ఈ Urban Banks కు Central Banks నుండి అప్పు తీసుకు రావలసి వస్తుంది. వారు నూటికి 5½% చొప్పున అప్పు యిస్తున్నారు. ఈ అప్పు యిచ్చేమూలకంగా తిరిగి మళ్ళీ Urban Banks వారు రైతులకు అప్పు యిచ్చేటప్పుడు దానికి కొంత percentage కలుపుకొని అప్పులు యివ్వవలసి వస్తుంది. దగ్గరదగ్గర సుమారు 7½%, 8% చొప్పున ఈ Urban Banks వారు అప్పులు యివ్వవలసి వస్తుంది. కాబట్టి చౌక రేట్లలో Reserve Bank నుంచి direct గా వారికి అప్పులు grant చేసేటట్టుగా రైతులకు 6% కన్న ఎక్కువగా యివ్వకుండా చేయవలసి వస్తుందని కోరుతూ యింతటితో నేను విరమిస్తున్నాను.

4.00 p.m.

SRI G. RAMI REDDI :—మాననీయ ఉపాధ్యక్షా! ఈ సహకార Demand ను పూర్తిగా బలపరుస్తూ సహకారశాఖామాత్యులవారికి మీ ద్వారా కొన్ని సూచనలు చేయుదలచుకున్నాను. అసలు సహకారం అంటే మంత్రిగారు సెలవిచ్చినట్లు, వారు చెప్పేటటువంటి విషయాలను పట్టిచూస్తే కేవలం నానారూపాలతో, సర్వప్రజానీకానికీ, సర్వరంగాలలో ఉపయోగకరమైన పరిస్థితులలో తీసుకురావాలని ఉద్దేశ్యం ఉన్నట్లుగా తోస్తోంది. అది ఎంతవరకూ సఫలమైనది అనిమాత్రం మనం ఆలోచించవలసి యున్నది. సాధారణంగా పల్లెటూళ్ళలో సహకార సంస్థల అధ్యక్షులు కార్యదర్శులు మున్నగువారు అమాయకప్రజలు వారేదో ఉత్సాహంతో వస్తారు. వారికి ఆ చట్టాలన్నీ ఎక్కువగా తెలియవు కాబట్టి, ఈ సహకారసంస్థల ఉద్యోగులు వారికి సహకారంచేయుటకు బదులు, వారికి సరిపోకపోయినట్లైతే ఏవో తప్పులు వెతికి వాళ్లను దాదాపు అనేకమందిని జైలుకు పంపించడంకూడా తటస్థిస్తున్నందువల్ల చాలామంది ఆ సంస్థలలోకి రావడానికి జంకుతున్నారు. కాబట్టి ఏదైనా తప్పులుంటే వాటిని పరిదిద్దేమార్గమే చూడాలిగాని తప్పులను ఎక్కువగాచేసి జైళ్ళకుపంపించే పద్ధతిని

1st August 1955] [Sri G. Rami Reddi

మాత్రం సహకార ఉద్యోగస్థులు మానుకుంటే మంచిదని అందువల్ల సహకార ఉద్యమానికి ఒక విధమైన పునాదులు ఏర్పడతాయని నా మనవి. అందుకొరకై మంత్రిగారు కొంత శ్రద్ధవహించవలెనని కోరుతున్నాను. ఇంక ముఖ్యంగా ఈభూమి తనఖా బ్యాంకుల విషయంలో కొంత చెప్పదలచుకున్నాను. నా అనుభవాన్నిబట్టి, నేను భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుడుగా దాదాపు 7, 8 సంవత్సరాలనుంచి ఉన్నాను. కాని ఒకప్పుడు మా గౌరవనీయులైన చంద్రమౌళిగారు సహకారామాత్యులుగా యున్నప్పుడు ఒకవిషయం ఆదోనీలో చెప్పుకున్నాం. కొంతవరకూ సహకారం చేశారు. కాని ఈ అప్పులిచ్చే విషయంలో తరీభూములపైన ఎక్కువిస్తున్నారు. రేటెక్కువ చేస్తున్నారు. అందులో 50% ఇస్తున్నారు. కాని రేగడ భూములపైన, కుష్కీభూములపైన ఇచ్చేటటువంటి అప్పుకిమాత్రం కొన్ని నిబంధనలు పెట్టారు. మేము చెప్పుకున్నందువల్ల నిబంధనలు తొలగించి అప్పులిస్తున్నారు. కాని ఇప్పుడు వాటికి వేసేటటువంటి విలువ తక్కువపైగా తరీభూములకు 50% ఇస్తూంటే ఈ భూములకు 30% మాత్రమే ఇస్తున్నారు. విలువతక్కువవేసి అప్పు ఇచ్చినట్లయితే ఈ కాలంలో రైతులు ఋణభారం ఏ విధంగా తీర్చుకోవలెనో అర్థం కాకుండా ఉంది. వెల తక్కువ వేస్తున్నారు కాబట్టి తరీభూములకు ఇచ్చినట్లే 50% ఇవ్వవలసిందని మనవి చేస్తున్నాను. ఇక రెండు విషయాలు ముఖ్యమైనటువంటివి చెప్పదలచుకున్నాను. వంశపారం పర్యంగా అనుభవంలో యున్న విషయాలను గురించి చర్చించేటప్పుడు దాదాపు 60 సంవత్సరములు వెనుకకుపోయి సమాచార మడుగుతున్నారు. ఓబయ్యనుంచి పుల్లయ్యకు ఎట్లా వచ్చింది అని అడుగుతారు. అది చెబుతారు. తరువాత పుల్లయ్యనుంచి మల్లయ్యకు ఎట్లావచ్చింది అని అడుగుతారు. అది చెప్పిన తరువాత మళ్ళీ మల్లయ్యనుంచి ఓబయ్యకు ఎట్లావచ్చింది అని అడుగతారు. మీ నాయ నెవరు, మీ నాయన నెవరు అన్నట్లు 80 ఏళ్ళవరకూ పోతోంది ఈ enquiry. అందువల్ల ప్రజలకు సాధ్యంకాకపోయేది. మీ అప్పులూవద్దు. మీ ధర్మం వద్దు. మమ్మల్ని విడిచిపెడితే చాలని మా documents మాకు తిరిగి ఇచ్చివేయమని అడుగుతున్నారు. సాధారణంగా 18 ఏండ్లవరకూ అనుభవంలోయుంటేనే హక్కు వచ్చినప్పుడు ఈ రైతులకు 60 ఏళ్లవరకూ వెనుకపోయి ఆ హక్కు భుక్తాలన్ని అడగడం ఎదుంకో నాకర్థం కాకుండా ఉంది. కాబట్టి ఈ అసాధారణమైన, ఆచరణ సాధ్యం కాని ఈ పంధాను విరమించి దీన్ని 12 ఏండ్లు చేస్తే మంచిదని నేను మనవి చేసుకుంటు యున్నాను. తరువాత భూములకు కిమ్మత్తువేసే విషయంలో 1939 సంవత్సరంలో ఎప్పుడో గింజల వెల 30 రూపాయలు ఉంటే వాటినిబట్టి ఈ నాడు కూడా అంచనాలు వేస్తున్నారు. అదేవారికి మనవి చేసికుంటే కొట్లాడగా ఏమి

చేసినారంటే ఆ ధరను 25% మాత్రం జాస్తీచేశారు. దానివల్ల ఫలితం ఏమీ లేదు. నేను ఒక సూచన ఆ నాడు చేశాను. ఈనాడూ చేస్తున్నాను. 1939 లో యుండే ధరకూ ఇప్పుడుండే ధరలకూ average గా వేసుకుంటే ఒకవిధంగా సరిపోతుంది. ఆ పంథాపై రైతులకు ఋణమిచ్చినట్లయితే వారికి మేలుగా ఉంటుంది. ఈ విషయాలన్నికూడా ఎంత సత్వరంగా ఆచరణలో పెడితే అంత సత్వరంగా మీ రనుకున్నటువంటి సహకారం agriculturist కు అందుబాటులో యుంటుంది. లేకపోయినట్లయితే ఏ విధమైన లాభంలేదని నేను మనవిచేసుకుంటున్నాను.

*SRI S. NARAYANAPPA :—ఉపాధ్యక్షా! గౌరవనీయులు శ్రీయుత సంజీవయ్యగారు ఈ సహకార శాఖకు సంబంధించిన డిమాండు ప్రతిపాదిస్తూ చెప్పిన మాటలతో నేను ఏకీభవిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఇప్పుడు లోకంలో వాడుక ఏమున్నదంటే "Co-operative movement అంటే కొంపలు ముంచేదనీ, సహకార సంఘాలంటే సంహార సంఘాలనీ" అమాయక ప్రజలు చెప్పుకుంటూ యుంటారు. నిజంగా మంత్రి గారు సెలవిచ్చినట్లు యావద్భారతదేశంలో రైతులకే కాక, మత్స్య పరిశ్రమ మొదలు మహేంద్ర సంఘాల వరకూ, గృహ నిర్మాణ సంఘాలు మొదలుకొని కుటీర పరిశ్రమల సంఘాల వరకూ ఈ ఉద్యమాన్ని చాల బలపరచి ప్రజలకు జీవనోపాధిని కల్పించే ఉద్దేశ్యంతోనే సహకార పద్ధతుల ద్వారా అమలు పరచుటకు ప్రభుత్వం సర్వవిధాలా ప్రయత్నంచేస్తోంది. ఈ సహకార సంఘాలలో Co-operative Central Bank ల నుంచి అప్పులు తీసుకునే ప్రాథమిక సంఘాలున్నాయి. వీటిలో director లు కొన్నిటిలో అప్పు పత్రాలు వ్రాయించడం అమాయక ప్రజలను మెంబర్లుగా తీసుకొని, అప్పు పత్రాలలో సంతకాలు పెట్టించి అప్పులు తామే తీసుకోవడం మెంబర్లకు తెలియకుండా డైరెక్టర్లు కాని లేక అక్కడ పెత్తనం వహించినటువంటి మనుష్యులో డబ్బుతీసుకుని, తరువాత ఆ బాకీలు వసూలు వచ్చినపుడు ఆ అమాయక ప్రజలయొక్క ఇళ్ళుగాని, భూములుగాని జప్తి చేయడం, వేలం వేయించడం ఇటువంటివి జరుగుతు వుంటాయి అక్కడక్కడ. యిట్టి సంగతులు ప్రభుత్వ దృష్టికికూడా వచ్చియుండును. ఇటువంటి తగాదాలు లేకుండా, ఇటువంటి మోసాలు జరిగేదానికి సావకాశం లేకుండా ఈ చట్టాన్ని సవరించే ప్రయత్నంచేస్తే బాగా ఉపయోగంగా యుంటుంది. తరువాత ఈ సహకార సంఘాలలో ఒక్కసారి ప్రవేశిస్తే ఆ సంఘంనుంచి ఆ పెత్తందార్లని కాని డైరెక్టర్లను కాని తప్పించడానికి సాధ్యమేకాదు. సాధ్యం కావాలనుకుంటే

[Sri S. Narayanappa] [1st August 1955

ప్రభుత్వం వఱకూ, ప్రధాన మంత్రివఱకూ రాష్ట్ర పెద్ద అధికారి మొదలుకొని, గ్రామంలోయున్న ప్రాథమిక member వఱకూ బ్రహ్మాండమైనటువంటి ప్రయత్నాలు కృషిచేస్తే తప్ప, ఆ పెత్తందారుని తప్పించేదానికి వీలుకాదు. ఇదంతా ప్రభుత్వానికి తెలుసును. సహకార సంఘాలలో గ్రామ సంఘాలు మొదలుకొని, జిల్లా Central Bankలు, రాష్ట్రసంఘాలవరకూ ఈ విధమైన చిక్కులతో కూడుకొని, ఈ సంఘాల ద్వారా లభించే సహకార, సహాయంకంటే అపకారమే ఎక్కువగా జరుగుతోంది. ఈ ఆపత్తుయొక్క ప్రతి ధ్వని ప్రజల హృదయాలలో వ్యాపించిపోయినది. కాబట్టి వీటిని అరికట్టడానికి ప్రభుత్వం వెంటనే చర్య తీసికొనవలయును. మిత్రులు వెంకటసుబ్బయ్యగారు చెప్పినట్లు, ఈ చట్టంలోని ప్రధానలోపాలను సంస్కరించి, ప్రభుత్వం ఉద్దేశించి నటువంటి, పవిత్రమైన, ధర్మమైన ఆర్థిక సహాయం ప్రజలకు లభ్యమై శక్తులు ప్రజ్వరిల్లి సామాన్యమానవుని జీవనోపాధి కల్గేదానికి ఎన్నో విధాల సహకరిస్తుందని నేనాశిస్తూయున్నాను. ఈ co-operative society లలో తగాదాలూ, భేదాభిప్రాయాలు వచ్చినప్పుడు అక్కడ మెంబర్లను తొలగించుటకు డైరెక్టర్లకే సంపూర్ణ అధికారం ఉంది. మెంబర్లను చేర్చుకునే అధికారంకూడా వాళ్ళచేతులలోనే యున్నది. అటువంటి సంపూర్ణమైన అధికారం, ఒక dictatorial power వాళ్ళ చేతులలో యుంచి ఈ సహకార సంఘాలను అభివృద్ధిచేయమంటే అవి ఏవిధంగా అభివృద్ధికి వస్తాయి? అందువల్ల అక్కడ ప్రజానీకానికి చేకూరవలసిన సంపూర్ణమైన సహాయం చేకూరకుండా పోతోంది. ఇటువంటి అధికారం వాళ్ళకు లేకుండా general body కైనా అప్పీలు చేసుకొనే ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగంగా ఉంటుంది. ఎవరినైనా member గా చేర్చుకోడానికి అక్కడున్నటువంటి Board of Directors నిరాకరిస్తే general body కైనా appeal చేసుకునేటటువంటి సదుపాయం కలుగజేస్తే ఆ member general body యొక్క మన్ననపొంది, ఆ సహకార సంఘంలో చేరి తనయొక్క అమూల్యమైన సేవ ఆ సంఘానికి అందిచ్చి, ఆ society ద్వారా పొందవలసిన లాభాలు పొందటానికి వీలుపడుతుంది. ఇటువంటి మహోత్కృష్టమైన ఆశయంతో నిర్మించిన సహకార సంస్థలు ప్రజోపయోగమునకు అనుకూలించు సంస్కరణలు ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టి అమలు పరుస్తుందని ఆశిస్తూ శ్రీ మంత్రి వర్యులు తెచ్చిన Demand ను బలపరుస్తూ విరమిస్తున్నాను.

SRI P. RAMACHARLU:—ఉపాధ్యక్షా, సహకార సంఘముల సంఖ్య నానాటికి పెరుగుచున్నది. లావాదేవీలు హెచ్చిపోతున్నవి. కాని ప్రజలలో సహకార

Sri P. Ramacharlu] [1st August 1955

తత్వము పెరుగుచున్నట్లు కానరాదు. ప్రభుత్వము అనేక విధములగు సహకార సంఘములను స్థాపించి అన్ని పనులనూ చేయబూనుటవలన ఏ పనియును సక్రమముగా జరుగుటకు అవకాశము కలుగకున్నది. సహకారసంఘములవలన వడ్డీ రేటు తగ్గినది వాస్తవమే గాని మంత్రిగారు సెలవిచ్చినట్లు సంఘములు సెంట్రలు బ్యాంకులు భూమితనఖా బ్యాంకులు కలసి కూడ జనుల ఋణావసరములలో నూటికి ఆరు పాళ్లు మాత్రమే ఋణములనియ్యకలుగుచున్నవి. ఇది చాలఅల్పమని వేరుగా చెప్పపనిలేదు. రాయలసీమకు స్వల్పకాలపు వాయిదాతో అనగా ఏడాదిలో తీర్చు పద్ధతిలో ఇచ్చు ఋణములు అనర్థదాయకములుగా నున్నవని మనవి చేసుకొనుచున్నాను. ఏ మూడు వందలో, ఐదు వందలో అప్పుదీసికొన్న రైతు దానిని ఒక్క ఏడాదిలో దీర్చునంత ఆదాయము వానికి భూమివలన రాదు. అందులోను ఐదు ఏండ్లకు ఏ ఒక్క రెండు సంవత్సరములలో వానికి పంటపండును. పండని ఏటవాడు ఋణముదీర్చజాలడు. కావున జప్తులు తప్పించుకొనుటకు వాడు మరల సాహుకారుల వద్ద ఋణము చేయక తప్పదు.

సహకారమనగా తియ్యమామిడిచెట్టు. కాని ఈ తీపి అట్టి సందర్భములలో రైతునకు పులుపుగూడ గాక చేదుగా పరిణమించుచున్నది. ఏ యేడాది కాయేడాది పూర్తిగా అసలు వడ్డీని సెంట్రలు బ్యాంకులు వసూలుచేయక తప్పదు. రిజర్వుబ్యాంకు వారు ఈ ఋణము వసూలాతీని బట్టి సెంట్రల్ బ్యాంకులను ఎ. బి. సి. క్లాసులుగా గణించుచున్నారు. ఎ. బి. క్లాసు బ్యాంకులకే రిజర్వు బ్యాంకువారు ఋణముల నిచ్చెదరు. కాబట్టి ఆ ఋణములను పోగొట్టుకోలేక సెంట్రలు బ్యాంకీలు ఎ. బి. క్లాసులను నిలుపుకోవలసి యున్నది, అందుకు వారు సొసైటీలలోని మెంబర్లనుండి వారు దీసికొన్న ఋణమును నిర్బంధముగా వసూలు చేయక తప్పదు. విద్యార్థులకు పరీక్షలవలె ఈ ఎ. బి. సి. తరగతుల నిరూపణ ప్రజలకు అనర్థదాయకముగా నున్నదని విన్నవించుకొనుచున్నాను. ఏ విధముగానైనా పై క్లాసులు నిలువబెట్టుకొనుటకు సెంట్రలు బ్యాంకులు ప్రయత్నించుటలో కొంత అక్రమమునకుగూడా పాలుబడవలసి వచ్చుచున్నది. ఇది అవినీతికి మార్గమగును. కావున ఈ తరగతి పరిగణను మానివేసి చక్కగా పనిచేయు సెంట్రలుబ్యాంకులకు సొసైటీల అక్కరలనుబట్టి రిజర్వుబ్యాంకు ఋణములనిచ్చునట్లు యీ ప్రభుత్వము ప్రయత్నించవలసినదిగా కోరుచున్నాను.

దీర్ఘకాలపు అప్పులకు ల్యాండు మార్టిగేజ్ బ్యాంకులన్నమాట వాస్తవమే గాని వానిలో ఋణముతెచ్చుకొనుట చాలప్రయాసగానున్నది. దరఖాస్తులోని కండిషనులను తృప్తిపరచుటకుచేయు విచారణ కనీసము ఏడాది రెండేండ్లు పట్టుచున్నది. ఈపద్ధతిని

Voting of Demands for Grants (Contd.)

Demand XX—Co-operation

[Sri P. Ramacharlu] [1st August 1955

అందులోని తీవ్రతను కొంత సవరించి కొంత సడలించి త్వరలో ధరఖాస్తుదారులకు ఋణములిచ్చు ఏర్పాట్లు చేయవలెనని కోరుచున్నాను.

ఒక గౌరవనీయ సభ్యుడు మాట్లాడుచు కొన్ని సహకార సంఘములలో డైరెక్టరులు దరఖాస్తు పెట్టిన వారినందరినీ మెంబర్లుగా చేర్చుకో నిరాకరించుచున్నారనియు తమకిష్టమైనవారినే చేర్చుకొనుచున్నారనియు అట్టి రూలును సవరించవలెననియు చెప్పిరి. కాని ఇవి పరిమితిలేని పూచీ సంఘములు. పంచాయతీలలో మ్యునిసిపాలిటీలలో వలె వయసువచ్చినవారో, షేరు కట్టినవారో అందరు సభ్యులై మెజారిటీలో ఋణములు మంజూరుచేయుట జరుగునేని అట్టి సంఘములు త్వరలో పాడగును. అన్ లిమిటెడ్ సంఘములలో కొంత ఆస్తిగలవారు చేరుటకు నిరాకరింతురు. కావున ఈ సంఘములు కొంతకాలమునకే పనిచేయక నిలిచిపోవు ప్రమాద మేర్పడగలదు. ఒక గ్రామములో కక్షలవలన ఇంకొక పార్టీవారిని సంఘములో చేర్చుకొనక పోయినయెడల ఆ గ్రామములో ఇంకొక సంఘమును ఎదురి కక్ష్యలవారు ఏర్పాటుచేసుకొనుటకు వీలుగా చట్టమును సవరింపదగును గానీ నిర్బంధముగా కోరినవారినందరినీ సంఘములో మెంబర్లుగా చేర్చుకొన్నయెడల ఆ సంఘము సక్రమముగా పనిచేయక కక్షలకు గురియై దివాలాతీయక తప్పదని నా భయము

ఈ సహకారోద్యమము ఉద్యోగేతరులచే నడుపబడుచున్నదను మాటయేగాని వాస్తవమునకు ఇందులో ఉద్యోగుల ప్రాధాన్యయే హెచ్చుగా నున్నది. సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు డైరెక్టరులు అప్పులిచ్చుటకు స్వతంత్రులేగాని బాకీ ఇయ్యనివారి నుండి వసూలుచేయు నధికారము వారికి కొంతయును లేదు. సంఘములు ఆర్బిట్రేషన్ దావాలువేసి రిజిస్ట్రారుగారి డిక్రీలను నిరీక్షింపవలసినదే కావున ఈ ఉద్యోగేతర సెంట్రలు బ్యాంకు అధ్యక్షులు ఊరక చూపునకును లేని నిష్టూరముమీద వేసికొనుటకే గాని ఏ మాత్రము అధికారమును వారికిలేదు. మహానందిలో నంది విగ్రహమునోట నీరు ప్రవహించినట్లు సహకార ప్రవాహము ఉద్యోగేతరులముఖముగా నడచుచున్నది. వాస్తవముగా అధికారమంతయు ఉద్యోగులచేత నేయున్నది. ఇట్టి పరిస్థితియున్నందు వలననే ప్రజలలో సహకారతత్త్వము చక్కగా నాటుకోలేదని మనవిచేయుచున్నాను. మంత్రిగారు చట్టమును సవరణచేయ సంకల్పించినప్పుడు ఈ విషయమునుగూడ మనసులో ఉంచుకో గోరుచున్నాను.

SRI P. SURYANARAYANA:—ఉపాధ్యక్షా! శ్రీకాకుళంజిల్లా head-quarters గా ఉన్నది. కాని అక్కడ ఆఫీసర్లకు గుమాస్తాలకు ఇళ్లుచాలవు,

Sri P. Suryanarayana] [1st August 1955

ప్రభుత్వంవారు చాలావరకు వారికి ఇళ్లు కట్టవలసియుంటుంది. అది headquarters గా చేశాము గనుక ఇళ్లుకట్టవలసిందని చెప్పారు. దానికోసం Building Society ఒకటి పెట్టుకొన్నాము. ఆ Building Society పేరుకుమాత్రమే ఉంటున్నది. ఇప్పటివరకు 4, 5 ఇళ్ళకుమాత్రమే అప్పులు ఇచ్చింది. ఇంకా 150, 160 ఇళ్ళవరకు కట్టవలసియున్నది. వాటికి అప్పులు ఇవ్వడంలేదు. ఇది ప్రభుత్వమువారు గమనించి అత్యవసరమైన ఈ ఇళ్ళకుగాను అప్పులు ఇచ్చేటట్లు ఏర్పాటుచేయవలెనని కోరుతున్నాను. రెండవది Land Mortgage Bank ఒకటి ఉన్నది. ఇంతకుముందు మన సోదరులు చెప్పినట్లు, ఆ Bank లో మనము పెట్టడమేగాని, పుచ్చుకోవడం జరుగకుండా ఉన్నది. సుమారు 5, 6 సంవత్సరాలు కాచుకోవలసివస్తున్నది. ఉదాహరణకు, నేను ఆ President వద్దకువెళ్ళి చెప్పితే, ఆయన "అయ్యా మీరు తొందరపడితే కాదు, గవర్నమెంటుకు పోవడము, రావడము ఈవిధంగా కొంతకాలము పట్టుతుందని" చెప్పారు. అదిపెట్టి, రెండు సంవత్సరాలైంది, నేటివరకు అప్పులు ఇవ్వలేదు. ఈ co-operative societies అతి ముఖ్యమైన పనిన్నీ, అవి పేదవాళ్లకు అప్పులు పుట్టేందుకు నియమింపబడినవనిన్నీ ప్రభుత్వము వారే చెప్పుతున్నారు గనక వారు చెప్పిన ప్రకారమే అప్పులు త్వరగా ఇచ్చేటట్లు చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మూడవది తమ land మీద building కట్టుకొనేదానికని ఒక society ఉన్నది. ఆ society 2, 3 జాగాలకే డబ్బు ఇచ్చి ఇళ్లు కట్టించినది. మిగతా జాగాలకు నేటివరకు మంజూరు కాలేదు. ఆ సొసైటీ వెనుకబడి ఉన్నదని చెప్పవలసి యున్నది. అందుచేత ప్రభుత్వము వెంటనే తగుశ్రద్ధ తీసుకొని ఆ సొసైటీని కొంతవరకు అభివృద్ధి పరచినట్లయితే, శ్రీకాకుళంలో చాలా ఇళ్లు ఏర్పడుతాయి. పట్టణముకూడ అభివృద్ధి అవుతుంది. కనుక దీనినికూడ కొంత లేవాసుత్తవలెనని ప్రభుత్వమును కోరుచూ సెలవుతీసుకొంటున్నాను.

Srimathi B. RUKMANI DEVI :—ఉపాధ్యక్షా, ఈ సహకార సంఘాలు ఏ ఉద్దేశ్యాలతో స్థాపింపబడినవో ఆఉద్దేశ్యాలకు, విధానాలకు వ్యతిరేకంగా నడపబడుతూ వున్నాయి. వాటిలో సహకారము కాక స్వార్థము నిండుకొని వున్నది. ఈ సంఘాలు ధనవంతుల చేతులలో ఉండినందువలన, ప్రభుత్వము ఈ సంస్థలకు చేయు సహాయములో 95% ఆర్థిక సహాయము అవసరమయ్యేవారికి కాక, ధనికులకే లభ్యమవుతున్నది. Wholesale Co-operative Societies, Land and Sales Co-operative Societies, Marketing Societies, ఇవన్నీకూడ

ధనవంతుల చేతులలో ఉండిపోతూ, సామాన్య ప్రజానీకానికి అందుబాటులో లేనందువలన ఇవి అభివృద్ధికి రాక మూసివేయబడవలసిన స్థితిలో వున్నవి. అందువల్ల, ఈ సంస్థలకు ప్రభుత్వం సహాయం చేయు డబ్బులో 90% రైతులకు, కూలీలకు వృత్తి పరిశ్రమదారులైన కమ్మరి, కుమ్మరి వడ్రంగి, చేనేత, చర్మకారకుల యొక్క అభివృద్ధికిగాను వినియోగించి, దానికి తగిన పథకాలను ఏర్పరచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Land and Sales Co-operative Societies లో వాస్తవికంగా ఉత్పత్తిదారులకు డబ్బు లభ్యంకాకున్నందువలన, ఇవి అభివృద్ధికి రాక, యిచ్చిన డబ్బును రాబట్టుకొనుటకూడ చాలా కష్టసాధ్యముగా ఉన్నది. Building Co-operative Societies పట్టణాలకే పరిమితిఅయి, యిల్లులేని బీదవారికి వినియోగింపబడక, ధనికులకు, వ్యాపారస్థులకు వినియోగింపబడుతున్నవి. తగినంత గృహవసతి ఉండికూడ ఈ సంస్థనుంచి సహాయం తీసుకొని గృహనిర్మాణము గావించుకొని ఆ గృహములను అద్దెలకు ఇచ్చుచూ ఉన్నందువలన, ఈసంస్థలు వ్యాపార సంస్థలుగా మారిపోయినవి. పట్టణాలలో గాక గ్రామాలలో ఈ సంస్థలను స్థాపించి, తగినంత గృహవసతి లేక చీకటి గదులలో నివసించు పేదప్రజలకు హరిజనులకు గృహనిర్మాణమును గావించిన యీ సంస్థలు ఎంతయో అభివృద్ధిగావించి ఉండెడివి. మహాత్మాగాంధీ కనిన కలలు ఫలవంతము అయ్యేడివి. గ్రామస్థులు ప్రభుత్వముచేయు సహాయాన్ని గుర్తించెడివారు. అందువల్ల ప్రతిగ్రామములోను ఈ సంస్థలను స్థాపించి గృహవసతిలేక బాధపడుతున్న బీదలకు గృహనిర్మాణకొరతను తీర్చవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

గ్రామాలలో పరపతి సంఘాలు భాగ్యవంతుల చేతులలో వున్నవి. అందువల్ల పేదరైతులు, వృత్తి పరిశ్రమదారులు అయిన కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, చేనేత, చర్మకారకులు వీరందరుకూడా యీ సంఘాలవల్ల సహాయము లభించక పోవడముచేత, వారి అవసరాల నిమిత్తం వడ్డీ వ్యాపారస్థులద్వారా ఋణములు చేస్తూ ఆ ఋణములను వడ్డీతోసహా తీర్చటానికి వారు సంపాదించిన సంపాదన అంతయూ ధారాదత్తము చేయవలసి వచ్చుచున్నందువల్ల, వారు ఆర్థికంగా కృంగిపోయి, వారియొక్క జీవితములను కడుదుర్భరముగా గడుపుకొనుచున్నారు. అందువల్ల వృత్తిపరిశ్రమలు పడిపోవుచున్నవి. దానిమూలముగా గ్రామాలలో నిరుద్యోగ సమస్య ప్రబలియున్నది. అందువల్ల గ్రామాలలో యీ పారిశ్రామికుల అభివృద్ధికొరకై జాతీయ ప్రణాళికల క్రింద ప్రతిగ్రామములోనూ multipurpose Co-Operative societies స్థాపించి వాటిద్వారా పారిశ్రామికులకు ఆర్థికసహాయము గావించి,

Srimathi B. Rukmani Devi] [1st August 1955

వారి పరిశ్రమలను అభివృద్ధిపరచి యీ సంఘాల ప్రధానోద్దేశ్యములను సార్థకము గావించగలరని ఆశిస్తూ, ప్రభుత్వము యీ విషయామై తగు శ్రద్ధవహించి వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ నాకు ఈ అవకాశ మిచ్చినందులకు అధ్యక్షుల వారికి నా అభివందనములను తెలియజేస్తూ విరమిస్తున్నాను.

SRI PRAGADA KOTAIAH :—ఉపాధ్యక్షా! ఈ సహకార సంఘాలు, లేనివారికి సహాయపడడము లేదని అంటున్నారు. అసలు వున్నవారికి సహాయపడడానికే ఈ పరపతిసంఘాలు యితర సంఘాలు, యితర సహకారసంఘాలు వుంటువున్నవి. లేనివారికి ఈ సహకార సంఘాలద్వారా సహాయము చేయటానికి ఈ నాడు వున్నచట్టముకాని, ఈ నాడు వున్న విధానము కాని, ఉపకరించటానికి వీలే లేదు. ఎందుకంటే యిప్పుడు పరపతి కావాలన్నప్పుడు వారికివున్న ఆస్తి విలువను ఆధారము చేసుకుని ఈ పరపతి యిస్తున్నారు. అందువల్ల ఆస్తిలేనివారు ఆ సంఘాలలో చేరినాకూడా ప్రయోజనము కనబడడము లేదు. వారికి అప్పుగూడా పుట్టదు. పోతే ముఖ్యంగా ప్రభుత్వము చాలా కాలంగా ఒక విషయాన్ని నానబెట్టుతున్నది. గ్రామాలలో ప్రారంభములో యీ పరపతి సంఘాలు అన్నికూడా unlimited liability పద్ధతిమీద ఏర్పడ్డాయి. అంటే సాధారణముగా ఆ సంఘము తీసుకున్న యావత్తు అప్పుకునూ ఆ సంఘములోవున్న అందరు సభ్యులుకూడా ఉమ్మడిబాధ్యత వహించాలి. ఇందులో తెలివిగలవారు నలుగురు చేరి, బినామీ లోన్సును ఏర్పాటుచేసి, యీ మొత్తము నలుగురు అయిదుగురు కైంకర్యము చేసినా, ఆ అప్పు అంతా సంఘములో చేరినవారందరి దగ్గరనుంచి రాబట్టడానికి ప్రయత్నం చేస్తారు. అందువల్ల తెలియని అమాయకులకుగాను ఏర్పాటుచేసే సంఘాలు unlimited liability basis మీద కాకుండా limited liability basis మీద ఏర్పాటు చేయాలని చాలా కాలంగా యీ సహకారవాదులు అందరూ చెబుతూ వచ్చారు. బహుశ విజయరాఘవాచారి కమిటీవారుకూడ దాన్నే సిఫార్సు చేశారు. కాని ఈ విషయములో ప్రభుత్వము అప్పటినుంచి యిప్పటివరకూ కదలలేదు. అందువల్ల ఈవిషయాన్ని గురించి ఒక నిర్దిష్టమైన విధానం యేమిటో మనము తేల్చుకోవాల్సి వుంది. ఈ unlimited liability కి తోడుగా పరపతి సంఘాలు యింకా వ్యాప్తము చేయాలి అనడమువల్ల చాలా చిక్కులు ఏర్పడడమే తప్ప మరేమి లేదు.

పోతే యీ సహకారసంఘాలద్వారా ఋణాలు యివ్వడమే కాకుండా ప్రభుత్వము స్వంతముగా ఋణాలు యిస్తున్నది. ఇప్పుడు ప్రభుత్వము తక్కావీ ఋణములు Agriculture Improvement Loans యిస్తున్నది. ఇవికాకుండా

యింకా యితరబుణములు వుంటున్నవి. ఒకవైపున long term loans కావాలన్నప్పుడు, Central Land Mortgage Bank వద్దకు పొమ్మని ప్రభుత్వమువారు అంటున్నారు, తరువాత Reserve Bank వారినికూడా ఒప్పించి యీ short term loans, medium term loans, యీ సహకారసంఘాలద్వారా యిస్తున్నారు. దేశములో పరపతి సంఘాలు విస్తృతంచేయాలన్నప్పుడు, ప్రభుత్వము తమ ఉద్యోగులద్వారా యీ అప్పులు అన్నింటినీ యిప్పించేదానికంటే యీ సహకార సంఘాలను ఉపయోగించుకోటానికి ప్రభుత్వము ఎందుకు పూనుకోలేదో, నాకు బోధపడడములేదు. అలాంటి అవకాశము వున్నదేమో ప్రభుత్వము తప్పనిసరిగా పరిశీలించాలి.

పోతే యీనాడు రైతులు అన్నిటిలోనూ వెనుకబడివున్నారని చెప్పటానికి వీలులేదు. రైతులు అంటే వందలకొలది ఎకరాలభూమి వున్నవారి విషయము నేను చెప్పడము లేదు. కాని రాయలసీమ రైతులుమాత్రమే చాలా పేదవారు. సర్కారు జిల్లాలవారు ప్రతిఒక్కరికిని ఫరవాలేదు, వారికికొంత గిట్టుబాటు అవుతున్నదని వారు అనగలుగుతున్నారంటే నాకుమాత్రము అర్థము కావడములేదు. ఎందుకంటే యిప్పుడు Co-operative Central Banks వున్నవి. రాయలసీమలోవున్న Co-operative Central Banks కు, వారు తక్కువరేటు వడ్డీకి అప్పులు యివ్వటానికి ప్రభుత్వమువారు మామూలుగా subsidy యిస్తున్నారు. సర్కారు జిల్లాలలో Co-operative Central Banks కు మాత్రము అలాంటి సహాయము యేదీ లేదు. అందువల్ల రాయలసీమ రైతులకుమాదిరి సర్కారులో వున్న రైతులకు . . .

SRI P. RAMACHARLU :—ఇప్పుడు వడ్డీవిషయములో ఎలాంటి remission యివ్వడములేదు. అది అంతా cancel అయిపోయింది.

Mr. DEPUTY SPEAKER :—ఇంతవరకు యిచ్చారని కోటయ్యగారు చెబుతున్నారు.

SRI PRAGADA KOTAIAH :—ఈరోజున సభ్యులకు అందజేసిన యీ బడ్జెటు డిమాండునుచూస్తే "Grants in Aid" అనే "హెడ్డింగులో Subsidy to Co-operative Central Banks in Rayalaseema" అని స్పష్టముగా వ్రాసియున్నది. సోదరసభ్యుడు రామాచార్యులుగారు బడ్జెటును ఒకసారి refer చేస్తే, 82 వ పేజీలో అది స్పష్టముగా కనబడుతుంది. కాబట్టి

Sri Pragada Kotaiah] [1st August 1955

అది వున్నదో లేదో ప్రభుత్వమువారే చెప్పాలి. కాని అటువంటి తేడాలు మాత్రం కలిగించడము అట్లే, మంచిదికాదు.

పోతే సహకార ఉద్యమములో సభ్యులను ఎందుకు చేర్చుకో కూడదు అని విశ్వేశ్వరరావుగారు చెప్పారు. Field Labour Co-operative Societiesలో అవసరముగా సభ్యులు చేరతామని అంటే, చేర్చుకోలేదని అన్నారు. అది చాలా పొరబాటు అభిప్రాయము అని అంటున్నాను. ఎందుకంటే, నూరు మంది సభ్యులతో సొసైటీని ఏర్పాటు చేసుకొని, దానికింద రెండువందల ఎకరాలు తీసుకొని, యీ పొలము అంతా సభ్యులు సేద్యము చేస్తే, దానిమీద వచ్చే వరుమానము ఆ నూరు మందికి చాలడములేదు అని అంటున్నప్పుడు మేము కూడా చేరతాము, చేర్చుకోండి అని అంటే, అంతకు పూర్వము ఆ సంఘములో చేరిన వారందరి విషయము యేమికావాలి, అనేది యోచించాలి. కాబట్టి చాలా మందిని యీ సహకార సంఘాలలో చేర్చుకోవాలంటే, దీనికి అవసరమైతే చట్టాన్ని మార్చాలని అంటున్నారు. కాని అలాంటి మార్పుకోసం చట్టము మార్చటానికి ప్రభుత్వానికి మామూలుగా constitutional గా ఎంతవరకు right ఉన్నదో నాకు తెలియదు కాని, ఇరు పక్షాల తరఫున చెప్పుకోవచ్చు. పేదవాళ్లు ఒక సంఘమును ఏర్పాటు చేసుకొని, చాలా కట్టు దిట్టముగా నడిపించుకుంటూంటే, ఆ గ్రామములో వున్న ధనవంతులు అందరూ కూడా Central Bank ద్వారా అధికార్ల ద్వారా ఒత్తిడిచేసి ఆ సంఘాలలో చేరటానికి ప్రయత్నముచేసి, సంఘములో నాయకత్వం వహించాలనే దురుద్దేశ్యముతో వాటిని విచ్ఛిన్నము చేయటానికి ప్రయత్నాలు చేస్తారు. అలాంటి సందర్భాలలో డిపార్టుమెంటువారికే అధికారమువుంటే చాలామంది పెద్దవారు నిర్వహించుకుంటున్న సంఘాలు, యీనాడు ధనవంతులచేతులలో వుండేవి, స్వార్థపరుల చేతులలో వుండేవి, భూస్వాముల చేతులలో వుండేవి, అని మాత్రమే అంటున్నాను. అందువల్ల దాని నియమాన్నిగురించి యిక్కడ అటు చెప్పవచ్చును. యిటు చెప్పవచ్చును. కొంతమంది స్వార్థపరులు వుంటే, మంచివారు చేరతాము అంటే, చేర్చుకు నేటటువంటి సందర్భాలు వుంటాయి. కొంతమంది స్వార్థపరులు మంచివారు వుంటే, వారిని బైటకు నెట్టేదానికోసం చర్య తీసుకోమని అధికార్లను వత్తిడి చేస్తారు. అందువల్ల పరిస్థితులను బట్టి, సందర్భాలను బట్టి ఆలోచించ వలసిందే. కాని డిపార్టుమెంటుకు వాటికన్నిటికి ఆయుధము వున్నది. అది యేమిటంటే, సంఘాలలో Board of Management లో వున్నవారు అధికార్లమాట వినకపోతే, supersede చేయటానికి మామూలుగా

ఆయుధము ఒకటి వున్నది. ఇకపోతే, Registrar గారే ఏవైనా సొసైటీలవారి మీద చూపించి supersede చేస్తే వారివద్దకు వెళ్లి మాట చెప్పుకోటానికైన అధికారమువున్నదా అంటే, చట్టములో ఏ విధమైన అధికారములేదు. పోతే గవర్నమెంటు వారికి చెప్పుకోవలసిందేగాని, వేరుమార్గములేదు. గవర్నమెంటువారో, రిజిష్ట్రారు చెప్పిన మాటను నమ్ముతారేగాని, అందులో వుండే విషయముల నిజా నిజములు గుర్తించరు. Non-officials చెప్పేమాటలు వినేదిలేదు, చెప్పింది నమ్మరు. అందువల్ల Registrar కు మామూలుగా సొసైటీలు supersede చేసే అధికారము వుంటున్నప్పుడు దాని నిజా నిజములు గుర్తించుటానికి ఒక Tribunal ను appoint చేయండి. కనీసము Registrar చేసిన ఆర్డరును మామూలుగా నిష్పక్షపాతముగా తీర్పు చెప్పటానికి వీలుగావుంటుంది. Tribunal ను appoint చేసి, అలాంటి అవకాశమును ప్రభుత్వమువారు యీ సహకార సంఘాలకు కలిగించినట్లయితే స్వార్థపరుల చర్యలవల్లయీ సంఘాలు supersede కావటానికి అవకాశము ఉండదు. ప్రభుత్వము యీ Tribunal యొక్క ఆవశ్యకత వున్నదని మాత్రం గుర్తిస్తారని ఆశిస్తున్నాను.

ఇంతా కాకుండా యీసహకార సంఘాలు వ్యాప్తి కాలేదని అంటున్నారు. దేశవ్యాప్తి కావటానికి అవకాశాలు ప్రభుత్వము కలుగ జేయాలి. సంఘాలు సరిగా పని చేయాలంటే క్రమ శిక్షణ పొందిన వ్యక్తులు మనకు చాలా అరుదుగా వున్నందువల్ల, కొంతమంది యువకులకు యీ క్రమశిక్షణ యిప్పించి యీ సంఘాలలో పనిచేసేటట్లు చేయాలి. వ్యక్తులు, మాకు సొసైటీ పెట్టండి అని అడగడమే తప్ప దాన్ని జాగ్రత్తగా నడుపటానికి అవసరమైన శిక్షణ పొందినవారుగాని, లేక అనుభవమును గడించిన వారుగాని, కనబడరు. వెనుక యీ Co-operative Department లో చేర్చుకున్న వారికి కొంతకాలము శిక్షణ వుండేది. ఇప్పుడు అది వున్నదో లేదో నాకు తెలియదు. అటువంటి క్రమ శిక్షణశాఖ ఒకటి యీ సంఘాలను సక్రమంగా నడుపటానికి చాలా అవసరము. ఈ శిక్షణ శాఖను maintain చేయటానికి కావలసిన డబ్బు సహకారసంఘాలలో వున్న Common Good Fund లో నుంచి సంఘాలు ఒకటింటికి నాలుగు, అయిదు రూపాయలో, అంతకు పైగానో వసూలు చేసి, ఒక Mobile Training Institute ను పెట్టి, అందులో యీ సహకార సంఘాలలో పనిచేయువారు అందరు క్రమశిక్షణ పొందాలి అనే నిబంధన ఏర్పాటు చేస్తే, సంఘాలు బాగుగా పనిచేయుటానికి అవకాశము వుంటుంది. ప్రజలుకూడా యిందులో వున్న కష్ట సుఖాలు కూడ గ్రహించగల వారగుదురు. ఈనాడు Credit

Sri Pragada Kotaiah] [1st August 1955

Societies ఏవిధంగా పని చేస్తున్నది, Central Land Mortgage Banks ఏవిధంగా పనిచేస్తున్నది, Fishermen's Societies ఏవిధంగా పనిచేస్తున్నదీ, వాటికి అన్నిటికి ప్రభుత్వము ఏవిధమైన వసతులు కలిగించింది అంటే యీనాడు సాధారణమైన ప్రజలకు అర్థముకాదు.

ఈనాడు Fishermen's Co-operative Societies వున్నవి. అదేవిధంగా Tenants Co-operative Societies వున్నవి. వారికిమాత్రం తలిదండ్రులు వున్నారా ? అని అడుగుతున్నాను. ఎందుకంటే, ఏఒక్క సంఘానికైనా కష్టమువస్తే, యీనాడు వీరికష్టములు చెప్పుకోటానికి అవకాశములేదు. అలాంటివారిని వదిలివేశారు. ఎందుకంటే, ఈనాడు గ్రామాలలో Credit Societies వున్నవి అంటే వారికి federal institution అనేది Co-operative Central Bank వున్నది. అటు తరువాత Weavers Co-operative Societies వున్నవి అంటే, వాటికి State Bank వున్నది. అదేవిధంగా Central Land Mortgage Banks వుంటే, వాటికి అన్నిటికి State Institution వున్నది. ఈనాడు fishermen జనాభా చాలామంది వున్నారు. మామూలుగా మనరాష్ట్రముకు సుమారు 50 మైళ్ళ పొడుగునా వారు ఉంటున్నారు. వారిని ముందుకు తీసుకొని రావాలంటున్నారు. వారికి నూరో, నూటయాభైయో సంఘాలు వున్నవి. ఈ సొసైటీలకుమధ్య ఏదైనా co-ordination వున్నదా ? వారు సామాన్యమైన వ్యక్తులు. వారికి ఏకష్టాలున్నప్పటికి, Deputy Reigstrar గారికి చెప్పుకునే అవకాశము లేనే లేదు. చెప్పుకుంటే వినేది అంతమాత్రముకూడా లేదు. కాబట్టి యీ నూరు Fishermen's Co-operative Societies ను అన్నిటిని కలిపి కనీసము ఒక State Institution ఏర్పాటుచేసి, non-officials మీద విశ్వాసము లేకపోతే, ఎవరినైనా ప్రభుత్వోద్యోగి అయిన Fisheries Director ex-officio Chairman గా పెట్టి, ఈ activities అన్నిటిని Co-ordinate చేసి, వారిని ముందుకు తీసుకొని రావటానికి ప్రయత్నించమని కోరుతున్నాను. ఆ విధంగాచేస్తే ఈ fishermen వర్గాన్ని ముందుకు తీసుకొనిరావటానికి అవకాశాలు వుంటాయి గనుక ప్రభుత్వమువారు యీ విషయములో శ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాను.

**4-30 p.m.**

ల్యాండు టెనెంట్సు కో-ఆపరేటివు సొసైటీలు వున్నాయి. ఇవి సెంట్రలు బ్యాంకుతో అఫిలియేటు చేసుకోవడానికి వీలులేదా ? వారికి ఆస్తులులేవు. సెంట్రలు బ్యాంకు అప్పులు యివ్వడానికి అవకాశములేదు. వాళ్ళయొక్క సాధక

బాధకాలను విచారించడానికి కనీసం అన్ని జిల్లాలలో వున్నటువంటి 100 సంఘాలు ఈ రోజున సమిష్టిగాచేరి మాట్లాడడానికి అవకాశం ఈ డిపార్టుమెంటు యేమి కలిగిస్తున్నది ? మొత్తము బంజరులుఅన్నీ పంపకను చేస్తున్నాము అన్నారు. పట్టాలు యిచ్చేస్తున్నాము అన్నారు. వాళ్లకర్మం ఏమి కాలింది. ఫీల్డు లేబరు కో-ఆపరేటివు సొసైటీవాళ్లకు పట్టాలు యివ్వడములేదు. శాశ్వతముగా కౌలుకు యిస్తారు. అంటే అధికారులయొక్క దయాదాక్షిణ్యముల మీదనే శాశ్వతకౌలుముకూడా బ్రతికాలని ప్రభుత్వము ఆలోచన అంటారు. దేశములో వున్నటువంటి బంజరులు యావత్తూకూడా పేదవాళ్లకు పంపకముచేస్తున్నది. అర్హులైన రాజకీయ బాధితులకు పంపకము చేస్తున్నాము, పట్టా లిస్తున్నామని చెబుతున్నప్పుడు ఎన్ని సంవత్సరముల క్రితమో ఏర్పడినటువంటి ఈ టెనెంట్సు కో-ఆపరేటివు సొసైటీకిగాని, ఈ ఫీల్డు లేబరు కో-ఆపరేటివు సొసైటీకిగాని లంకలు యిస్తామన్నారు. మాటిమాటికి మార్పులు వస్తున్నాయి అంటున్నారు. అలాంటి నోట్లు చేయండి. కాని మామూలుగా ఎవరికో వున్నటువంటి స్థలాలు వారికి పట్టాలు యివ్వండి. పట్టాలిచ్చి వాళ్లుకూడా మనుష్యులుగా బ్రతికేదానికి అవకాశము కల్పించండి తప్ప అలానే వుంచడం మంచిదికాదు అనికూడా నేనుమనవి చేస్తున్నాను.

పొగాకు పంటవల్ల ఇండియా ప్రభుత్వానికి 36 కోట్ల రూపాయలు ఆదాయము వస్తున్నది. కాస్తభాగము మనము తీసుకొంటున్నాము. కాని పొగాకు రైతులకు మాత్రము పరపతి సౌకర్యములు కలుగచేసేదానికి ఇంతవరకు ప్రభుత్వము ఆలోచించలేదు. వెనుక మన చంద్రమౌళిగారు కో ఆపరేటివు మంత్రిగా వున్నప్పుడు గుంటూరు జిల్లాలో అటువంటి సంస్థ నిర్మాణము చేయాలని ఆలోచించారు. కాని అది ఏ మాత్రము జరిగిందో తెలియదు. ఇప్పటికీ రైతులు చాలా ఆందోళన చేస్తున్నారు. పొగాకు పండించే రైతులమీద 36 కోట్ల రూపాయలు ఆదాయము అక్కడ ఇండియా ప్రభుత్వానికి, దానినుంచి భాగము మనకు వస్తున్నది కాబట్టి వాళ్లకు పరపతిసౌకర్యములు కలుగజేసి దానికోసము టుబాకో గ్రోయేర్సు కో ఆపరేటివు స్టొసైటీని ఏర్పాటు చేసే విషయముకూడా ప్రభుత్వము పరిశీలన చేయాలనికూడా చెబుతూ యింతటితో సెలవు తీసుకొంటున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఉపాధ్యక్షా, ఈ సహకారోద్యమము మొదట 1904 యాక్టుతో ప్రారంభమైనది. కాని అప్పుడు

Voting of Demands for grants (Contd.)

Demand XX—Co-operation

Sri Vavilala Gopalakrishnayya] [1st August 1955

ఉద్దేశముకూడా అసలు ఇది క్రెడిట్ కోసము అని పెట్టింది. అది ఈనాటికి క్రెడిటు యొక్క పరిణామము ఎంతవరకు వచ్చింది అంటే మనమంత్రి సంజీవయ్యగారే సెల విచ్చారు. కో-ఆపరేటివ్ సొసైటీలు3.1 వంతు మాత్రమే క్రెడిటు సహాయము చేస్తున్నది. అయితే అసలు ఏ పర్పస్ కోసము ఈ ఉద్యమం పుట్టిందో ఆ పర్పస్ను కూడా ప్రజానీకం పూర్తిగా ఉపయోగించుకోలేక పోయింది. దీనికి కారణము ఏమిటి ? ఈ వాలిటిరోజున దేశంలో ఎంతో బాధపడుతున్న జనము ఉన్నారు. రిజర్వుబ్యాంకు వాళ్లను విచారించి ఇంపీరియల్ బ్యాంకును స్టేటుబ్యాంకుగా చేశామన్నారు. కాని అసలు పర్పస్ ఏమిఅయిందో తెలియదు. దీనికి కారణము ఏమిటి? స్టేటు లెవలులోనూ, సెంట్రలు గవర్నమెంటు లెవెలులోనూ సహాయము చేస్తామనే పద్ధతి ఉన్నది. అసలు అది పనికిరాదు. క్రిందవారికి సహాయం వెళ్లవలసిన అవసరము వుందని ఆ కమిటీ చెప్పింది. దీనికి ప్రభుత్వము ఏమైనా సమాధానము చెబుతుందేమో అని ఆశించాను కాని ఇంతవరకు అటువంటిది ఏమీలేదు.

"Our scheme of State participation is based on a rejection of the idea that co operative credit is a closed enclave which has no organic connection with planning; it is also based on a recognition of the fact that State participation in Co-operation cannot stop short at an intermediate stage, but must be taken to its logical conclusion which is that of providing for the cultivator a strong and suitable superstructure such as can be effectively operated for his benefit through the financial, administrative and technical participation of the State."

స్టేటులెవలులో మేము చేశామనే పద్ధతి కాకుండా ఇవాలిటిరోజున వున్న అవసరములను బట్టి క్రిందవాళ్ళకు ప్రభుత్వము ఏమి చేస్తున్నదో చెప్పవలసివుందని దాంట్లో ప్రధానముగా కన్పించుతున్నది. మనము ప్లానును అమలు జరుపబోతున్నాము. కో-ఆపరేటివ్ కామన్‌వెల్తు అని, తరువాత వెల్‌ఫేరు స్టేటు అనిఅన్నారు. సోషలిస్టు పాట్రను అనికూడా అన్నారు. అందువల్ల ప్రధానముగా నేనుమనవిచేసేది రైతులకు సహాయం చేయాలని, తరువాత మల్టీపర్‌పస్ సొసైటీలు పెట్టారు. ఈ విషయము రాజగోపాల నాయుడుగారు చెప్పారు. ఏది మల్టీపర్‌పస్ సొసైటో, ఏది సింగిలు పర్‌పస్ సొసైటో నాకు తెలియడంలేదు

అన్నారు. అది ఏ సొసైటీ కాకుండపోతుందని నా నమ్మకము. అందువల్ల మరల వాటిని పునర్విమర్శన చేయవలసిన అవసరము ఉన్నది. కో-ఆపరేటివు మూవ్మెంటు 1904 నుంచి 1955 వరకు ఎలా ఉన్నదీ ఆలోచించుకుంటే 40 సం. ల కాలపరిమాణములో నూతనఘట్టముఅయిన ప్లానింగులోకి వచ్చాము గనుక మళ్లీ మొత్తముకూడా ఆలోచించుకోవాలి. కో-ఆపరేటివు క్రెడిట్ డైరెక్టుగా గవర్నమెంటు ఇస్తూ వాళ్ళే నిర్వహించేటటువంటి పద్ధతితోటి 100 కి 55 వంతులు గవర్నమెంటు, తక్కిన 45 వంతులు గ్రామ సంఘము కానీయండి ఈయాలి. ఆ చిక్కులన్నీకూడా నేను సంజీవయ్యగారితో చెప్పాను. వాటిని గురించి ఇంకా ఎక్కువ చెప్పదలచుకోలేదు. వున్నటువంటి దాంట్లో మనము ఏ విధముగా చేయగలమో ఆలోచించాలి. మార్కెటింగులో ఫెసిలిటీస్ ఈయాలి. మార్కెటింగు ఫెసిలిటీస్ కోసము మనము చేస్తున్నది చాలా తక్కువ. హోల్ సేల్ కోఆపరేటివు సొసైటీలు అన్నీకూడా ఫెయిల్ అయిపోయినాయని అనుకొంటున్నాను. ప్రభుత్వము యితర చోట్లకు పంపించే వస్తువులు ఈ సంఘాలద్వారా పంపించే ఏర్పాటుచేయాలి. హోల్ సేల్ కో-ఆపరేటివు సొసైటీలకు పనిలేకుండా పోతోంది. యుద్ధ సమయంలో పని చేయగలిగినవి. అందువల్ల నేను యుద్ధమురావలెయునని అనడములేదు. నేను యుద్ధము రావాలనేవాడిని కాను, శాంతి కావాలనేవారిలో నేను ఒకడిని. గవర్నమెంటు ద్వారా జరిగే పనులు అన్నీకూడా వీటికి ఎందుకు యివ్వకూడదు ? ఇవాలిటి రోజున ఇతర రాష్ట్రాలకు సరకులు పంపిస్తున్నారు. అవి వ్యాపారస్తులకు ఇస్తున్నారు. ఎందువల్ల సొసైటీలకు యివ్వకూడదు? వీటిని ది మార్కెటింగు సొసైటీలుగా మారుస్తా మంటున్నారు. 10 సం.లు, 15 సం. లు పనిచేసినవారు ఏమవుతారో తెలియదు. అందువల్ల నేను మనవిచేసేది యేమిటంటే, డిస్ట్రిక్టులెవల్ లో, తాలూకా లెవల్ లో కో ఆపరేటివువర్కర్సు అందరిని డిస్ట్రిక్టుకాడర్ క్రింద యేర్పరిస్తే వాళ్లు బ్రతకడానికి అవకాశము వున్నది. లేకపోతే ఏ స్రా సైటీకో పోతారు. వాళ్ల సర్వీసు రికగ్నైజేషను లేకుండా పోతున్నది. అది చేయాల్సిన అవసరము వున్నది. ఈ విషయం కోటయ్యగారుకూడా చెప్పారు. మళ్లీ నేను చెప్పడం అనవసరము. ఇదివరకు కో ఆపరేటివు మూవ్మెంటు, నాన్ అఫిషియల్ మూవ్మెంటుగా వుండేదని. చెప్పడము

కూడాజరిగింది. కాని ఈవేళ అచ్చంగా అడ్మినిస్ట్రేషన్ నడుస్తున్నదిగాని అడ్మినిస్ట్రేషన్ కో-ఆపరేటివు మూమెంటు కాదు. అసలు మూమెంటు నడవడములేదు. ఎందువల్ల నడవడములేదంటే కోటయ్యగారుకూడా చెప్పారు. నేనుకూడా చెబుతాను. దాంట్లో పనిచేస్తున్నవారు చాలా అపభ్రంశపు పనులు చేస్తున్నారు. కాని ప్రభుత్వము ఏమిచేస్తున్నదంటే ఆ అపభ్రంశపు పనులు చేసినవాళ్లను తనముతాను సంబంధించినవారు అయితే మాట్లాడకుండా ఊరుకోవడము జరుగుతున్నది. ఇది ఏమిటి ? ఎక్కడ జరుగుతున్నదంటే, మంత్రిగారిదగ్గర జరుగకపోవచ్చు. ఇది క్రిందనుంచి పైవరకు అందరికి తెలుసు. ఆ రెంచి తీసుకొని ఎక్కడ బిగించాలో నాకు తెలియదు. కాని నేను మనవిచేసేది, ఆ బిజినస్ నెట్టిపారేయ్యడానికి ప్రయత్నము చేయకపోతే లాభము లేదు. ఇంకొక విషయము నేను మనవిచేస్తున్నాను. క్రెడిట్ ఆస్తి వున్నవాడికి ఇవ్వాలంటున్నారు. అయితే ఈ రిపోర్టులో ఫేజీ కావాలంటే రేపు చూసి చెబుతాను. అవసరములేదేమో అని ఇందాక చూడలేదు. వాళ్లు క్లియరుగా చెప్పారు. వారియొక్క మర్యాద మీద ఆధారపడి ఇవ్వాలనివున్నది. ఆ విధముగానే చేయాలని నేను మనవి చేస్తున్నాను. మొరాలిటీ డెవలప్ చేయాలంటే, తరువాత డెమోక్రసీ డెవలప్ చేయాలంటే, ఆర్థికస్థోమత డెవలప్ చేయాలంటే కో-ఆపరేటివు సొసైటీలలో వీల్లేదు గనుక దానికి ఈ బిసినెస్ ప్రధానముగా తీసుకొని నాన్ అఫిషియల్ పార్టిసిపేషను కూడా తీసుకొనివచ్చి పనిచేయాలనికోరుతూ నేను ఇంతకంటె అవకాశము తీసుకోవడము న్యాయము కాదని ఇంతటితో ముగిస్తున్నాను.

SRI N. VENKAIAH:-అధ్యక్షా! వెంకటసుబ్బయ్యగారు ప్రగడ కోటయ్యగారు చెప్పినట్లు ఈ గ్రామాలలో పరపతిసంఘములు చాలా గొప్ప వ్యక్తులచేతులలో ఉన్నవి. దాదాపు 100-కి 90 వరకు అటువంటి వ్యక్తులచేతులలో ఉన్నవి. గనుక వీటివల్లవారు చాలాలాభము పొందుచున్నారు. అటువంటివారలనుగూర్చి రిపోర్టుచేయగానే Department వారు విచారణచేసి రుజువు అయిన అనంతరము ఆసంఘములమీద వారి ఆధిపత్యము తొలగించడానికి ప్రయత్నముచేయకపోతే societies సక్రమంగా నడువవని మనవి చేస్తున్నాను. అనేక చిన్న చిన్న గ్రామములు ఉన్నవి. అక్కడకూడా పరపతి సంఘములు ఏర్పాటు చేయాలంటే ఇప్పుడు500/- రూపాయలు share ధనము వసూలుచేస్తే society ని ఏర్పాటుచేస్తామంటున్నారు. 500 రూపాయలు ధనము ఏర్పాటు చేయుట ప్రాథమిక దశలో వాళ్లకుకష్టము. తరువాత నెమ్మదిగా share capital వృద్ధిచేసుకొనవచ్చును. 100 రూపాయలు share ధనము డిపాజిటు చేయగానే ఆయా గ్రామములలో సంఘములను ప్రారం

భించడానికి అవకాశము కల్పించవలసినదిగా కోరుచున్నాను. పొగాకు రైతుల విషయములో Pragada Kotaiah గారు చెప్పారు. ఒక ఎకరమునకు 330 రూపాయలు పెట్టుబడి, తరువాత ఆదాయము వచ్చినా రాకపోయినను ముందఱ పెట్టవలసివస్తున్నది. కనుక రైతులు పెట్టుబడికి తగినంత ధనము లేక 2, 3 రూపాయల వడ్డికి తెచ్చుకొని 80 రూపాయలు తీసుకొని 100 రూపాయలకుకూడా promissory note వ్రాయడానికికూడా తయారగుచున్నారు. అలాంటి దుస్థితి నుండి తప్పించాలంటే తప్పనిసరిగా మనకు కోటిరూపాయలు ఆదాయమున్నా, కేంద్రప్రభుత్వమునకు 36 కోట్లు ఆదాయము వస్తున్న పొగాకు రైతుల విషయములో తగినంత సౌకర్యములు కల్పించాలి. అందుకుగాను societies ను ఎక్కువగా పెట్టవలెనని కోరుచూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI L. LAKSHMANA DAS :—అధ్యక్షా, ఈ నాడు Co-operative Demand చాలాప్రధానమైనది. మంత్రి గారు సెలవిచ్చినట్లుగా రైతాంగమునకు కావలసిన అప్పులు co-operative movement ద్వారా మనము సహాయముచేస్తున్నది 3.1% అన్నారు. అందుచేత ఏ మహత్తర ఉద్దేశ్యముతో co-operative movement స్థాపించబడినదో ఆ మహత్తర ఉద్దేశము ఇంకా మనము నెరవేర్చుకొనలేదు. ఇంకా మనము చాలా వెనుకబడి వున్నాము అన్న విషయము మనము మరచి పోరాదు. ముఖ్యముగా రైతాంగమునకు credit యిచ్చుటకుగాను స్థాపించబడి ఇంతవరకు మనము అభివృద్ధిచెందకపోగా అభివృద్ధి చెందిఉన్నాము అనుకొనుటవల్ల మనరైతాంగమును మోసము చేసినవారల మవుతాము. ఈ సంస్థ తరాలనాటిది. అసలు co-operative movement fail అగుటకు ప్రధానకారణమును ప్రభుత్వము గుర్తించవలసినదిగా కోరుచున్నాను. రైతాంగమునకు అప్పు ఇస్తున్న ఈ Bank వ్యాపార రీత్యావ్యాపారములో దిగుటచేతనే అనేక వ్యాపార సంస్థలు దానిక్రింద పనిచేయుటవల్ల అప్పుడప్పుడు వచ్చిననష్టమును భరించలేక co-operative movement అంటే రైతాంగమును దడిపించే పద్ధతిగా అవుచున్నదనే విషయము ప్రభుత్వము గుర్తించాలి. అందుచేత అప్పు యిస్తున్న bank వ్యాపారము చేయుబ్యాంకుగా ఉండుట ఎంతమాత్రము సమంజసము కాదు. దానివల్ల ఏ మాత్రము అభివృద్ధి పొందలేము అనే విషయము గమనించవలెను. అందుచేత co-operative movement ను అభివృద్ధి చేయాలంటే కేవలము రైతాంగమునకు పరపతి కల్పించాలనేదే మన లక్ష్యముగా తీసుకొని ఎంతవరకు ఆలక్ష్యమును సాధించగలము, ఏ విధముగ దానిని ముందుకు తీసుకుపోగలము, అనే విషయమును గమనించవలెను. ఇప్పుడు అనేక కమర్షియల్ బ్యాంకులు ఈ నాడు రైతులకు 9% కు వడ్డికి యిస్తున్నారు. అంతే కాకుండా దేశములో అనేక Insurance మొదలైన కంపెనీలు

స్థాపించబడ్డాయి. వీటి తాలూకు మూలధనము వ్యాపారమునకు వినియోగించు చున్నది కాని రైతాంగమునకు, co-operative సంస్థలకు ధనము ఇవ్వాలనే ఉద్దేశ్యముతో లేవు. అదేవిధముగా యీ commercial Banks నుంచి కొంత ధనమును co-operative banks లో నిలవఉంచి ప్రతి తాలూకాకు co-operative banks ను స్థాపనచేసి వాటికి డబ్బును ఏ విధముగా అందుబాటు చేయ గలమో ఆ రీతిని ఈ co-operative నిబంధనలను, Co-operative Act ను సరియైన విధముగా సవరించడానికి, ప్రయత్నం చేయాలి. దానిలో అనుభవము అయినవాళ్ల సలహాలను తీసుకొని ఈ Act ను సక్రమంగా సవరణచేసి తద్వారా రైతాంగమునకు ఆర్థికస్తోమతును కలుగజేయడానికి మంత్రిగారు పూనుకుంటారని తెలుపుతూ ఇంతటితో విరమిస్తున్నారు.

SRI M. SATYANARAYANA RAJU :—అధ్యక్షా! ఈ సహకార సంఘమును గురించి చాలమంది మిత్రులు మాట్లాడినారు. ఈ సహకారసంస్థ ఉదాత్తమైన సంస్థ అని అందరూ ఒప్పుకొనవలసినదే. ఆచరణలో మాత్రము సరిగా నడపలేక పోవడముచేత కొన్ని తికమకలు ఏర్పడుచున్నవి. కారణము, ఈ పల్లెటూరులలో ఉన్న పార్టీ భేదాలవల్ల ఎవరికీ సహాయము చేయలేక పోతున్నాము. తరువాత department లో కూడా తగినంత supervision జరుగుచున్నది లేనిది ప్రభుత్వమునకు రిపోర్టు యివ్వక పోవడమువల్ల తగాదాలు వస్తున్నవి. ఈవిధముగానే కొన్నాళ్లు ఉండినచో ఇంకను ఈ డిపార్టుమెంటు బాగా చెడిపోవును. కాబట్టి ప్రభుత్వము తగు supervision చేసి ఈ దుర్గతి రాకుండా ఏర్పాటుచేయు వలసియున్నది. ఇవి డబ్బు ఉన్నవారికేగాని, డబ్బులేనివారికి సహాయము చేయుటలేదని చెప్పారు. ఈ సహకారసంస్థ ఉద్దేశ్యము ముఖ్యముగా పేదవాళ్లకు సహాకరించాలని. పైగా అప్పు ఇచ్చేటప్పుడు కొంత జామీను యివ్వడము కూడా జరుగుచున్నది. కాబట్టి వీరికి (ఆస్తిలేనివారికి) డబ్బుయిచ్చినందువల్ల ప్రమాదములేదు. ముఖ్యముగా అటువంటి వారలకు యీ సహకారసంస్థలు provide చేయాలని నా మనవి. మంత్రిగారు ఈ co-operative societies 3·1 percent సహాయము మాత్రమే చేస్తున్నవని చెప్పారు. అది చాలదని, దానిని ఇంకా హెచ్చుచేయవలెనని, కోరుచున్నాను. Rural population కు ఎక్కువగా సహాయపడవలసినదిగా కోరుచున్నాను. Town లో ఎలాగైతే Urban Banks, Urban Societies ఉన్నవో ఆ మాదిరిగానే rural areasలో కూడా ప్రజలకు అందుబాటు అగునటుల చూడాలని కోరుతున్నాను. అంతేకాకుండా 100 రూపాయల లోపు amounts క్ష

కూడా తగిన జామీను తీసుకొని labour కు సహాయము చేసినట్లయిన వారు వారి అవసరములు తీర్చుకొనుటకు అవకాశము ఉంటుంది. తరువాత పల్లెలలో చేనేతపనులు ఉన్నవి. ఈ చేతిపనులు కూడా ఈ co-operative society ల మూలముగా ఇంకా కొంత అభివృద్ధి చేయడానికి అవకాశమున్నది. ఆ విధముగా సహాయము చేసిన చేనేతవృత్తి వృద్ధిపొందునని, నిరుద్యోగసమస్య కొంతవరకు నిర్మూలన అగునని ఆ విధముగా ప్రతి పల్లెలోను ఈ societies పెట్టెదరని కోరుతూ విరమిస్తున్నాను.

THE HON. SRI D. SANJIVAYYA :—అధ్యక్షా ! ఈ పద్దుమీద చర్చలో 14 గురు గౌరవ సభ్యులు పాల్గొన్నారు. ఇందులో ముఖ్యముగా ఈ రోజున విశ్వేశ్వరరావు గారు చెప్పిన విషయము నిజముగా గమనించ దగినది. వారుపూర్వము కంటె ఇప్పుడు పరపతి సంఘముల ద్వారా రైతులకు డబ్బు ఇచ్చుట తగినదని చెప్పారు. కాని వారు actual గా ఇక్కడ ఉన్న విషయాలు చూచి ఉండరేమో అనుకుంటున్నాను. చూచి ఉన్నచో ఆ విధముగా మాట్లాడే వారు కారు. 30—6—53 న 333.39 lakhs అయితే 30—6—54 న మొత్తే 346.43 lakhs ఇచ్చినాము. అందువల్ల పూర్వముకంటె ఇప్పుడు అప్పులు ఎక్కువగా యిస్తున్నామనే సంగతి నిరూపణ అగుచున్నది.

